

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

బుధవారం 18-03-2026 పేజీలు: 25


## వైద్యం పేరుతో కార్పొరేట్ దందా!

- వైద్య సేవల పేరిట ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడి...
- విశాఖలో రోగులను ఆర్థికంగా లూటీ చేస్తున్న ఆస్పత్రులు




2వ పేజీలో

## విశాఖ ప్రజల సహకారం మరువలేనిది..



- 11నెలలు పాలన దిగ్విజయంగా పూర్తి చేశాను
- సమస్యల పరిష్కారంలో సమ ప్రాధాన్యత
- రూ.760 కోట్లతో సాధారణ అభివృద్ధి పనులు పూర్తి

3వ పేజీలో

## డాగ్ 'లైకా' తొలి ఆపరేషన్ విజయవంతం



- కిరండోల్ ట్రైన్‌లో 6 కేజీల గంజాయి పట్టివేత
- డాగ్ స్క్వాడ్ సిబ్బంది పై సీపీ ప్రశంసలు
- అద్భుతమైన ఫలితాలు ఇచ్చిన డాగ్ 'లైకా'
- పట్టుకున్న గంజాయి, ముద్దాయి ను గోపాలపట్నం పోలీసులకు అప్పగింత

3వ పేజీలో

## మూలపేట పోర్టుకు మహర్దశ..



6వ పేజీలో

- అడ్డంకులు తొలగించిన కేంద్రం
- ఉప్పు భూముల బదలాయింపుతో పోర్టు పనులకు గ్రీన్ సిగ్నల్
- 385 ఎకరాల భూమి లీజుతో నిర్మాణానికి మార్గం సుగమం
- కేంద్ర నిర్ణయంతో వేగం పుంజుకునే మూలపేట పోర్టు ప్రాజెక్టు
- 330 అడుగుల రహదారి నిర్మాణానికి అడ్డంకులు తొలగింపు
- ఉత్తరాంధ్రను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ముందడుగు

## సింహాచల వేద పాఠశాల విద్యార్థుల ఘనత

- తిరుపతి సదస్సులో విజయకేతనం
- క్రమాంతం పరీక్షల్లో ఉత్తీర్ణత
- విద్యార్థులను సత్కరించిన ఈవో



2వ పేజీలో




# వైద్యం పేరుతో కార్పొరేట్ దందా..!!

★వైద్య సేవల పేరిట ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడి... ★విశాఖలో రోగులను ఆర్థికంగా లూటీ చేస్తున్న ఆస్పత్రులు ★డాక్టర్ల ఫీజులు,వైద్య పరీక్షలు,శస్త్ర చికిత్సలు, మందులు ఇంజక్షన్లు,రూం రెంట్లు, నర్సింగ్ సేవలు, అంబులెన్స్ చార్జీలు, సర్వీస్ రుసుములు, జిఎస్టి పేరున అక్రమ వసూళ్లు ★ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు చెప్పుచేతల్లో వైద్యులు ★రోగుల పట్ల యమదూతలుగా మారిన వైనం ★ప్రభుత్వ నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఆసుపత్రుల నిర్మాణం, నిర్వహణ ★కొన్ని ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు శూన్యం ★జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల కు నెలవారీ లంచాలు.! ★ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులపై చర్యలు నిల్ ★ఠాగూర్ సినిమా తరహా వైద్యాలు ★ప్రైవేట్ ఆస్పత్రుల నిర్లక్ష్యం వైద్యంతో రోగులు టపా ★రోగుల శవాలు అడ్డంపెట్టుకుని అడ్డంగా డబ్బు గుంజుడు ★ఆరోగ్యశ్రీ పథకం అడ్డుపెట్టుకుని ప్రభుత్వ నిధులు నిలువు దోపిడీ ★ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని ప్రజలు విజ్ఞప్తి

(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)

విశాఖలో వైద్య సేవల పేరిట ప్రవేట్ కార్పొరేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్లు రోగులను అడ్డంగా ఆర్థికంగా లూటీ చేస్తున్నాయి. ఈ ప్రేవేటు కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీ దందా రోజురోజుకు పెరిగిపోతున్నాయి. రోగుల వైద్య ఆరోగ్య అవసరాలను అవకాశంగా తీసుకొని ఆర్థికంగా దోచుకుంటున్నాయి. ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల ాజమాన్యాలకు డబ్బే పరమావధి మారింది. వైద్య పరీక్షల డయాగ్నోస్టిక్ సెంటర్లు కూడా ఇదే రకంగా రోగులను పిండి పిప్పి చేస్తున్నాయి. ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు చెప్పిన విధంగా వింటూ వైద్యులు కూడా రోగుల పట్ల యమదూతలుగా మారారు. రోగుల ప్రాణాలు అంటే లెక్కలేదు.డాక్టర్ల ఫీజులు,వైద్య పరీక్షలు,శస్త్ర చికిత్సలు, మందులు ఇంజక్షన్లు,రూం రెంట్లు, నర్సింగ్ సేవలు, అంబులెన్స్ చార్జీలు, సర్వీస్ రుసుములు, జిఎస్టి పేరున అక్రమ వసూళ్లు కు పాల్పడుతూ ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రులు రోగులను దోచుకు తింటున్నాయి. ఈ కార్పొరేట్ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో జిల్లా వైద్య ఆరోగ్య అధికారుల కుమ్మక్కు కావడం, నెలవారి లంచాలు దిగమింగి లంచాల మత్తులో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. చివరకు వేలు, లక్షల రూపాయల ఆసుపత్రి ఫీజులు చెల్లించకపోతే రోగుల శవాలు అడ్డుపెట్టుకుని ఫీజుల భేరాలు చేస్తున్నారు. జిల్లా అధికారులు ఈ ఆస్పత్రులపై తనిఖీలు నిర్వహించకపోవడం, చర్యలు తీసుకోకపోవడంతో ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల ఆటలు సాగుతున్నాయి. కొన్ని ఆస్పత్రుల్లో అయితే ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వైద్య చికిత్సలు చేస్తున్నారు. సరైన అనుమతులు లేకుండానే ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం లోతుగా పరిశీలిస్తే ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల అక్రమాల బండారం బయట పడనున్నది. వేలు, లక్షలాది రూపాయల ప్రేవేటు,కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీకి పేద,మధ్యతరగతి ప్రజలు నిత్యం గురి అవుతున్నారు.ప్రాణాలు కాపాడి మంచి వైద్య సేవలు అందించవలసిన వైద్యులు, ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు రోగుల నుంచి అడ్డంగా డబ్బులను గుంజేస్తు నిలువు దోపిడీ చేస్తున్నాయి. ప్రభుత్వ వైద్య,ఆరోగ్య శాఖ నియమ నిబంధనలను తొంగలోకి తొక్కేసి ఆస్పత్రులను నడుపుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రేవేటు,కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో కుమ్మక్కుయి అవినీతి మార్గంలో లంచాలు దిగమింగి ఆ లంచాల మత్తులో ప్రభుత్వ పరంగా ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.రోగుల ఇచ్చిన ఫిర్యాదులు ఆస్పత్రుల పై ఎటువంటి విచారణ చేయకుండనే బుట్టదాఖలు చేస్తున్నారు.ప్రేవేటు కార్పొరేట్ ఆస్పత్రుల నిర్లక్ష్యం మూలంగా ఎప్పుడైనా రోగులు చనిపోయినప్పుడు వారి కుటుంబసభ్యులు,బంధువులు ఆందోళనకు దిగడం పరిపాటిగా మారింది.ఈ ఆందోళన లో ముఖ్యంగా ప్రేవేటు,కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు రోగుల బంధువుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు కట్టమంటున్నారని ఆరోపణలు సాక్ష్యాలతో బయటకు వస్తున్నాయి.మరోవైపు ఆయా ఆస్పత్రుల్లో వైద్యులు నిర్లక్ష్యం గా చికిత్సలు అందించడం వలన రోగులు తమ నిండుప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం సంభవించాయి.వాటి విషయంలో కూడా ఆస్పత్రుల ముందు ఆందోళనలు ప్రజలు చేపట్టడం వంటి సంఘటనలు అనేకం గతంలో జరిగింది.అయితే ప్రేవేటు,కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు తమ తప్పిదాలు కప్పిపుచ్చుకునేందుకు రోగులు కుటుంబీకులు,బంధువులు తమ ఆస్పత్రుల పై దాడులు చేసారని,నానారకాలుగా నిందలుమోపి దుర్భాశలు ఆడుతున్నారని,తమ ఆస్పత్రుల్లో ఆస్తులు ధ్వంసం చేసారని ఆరోపణలతో ఆయా ఆస్పత్రుల్లో పరిధిలో ఉండే స్థానిక పోలీసు స్టేషన్ అధికారులకు ఫిర్యాదు చేసి రోగుల కుటుంబీకులను,బంధువులను పోలీసుల చే క్రిమినల్ కేసులు పెడతామని బెదిరించి దౌర్జన్యం గా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు.చనిపోయిన రోగి శవాన్ని కూడా ఆస్పత్రిలో ఉంచేసి ఇవ్వకుండా అనేక రకాల బాధలకు గురిచేస్తున్నారు.

## - వైద్యం పేరున ప్రేవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్ అక్రమ దందా...

విశాఖలో ప్రైవేటు కార్పొరేట్ ఆస్పత్రిలో జరుగుతున్న అక్రమ దందాకు సంబంధించి కొన్ని సంఘటనలు సాక్ష్యంగా నిలుస్తాయి. కొన్ని మాసాల క్రితం ఆరిలోవ హెల్త్ సిటీలో ఉన్న కొన్ని హాస్పిటల్లో ఠాగూర్ సినిమా సన్నివేశాలు అనేకంగా ఉన్నాయి.ఆస్పత్రి యాజమాన్యం,వైద్యులు నిర్లక్ష్యం వలనే రోగి చనిపోతున్నారని ల్ కుటుంబీకులు గట్టిగా వాదించే ఘటనలు లేకుండా పోలేదు.

## - ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ అక్రమాల పుట్ట...

విశాఖ నగరంలో ప్రభుత్వ నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రైవేట్ నర్సింగ్ హోమ్లు,కార్పొరేట్ ఆసుపత్రులు నిర్వహించడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎలాగ అనుమతులు ఇచ్చిందో అర్థం కావడం లేదు.ఆస్పత్రుల్లో రోగులు ఉండడానికి వసతి సౌకర్యాలు చాలా ఘోరంగా ఉన్నాయి.కొన్నిచోట్ల ఇరుకైన స్థలంలో ఆస్పత్రి భవనాలు నిర్మించారు. విశాలమైన స్థలంలో నిర్మించవలసిన ఆస్పత్రి కి నలువైపులా సెట్ బ్యాక్లు లేకుండా ఎలా బహుళ అంతస్తులు కట్టడానికి జివిఎంసి సిటీ ప్లానింగ్ శాఖ ఏవిధంగా అనుమతులు ఇచ్చిందో అర్థంకావడం లేదు.గాలి,వెలుతురు చొరబడడానికి వీలు లేని విధంగా ప్రైవేట్ ఆస్పత్రుల భవనాలు ఉన్నాయి. ఆస్పత్రి భవనాలకు సరైన అగ్నిమాపక నిరోధక సాధనాలు ఏర్పాటు చేయలేదు.జివిఎంసి అగ్నిమాపక శాఖ అధికారి నుంచి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నుంచి ఎటువంటి ఫైర్ ఎన్. ఓ. సి లు లేకుండానే అనేక ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చేసాయి. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేని ఆస్పత్రులు ఇప్పుడు నగరంలో అడుగడుగునా ఉన్నాయి.ఇరుకు సందుల్లో హాస్పిటల్స్ వెలిశాయి. ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే అక్కడ పనిచేస్తున్న సిబ్బంది తో పాటు రోగులు తప్పించుకోవడానికి అవకాశాలు లేకుండా. ఈ ఇరుక్కుగా ఉన్న ఆస్పత్రిలో ఆపరేషన్లు,ల్యాబ్ లు సైతం పెట్టేస్తున్నారూ. ప్రైవేట్ ఆస్పత్రుల బిల్డింగ్ కు సంభందించి సరైన నాణ్యమైన విద్యుత్తు వైర్లు పరికరాలు లేవు.విద్యుత్తు శాఖ ఏ రకంగా విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చిందో అర్థంకావడం లేదు.విద్యుత్తు శాఖ నుంచి సరైన ఎన్.ఓ.సిలు కూడా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు.ఎక్కడో పనిచేస్తున్న డాక్టర్లను ఈ ప్రైవేటు,కార్పొరేటు ఆస్పత్రులకు తీసుకువచ్చి రోగులకు వైద్యం చేయిస్తున్నారు.కొన్ని ఆస్పత్రుల్లో డాక్టర్లు,సరైన వైద్య సిబ్బంది కూడా లేరు.నిపుణులైన వైద్యులు ఆయా వైద్య విభాగాల్లో అందుబాటులో లేరు.ఆపరేషన్ థియేటర్లు,ఆస్పత్రి గదులు అపరిశుభ్రతకు నిలయంగా ఉన్నాయి.ఎటువంటి కనీస వసతులు,సదుపాయాలు అధునాతన వైద్య పరికరాలు లేని ప్రవేట్ ఆసుపత్రులు అనేకం ఉన్నాయి.ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కిందవైద్య సేవల పథకం నడుపుకోవడానికి వీటికి అనుమతులు రాష్ట్ర,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు ఎలాగ ఇచ్చేసారో అర్థంకావడంలేదు.స్వయంగా జిల్లా కలెక్టర్ ఇటువంటి ప్రైవేటు ఆస్పత్రులను పూర్తిగా తనిఖీ చేస్తే ఆస్పత్రి అక్రమాల పుట్ట బయటకు వస్తుందని ప్రజలు అంటున్నారు.ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దృష్టి సారించి ప్రవేటు ఆస్పత్రుల దందా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సింహాచల వేద పాఠశాల విద్యార్థుల ఘనత

**- తిరుపతి సదస్సులో విజయకేతనం - క్రమాంతం పరీక్షల్లో ఉత్తీర్ణత విద్యార్థులను సత్కరించిన ఈవో**



సింహాచలం,మేజర్ న్యూస్: సింహాచల పుణ్యక్షేత్రం కేవలం భక్తికే కాదు,జ్ఞానసముపార్జనకు కూడా నిలయమని మరోసారి నిరూపితమైంది. శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థాన ఆధ్వర్యంలో నడుస్తున్న వేద ఆగమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటి దేవస్థాన కీర్తిని దశదిశలా వ్యాప్తి చేశారు. తిరుపతిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'శ్రీ వేంకటేశ్వర వేద విద్వత్ సదస్సు' లో శుక్ల యజుర్వేద విభాగంలో సింహాచల,విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కఠినమైన 'క్రమాంతం' పరీక్షల్లో విజయాన్ని సాధించి దేవస్థానానికి కీర్తి తీసుకువచ్చారు.వేద ఆగమ పాఠశాలకు చెందిన విద్యార్థులు యశ్విక్, ఋషిక్, శివరాం, రాజేంద్ర కుమార్ ఈ పరీక్షల్లోఅత్యుత్తమమార్కులతో ఉత్తీర్ణత సాధించి, వేద విద్యలో తమ పట్టును నిరూపించుకున్నారు. విజేతలైన విద్యార్థులు తమ గురువులు, శుక్ల యజుర్వేద పండితులు ఆర్. వి. రాజేష్ శర్మతో కలిసి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవో విద్యార్థులను అభినందిస్తూ: వేద విద్యను అభ్యసిస్తూ విజయాన్ని సాధించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. వారి ప్రతిభకు గుర్తింపుగా ఉత్తీర్ణత పత్రాలు (సర్టిఫికెట్లు) అందజేశారు. "వేద రక్షణే ధర్మ రక్షణ." ఆధునిక కాలంలోనూ మన సనాతన ధర్మాన్ని, వేద విద్యను ఇంత నిష్ఠతో అభ్యసిస్తున్న ఈ విద్యార్థులు రేపటి సమాజానికి దిశానిర్దేశకులు." అని కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో వేద పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంతాచార్యులు, వేద పండితులు కపిలవాయి నరసింహ మూర్తి, గోదావరి సురేష్ శర్మ,ఘనపాఠి, అడ్మినిస్ట్రేషన్ ఏఈవో రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. గురువుల పర్యవేక్షణ, దేవస్థాన యంత్రాంగం అందిస్తున్న సహకారం వల్లే విద్యార్థులు ఇలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారనివేద విద్యలో సింహాచలం వేద ఆగమ పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయం దేవస్థానానికి గర్వకారణమని అధికారులు కొనియాడారు.

# డాగ్ లైకా తొలి ఆపరేషన్ విజయవంతం

➤కిరండోల్ ట్రైన్‌లో 6 కేజీల గంజాయి పట్టివేత ➤డాగ్ స్క్వాడ్ సిబ్బంది పై సీపీ ప్రశంసలు ➤అద్భుతమైన ఫలితాలు ఇచ్చిన డాగ్ 'లైకా' ➤పట్టుకున్న గంజాయి, ముద్దాయి ను గోపాలపట్నం పోలీసులకు అప్పగింత

**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**

విశాఖ నగరంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్న నేపథ్యంలో, నూతనంగా శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ 'లైకా' సహాయంతో నగర పోలీసులు అక్రమ రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్నారు. కిరండోల్ ట్రైన్ నెం. 58502 లో నిర్వహించిన తనిఖీలలో 6 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోవడం విశేషం. నగర పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు నగరంలో గంజాయి మరియు ఇతర నార్కోటిక్ డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ యంత్రాంగం, ఆర్‌టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, బీచ్ రోడ్ వంటి ప్రధాన ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో, డాగ్ స్క్వాడ్ బృందం చేపట్టిన తనిఖీలలో నూతన నార్కోటిక్ డాగ్ 'లైకా' తన ప్రతిభను రుజువు చేసుకుంది. కిరండోల్ రైలులో అనుమానాస్పదంగా ఉన్న సామగ్రిని గుర్తించి, అందులో దాచిన 6 కిలోల గంజాయిని బట్టబయలు చేసింది. అనంతరం స్వాధీనం చేసుకున్న గంజాయిని తదుపరి విచారణ కోసం గోపాలపట్నం పోలీసులకు అప్పగించారు. ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన డాగ్ 'లైకా', దాని హ్యాండ్లర్ మరియు తనిఖీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందిని కమిషనర్ శంఖబత్రబాగ్చి అభినందించారు. తక్కువ సమయంలోనే ఖచ్చితమైన సమాచారంతో గంజాయిని గుర్తించడం డాగ్ స్క్వాడ్ సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా నగర పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతూ, జిల్లా కలెక్టర్ మరియు జివిఎంసి కమిషనర్ సహకారంతో అదనపు నార్కోటిక్ డాగ్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో నగరవ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై మరింత కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతోంది. నగరంలో యువతను మత్తు బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా పోలీసులు తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుంది.

**– గంజాయి అక్రమ రవాణా పై ఉపేక్షించేది లేదు**

**– సీపీ శంఖబత్ర బాగ్చి**

నగరంలో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకు



పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. నూతనంగా శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ 'లైకా' సహాయంతో కిరండోల్ ట్రైన్‌లో 6 కిలోల గంజాయి పట్టివేత పోలీసుల అప్రమత్తతకు నిదర్శనమని తెలిపారు. నగరంలోని రైల్వే స్టేషన్లు, బస్ కాంప్లెక్స్‌లు, బీచ్ ప్రాంతాల్లో నిరంతర తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపట్టామని, అవసరమైన చోట మరిన్ని నార్కోటిక్ డాగ్స్‌ను వినియోగంలోకి తీసుకువస్తున్నామని వెల్లడించారు. నగరాన్ని మత్తు రహితంగా మార్చేందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# విశాఖ ప్రజల సహకారం మరువలేనిది..

**●11నెలలు పాలన దిగ్విజయంగా పూర్తి చేశాను ● సమస్యల పరిష్కారంలో సమ ప్రాధాన్యత ●రూ.760 కోట్లతో సాధారణ అభివృద్ధి పనులు పూర్తి ● మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత ● అభివృద్ధి విషయంలో రాజీ లేకుండా పని చేశా ● మేయర్ పీలా శ్రీనివాసరావు**

**విశాఖ సిటీ, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేసినట్లు మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం తన చాంబర్ లో మీడియాతో మాట్లాడుతూ తాను పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడలేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం విశాఖ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఈ మేరకు కూటమి కార్పొరేటర్ ల తో పాటు విపక్షాల కార్పొరేటర్ లను కలుపుకొని ముందుకు వెళ్లడం జరిగిందన్నారు. తాను 11 నెలలు మాత్రమే పని చేసినప్పటికీ సాధ్యమైనంత మేర, శక్తి వంచన లేకుండా ప్రజల మంచి కోసం పనిచేయడం జరిగిందన్నారు. తను చేసిన అభివృద్ధి పనులు తనకు సంతృప్తినిచ్చిందన్నారు. అభివృద్ధి విషయంలో సమ ప్రాధాన్యత పాటించానని చెప్పారు. ప్రభుత్వపరంగా విశాఖలో నిర్వహించిన మేజర్ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సమిష్టిగా కలిసి పని చేసామని వెల్లడించారు. జీ-20, ఐఎస్‌ఆర్ వంటి అంతర్జాతీయ కార్యక్రమాల్ని కమిషనర్ కేతన్ గార్గ్ సహకారంతో దిగ్విజయంగా ముగించామన్నారు. తాను ఎక్కువ గా ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా తాను పనిచేసినట్లు పేర్కొన్నారు. వార్డుల వారీగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అలాగే వార్డులలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు శ్రద్ధ చూపించడం జరిగిందన్నారు. అటు అధికార యంత్రాంగం కూడా ఎంతో సహకరించినట్లు చెప్పారు. రూ.760కోట్ల వ్యయంతో సాధారణ అభివృద్ధి పనులు పూర్తి చేయగలిగామన్నారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చామని తెలిపారు. బీచ్‌రోడ్డులో చేపట్టిన 'నైట్ క్లీనింగ్' విషయంలో సిబ్బంది ఎక్కడా రాజీ పడలేదని స్పష్టం చేశారు. గుడ్ మార్నింగ్ ప్రోగ్రాం చాలా సంతృప్తినిచ్చింది అన్నారు. నేను చేసింది ఎన్ని రోజులు అనేది కాదు, చేసిన అన్ని రోజులు ప్రజా రంజక పాలన అందించాననేదే ముఖ్యమని అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి అడుగంటి పోయిందన్నారు. ఎలాంటి అభివృద్ధి లేకుండా పాలన చేయడం జరిగిందన్నారు. తాను మేయర్ గా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విశాఖ అభివృద్ధికి దూకుడుగా పనిచేసినట్లు వెల్లడించారు. వైసీపీ పాలనలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రోడ్లేయిస్తే, తాము ప్రజలకు కావాల్సిన విధంగా రోడ్లు వేయించామని చెప్పుకొచ్చారు. మీడియా, అధికారులు, కార్పొరేటర్ల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాల్ని ముగించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విశాఖ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విశాఖ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. విశాఖ నగర ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. జీవీఎంసీ పరంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని పేర్కొన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి చేశామని వెల్లడించారు. చాలా ముందు చూపుతో, నగర అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూనే, ప్రజలకు మంచి చేసేందుకు అహర్నిశలు పనిచేశామని అన్నారు. విశాఖ ప్రజలతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడిందని తెలిపారు. జీవీఎంసీ పాలన మంగళవారంతో ముగియడంతో 'మహా విశాఖ నగర పాలక సంస్థ' తరపున మేయర్ పీలా శ్రీనివాసరావు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



# పారిశుధ్య కార్మికులు నిర్ణీత సమయానికే విధుల్లో ఉండాలి

**– జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలోని పారిశుధ్య కార్మికులు నిర్ణీత సమయానికే హాజరై తమ విధులలో నిమగ్నమై ఉండేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సౌత్ జోన్ 41 వ వార్డు పరిధిలోని 317, 318 వార్డు సచివాలయాలతో పాటు పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పనులను సహాయక వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ 41 వ వార్డు 317, 318 వార్డు సచివాలయం సంబంధించి సచివాలయం పారిశుధ్య కార్మికుల హాజరు తోపాటు క్లాప్ వాహనాలు హాజరును క్షుణ్ణంగా పరిశీలించారు. సచివాలయాల పరిధిలో ఎంతమంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, ఎన్ని క్లాప్, కమర్షియల్ వాహనాలు నిర్ణీత సమయానికే వచ్చి డోర్ టు డోర్ చెత్త సేకరణ చేస్తున్నాయా అని ఆరా తీశారు. పిన్ పాయింట్ వారీగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేసి ఎక్కడా వ్యర్థాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా ఉదయం 7:30 లోపు ప్రధాన రహదారులు శుభ్రపరచిన వెంటనే వీధిలోని కాలువలు శుభ్రపరచి వ్యర్థాలు డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. క్లాప్ వాహనంపై అవగాహన కొరకు వ్యర్థాలు సేకరణ, స్వచ్ఛ సర్వేక్షణకు సంబంధించిన అనౌన్స్మెంట్ తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దుకాణం ముందు రెండు డస్ట్ బిన్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, వ్యాపారులు, దుకాణదారులు వ్యర్థాలను రోడ్లపై వేస్తే జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో వార్డు సచివాలయం శానిటరీ సూపర్వైజర్లు,శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయం కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా

## నూకాలమ్మ వారి జాతర

- ఈ ఏడాది కొత్త ఆలయంలో అమ్మవారి దర్శనాలు
- రాష్ట్ర జాతర్ల ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొణతాల







**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 17, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాష్ట్ర పండగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మంగళవారం రాత్రి మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అమ్మవారి తొలి పూజ చేసి రాష్ట్ర జాతరను ప్రారంభించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. భక్తులు ఆకట్టుకున్న నేలవేషాలు.ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో యాళ్ళ శ్రీధర్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర డిఎస్పి శ్రావణి,ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, కూటమి నాయకులు, పట్టణ సీఐలు ప్రవీణ్ కుమార్, వెంకటనారాయణ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారూ. రాష్ట్రస్థాయి పండుగ గుర్తింపు పొందిన నూకాలమ్మ వారి జాతరను ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహించేందుకు మాజీ మంత్రి ఎమ్మెల్యే కొనతాలతో పాటు జిల్లా కలెక్టర్ విజయకృష్ణ న్ తదితరులు గత కొన్ని రోజులుగా ప్రతిష్టాత్మంగా తీసుకొని పండగను విజయవంతం చేయడానికి అనేక ఏర్పాట్లను చేశారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్2047 లక్ష్య సాధనకై అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

- నైపుణ్య యాప్ వినియోగం పై యువతకు అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేయాలి - కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్ణయాల అమలుపై అధికారులకు దిశా నిర్దేశం
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 17, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్రప్రదేశ్2047 సాధనలో భాగంగా నిర్ణయించిన పది సూత్రాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ చేపట్టి రాష్ట్రంలో జిల్లాను అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల అమలుపై జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈనెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రితో జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై జరిగిన రివ్యూ సమావేశానికి సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేసారు. అనంతరం ఈనెల 11 మరియు 12 తేదీలలో అమరావతి సచివాలయంలో రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్గదర్శి- బంగారు కుటుంబం పథకం కింద ఫ్యామిలీ కార్డు ద్వారా కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మరింత నాణ్యతతో అమలు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత పెంచాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నైపుణ్య యాప్ వినియోగం పై యువతకు అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేసి, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేయాలన్నారు.స్మార్ట్ కిచెన్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పై అధికారులకు పలు సూచనలు చేసారు. ముందుగా రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న జిల్లాలలో మన జిల్లా మూడవ స్థానంలో నిలిచిందని అందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ని జిల్లా అధికారుల సంఘం తరపున మరియు రెవెన్యూ అధికారుల సంఘం ఘనంగా సన్మానించారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, సిపిఓ రామారావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ లో బట్టల దుకాణం ప్రచారం రగడ

**- పైసా ఆదాయం రాకపోయినా ఎందుకు ఏర్పాట్లు చేశారని ఆర్టీసీ అధికారులపై మండిపడుతున్న ప్రయాణికులు**




అనకాపల్లి ప్రతినిధి ,మార్చి 17, మేజర్ న్యూస్: ఆర్టీసీ కాంప్లెక్స్ లో పైసా ఆదాయం లేకపోయినా తమ బట్టల షాపు ప్రచారం కోసం ఒక యాజమాన్యం జిల్లా ఆర్టీసీ అధికారులను కలిసి వారు సూచించిన బోర్డులు ఏర్పాటు చేస్తామని వాటిపై తమ షాపు ప్రచారం నిర్వహిస్తామని అనధికారికంగా ఒప్పందం గుర్తుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనకాపల్లి జిల్లాలో అనేక వ్యాపార సంస్థలు ఉన్నా వాటన్నింటినీ కాదని ఒకే వ్యాపార సంస్థకు ఆర్టీసీ అధికారులు ఏ రకంగా ప్రచార బోర్డులు ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశారని వీటిపై అవకతలకు జరిగే ఉంటాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు . తక్షణమే ఆర్టీసీ అధికారులు జీవీఎంసీ పరిధిలో ప్రచార బోర్డులు ఏర్పాటు చేస్తే ఏ విధమైన ఫీజులు వసూలు చేస్తారో అదేవిధంగా ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన బోర్డులకు కూడా కనీస ఫీజులు వసూలు చేయాలని పలువురు కోరుతున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లలో బోర్డులు ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులు దుందుడుకు చర్యలతో ఏకపక్షంగా ఒకే సంస్థకు బట్టల షాపు ప్రచార కల్పించడంపై మిగిలిన వ్యాపార సంస్థల ప్రతినిధులు కూడా గుర్రుగా ఉన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లో తమకు కూడా ప్రచారానికి అనుమతులు ఇవ్వాలని లేని బహిరంగ ప్రకటన ద్వారా అయినా ప్రచార బోర్డులు ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులు ప్రకటన ఇస్తే అనేకమంది నామమాత్రపు ఫీజులైన చెల్లించి బోర్డులు ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. జిల్లాలో ఆర్టీసీ కాంప్లెక్స్ లలో అనధికారికంగా ఏర్పాటు చేసిన బట్టల షాపు బోర్డులపై జిల్లా ప్రజా రవాణా అధికారి ప్రవీణను వివరణ కోరగా తాము కేవలం ప్రయాణికులకు బస్సుల వివరాలు తెలియడానికి మాత్రమే బోర్డు ఏర్పాటుకు బట్టల షాపు యాజమాన్యం ముందుకు రావడంతో ఏర్పాటు చేయించామని అన్నారు . ఈ వ్యవహారంలో ఎటువంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థలో మరో మారు ప్రచార బోర్డుల నిర్వహణపై తమ ఉన్నత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.




## క్షయ వ్యాధి అవగాహన వారోత్సవాలు

**– డాక్టర్ అజిత్ బాబు**



**మెరకముడిదాం మార్చి17 మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి పట్ల వైద్యులు ఇచ్చిన సలహాలను, సూచనలను తప్పక పట్టించాలని మెరకముడిదాం వైద్యాధికారి డాక్టరు అజిత్ బాబు పిలుపు నిచ్చారు. క్షయ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా, మెరకముడిదాం కస్తూరి బా పాఠశాల విద్యార్థులకు డాక్టర్ అజిత్ బాబు, క్షయ వ్యాధి పర్యవేక్షకులు బి.రమేష్, సి.హెచ్.రామారావులతో కలసి సోమవారం క్షయ వ్యాధి లక్షణాలపైన, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన ముందుస్తు జాగ్రత్తలపైనా అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. అలాగే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు వారాలు పాటు కాళ్ల తనిఖీ చేసి పాజిటివ్ ఉన్నవారికి ఉచితంగా మందులు సరఫరా చేస్తామని తెలిపారు. పాజిటివ్ వచ్చిన వారికి ఆహారము నిమిత్తం 1000 రూపాయలు ప్రతినెల వ్యాధి గ్రస్తులకు వారి అకౌంట్లో జమ చేయబడుతుందని తెలియజేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా మెరకముడిదాం బస్టాండ్ నందు సోమవారం టీబి పర్యవేక్షక బృందం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## రహదారుల బాటసారి "కోట్ల"

### కొవ్వాడలో మరో రుణాలపై లక్షల వ్యయంతో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన



**పూసపాటిరేగ, మార్చి 17, మేజర్ న్యూస్ :** కొవ్వాడ పంచాయతీ సిగలో సర్పంచ్ కోట్ల రఘు, అభివృద్ధి పరుగులు పెట్టిస్తూనే ఉన్నారు. కొవ్వాడ పంచాయతీకి ఎమ్మెల్యే మాధవమ్మ నిధులతో రూ.2 కోట్ల వరకు నిధులు మంజూరు చేయగా పంచాయతీని మరింత సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ రఘు తన సొంత సొమ్మును కూడా వెచ్చించి అభివృద్ధి పనులకు నాంది పలుకుతున్నారు. ఇప్పటికే వీధి వీధికి సిసి రహదారులతో పాటు డ్రైనేజీలను నిర్మించగా, శివారున ఉన్న ఒంటరి గృహాలతో పాటు కల్లాలకు సైతం సిసి రహదారులు, డ్రైనేజీలు నిర్మించి పంచాయతీ ముఖ చిత్రాన్నే మార్చే విధంగా చర్యలు చేపట్టారు. తాజాగా మంగళవారం మరో భారీ సిసి రహదారి నిర్మాణానికి జనసేన నాయకుడు, సర్పంచ్ కోట్ల రఘు శ్రీకారం చుట్టారు. స్థానిక పెద్ద వీధి రామాలయం నుంచి ఎల్లమ్మ గుడి మీదగా కోట్ల వారి కల్లాల వరకు రింగ్ రోడ్డును తలపించే విధంగా సీసీ రోడ్డు కం డ్రైనేజీ అభివృద్ధి పనులకు కూటమి నాయకులు కోట్ల సత్యన్నాయుడు, రామకృష్ణ, అప్పారావు, పెద్దిరాజులతో కలిసి భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ప్రధాన వీధిలో రహదారి మరింత సుంద్రీకరణక, అందంగా ఉండాలన్న ఉద్దేశంతో పలు మరుగుదొడ్లతోపాటు అడ్డంకిగా ఉన్న అరుగులను సైతం తొలగించి సీసీ రహదారిని మరింత విశాలంగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రధాన వీధిలో ఏడు మీటర్ల వరకు ఉన్న అదనపు రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ రఘు తన సొంత సొమ్మును భరించేందుకు ముందుకు రావడమే కాకుండా పనులు శరవేగంగా నిర్వహించేందుకు దగ్గరుండి పర్యవేక్షిస్తూనే ఉన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామస్థల ఆకాంక్ష తీరుతోందన్న ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.

## భ్రష్టు పట్టిన నగరపాలనకు...

# ఇకనైనా మంచిరోజులు వస్తాయా?




**విజయనగరం కార్పొరేషన్ (మేజర్ న్యూస్) :** అయిదేళ్ల వైసీపీ పాలనలో భ్రష్టు పట్టిన నగరపాలకసంస్థకు ఇకనైనా మంచిరోజులు వస్తాయా? అని నగర ప్రజలు ఎదురు చూస్తున్నారు. అయిదేళ్ల పాటు నగర పాలక సంస్థను తమ గుప్పిట్లో పెట్టుకొని పెత్తనం చెలాయించడమే కాకుండా ఇష్టారాజ్యంగా పాలన సాగించారనే విమర్శలను మూటకట్టుకున్నారు. రాజకీయ ఒత్తిడిని తట్టుకోలేక, నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయలేక అనేకమంది అధికారులు మానసికంగా ఇబ్బందులు పడటమే కాకుండా దీర్ఘకాలిక శెలవుపై కూడా వెళ్లారు. పాలకవర్గ సభ్యుల పదవీకాలం గడువు మంగళవారంతో ముగిసిన నేపథ్యంలో అయిదేళ్ల నగర పాలన గురించి నెమరు వేసుకుంటే... నగరపాలకసంస్థ తొలి పాలకవర్గంగా విజయనగరం చరిత్ర పుటల్లో నిలిచిన ఈ పాలక వర్గ సభ్యులు స్వేచ్ఛ లేని పదవుల్లో కొనసాగారనే ప్రచారం జరిగింది.

ఓ కీలక నేత అజమాయిషీలో కనీసం వీధిలైట్లు, మంచినీటి కుళాయి కనెక్షన్లు కూడా వేయించలేని దుస్థితిని ఎదుర్కొన్నారనే అపవాదు ఉంది. గౌరవం లేని ఈ పదవిలో ఉండటం కన్నా తప్పుకోవడమే మంచిదని అప్పట్లో ఓ పాలకవర్గ సభ్యుడు రాజీనామా చేయడానికి సిద్ధమయ్యారు. దీన్ని బట్టి వారిలో ఎంతమేరకు అసంతృప్తి ఉండేదో అవగతమవుతుంది. ముఖ్యంగా ప్రజాసమస్యలపై కౌన్సిల్ సమావేశాల్లో ప్రస్తావించలేదనే విమర్శలు సభ్యులను నేటికీ వెంటాడుతూనే ఉన్నాయి. ఈ పాలకవర్గం హాయాంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు జరిగినా.. అదేస్థాయిలో అవినీతి మరకలు కూడా అంటుకున్నాయి. నగరం శరవేగంగా అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో కొత్తగా నిర్మించే బహుళ అంతస్తులు, అపార్ట్మెంట్లు, ఇతర భవన నిర్మాణాలపై కొంతమంది పాలకవర్గ సభ్యుల కన్ను పడింది. వార్డు సచివాలయాల కార్యదర్శులను పావులుగా వాడుకుని కాసులకు కక్కుర్తి పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.

# కూటమి నాయకులు దౌర్జన్యంపై నిరసన



**విజయనగరం, టౌన్ మార్చి 17 (మేజర్ న్యూస్) :** మాజీ డిప్యూటీ స్పీకర్, సీఈసీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో తిరుపతిలో వైయస్సార్సీపీ కార్యకర్తలపై కూటమి నాయకులు దౌర్జన్యం చేయడం, కొట్టడం, హింస కు తోడ్పడుతూ ఈరోజు విజయనగరం బాలాజీ జంక్షన్లో అంబేద్కర్ బొమ్మ దగ్గర పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. ఇకనుంచి వైయస్సార్ కార్యకర్తలపై దాడులు కూటమి నాయకులు జరిపినట్లయితే వాళ్లకు బుద్ధి చెప్పడానికి ప్రజా నాయకులు ఉన్నారని మరిచిపోవద్దు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, రాష్ట్ర ప్రధాన మహిళ కార్యదర్శి, నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగశీరెడ్డి బంగారు నాయుడు, యువజన విద్యార్థి విభాగాల అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి రాజేష్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రెడ్డి బంగారు నాయుడు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, వైసిపి మండలాధ్యక్షులు కెల్లా త్రినాధరావు, వైసిపి పట్టణ కార్పొరేటర్లు, యువజన విభాగం నాయకులు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం "ఎమ్మెల్యే కళా"



**గుర్ల, మార్చి 16 (మేజర్ న్యూస్) :** రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం అందజేయడం జరుగుతుందని మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు తెలిపారు. మంగళవారం చింతలపేట గరికవలస గ్రామాలలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు కూటమి ప్రభుత్వం రైతులు అందిస్తున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్నీ వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం పండించే ప్రతి రైతు వృద్ధి చెందాలని సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీక్షీభవ కింద ఏడాదికి 20,000 చొప్పున ప్రతీ రైతన్నకు అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులను ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ అందించమని తెలిపారు. నాడు ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ ఫలాలు రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.అధునాతన వ్యవసాయ సాంకేతికత అందిపుచ్చుకొని వ్యవసాయం చేయాలని తద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కే త్రిమూర్తులు రాజు (కేటీఆర్), తిరుమలరాజు కిరణ్ కుమార్,దాసరి శివప్రసాద్ చనమల్ల మహేష్, పిల్లా అప్పలనాయుడు,గొర్లి రామనాయుడు,కిలారి సూర్యానారాయణ,కని మెరక కృష్ణ, తాసిల్దార్ ఆదిలక్ష్మి, వ్యవసాయ అధికారి తిరుపతిరావు ఎంపీడీవో రవి కుమార్, ఆయాగ్రామ నేతలు వ్యవసాయ అధికారులు రైతన్నలు పాల్గొన్నారు.

# మూలపేట పోర్టుకు మహర్దశ...

● ఉప్పు భూముల బదలాయింపుతో పోర్టు పనులకు గ్రీన్ సిగ్నల్ ● 385 ఎకరాల భూమి లీజుతో నిర్మాణానికి మార్గం సుగమం ● కేంద్ర నిర్ణయంతో వేగం పుంజుకునే మూలపేట పోర్టు ప్రాజెక్టు ● 330 అడుగుల రహదారి నిర్మాణానికి అడ్డంకులు తొలగింపు ● ఉత్తరాంధ్రను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ముందడుగు ● యువతకు భారీగా ఉపాధి అవకాశాలపై ఆశలు ● ఉగాది ముందు జిల్లాకు కేంద్రం తీపి కబురు

**సంతబొమ్మాళి, మార్చి 17, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి కీలకమైన మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణానికి ప్రధాన అడ్డంకి తొలగిపోవడంతో ప్రాజెక్టుకు మహర్దశ మొదలైంది. కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని నౌపాడ పరిధిలోని 385.24 ఎకరాల ఉప్పు భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడం శుభపరిణామంగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ద్వారా ఈ భూములను ఏపీ మెరిటైమ్ బోర్డుకు 99 ఏళ్ల లీజు ప్రాతిపదికన అప్పగించడం వల్ల పోర్టు నిర్మాణం వేగవంతం కానుందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు. ఉగాది పండుగకు ముందు జిల్లాకు ఇది తీపి కబురుగా పేర్కొన్నారు. ఈ భూముల బదలాయింపుతో జాతీయ రహదారి నుంచి పోర్టుకు అనుసంధానించే 330 అడుగుల విశాల రహదారి నిర్మాణం సులభమవుతుందని, మౌలిక వసతుల అభివృద్ధి వేగం పుంజుకుంటుందని అచ్చెన్నాయుడు వివరించారు.

అదనంగా, భవిష్యత్తులో పోర్టు విస్తరణకు అవసరమైన సుమారు 280 ఎకరాల భూమి వినియోగానికి కూడా మార్గం సుగమమవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, మూలపేట పోర్టును రికార్డు సమయంలో పూర్తి చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. పోర్టు నిర్మాణం పూర్తయితే ఉత్తరాంధ్ర ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా ఎదిగి, వేలాది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని, వలసలు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పునరుద్ఘాటించారు.

# వృద్ధురాలి హత్య కేసులో సంచలన తీర్పు

★ నిందితుడికి జీవిత ఖైదు, రూ.35,000 జరిమానా విధించిన కోర్టు ★ ఈ కేసులో రెండో నిందితుడు విచారణకు ముందే మృతి ★ కేసులో చురుకైన విచారణ చేసిన ద్వారకా పోలీసులు

**(విశాఖ క్రైం : మేజర్‌న్యూస్)**

విశాఖ నగరంలో సంచలన సృష్టించిన వృద్ధురాలి హత్య, దోపిడీ కేసులో విశాఖపట్నం ఆరోవ అదనపు జిల్లా సెషన్స్ మరియు మహిళా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడు జి. రామరాజుకు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.35,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం సంచలనమైన తీర్పు వెలువరించింది. 2015 సెప్టెంబర్ 11వ తేదీ రాత్రి ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ దారుణ ఘటనలో, దుండగులు వృద్ధురాలి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, ఆమెను హత్య చేసి అనంతరం ఒకటిన్నర తులాల బంగారు గొలుసు, బంగారు కమ్మలు, రూ.10,000 నగదు దొంగలించి పరారైడు. ఈ ఘటనపై మరుసటి రోజు మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. వేలిముద్రల ఆధారంగా నిందితులను గుర్తించి ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకొని ఛేదించారు. కేసులో రెండో నిందితుడు విచారణకు ముందే మరణించగా, ప్రధాన నిందితుడు జి. రామరాజు నేరం రుజువు కావడంతో కోర్టు శిక్ష విధించింది. ఈ కేసును విచారించిన విశాఖపట్నం ఆరోవ అదనపు జిల్లా సెషన్స్ మరియు మహిళా కోర్టు న్యాయమూర్తి వి. శ్రీనివాసరావు అన్ని ఆధారాలను పరిశీలించి తీర్పు వెలువరించారు. దర్యాప్తును సమర్థవంతంగా పూర్తి చేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన ద్వారకా పోలీస్ సిబ్బందిని నగర పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.



# రాజులు తాళ్ళవలస బంగారమ్మ అమ్మవారికి వెండి కిరీటం మంగళసూత్రాలు బహూకరణ

**భీమిలి, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండలం రాజులు తాళ్ళవలస బంగారమ్మ అమ్మవారికి ఆర్.ఆర్ బిల్డర్స్ డెవలపర్. మాకా ల వెంకట అప్పారావు సూర్యకళ్ దంపతులు మంగళవారం అమ్మవారికి కిరీటం మంగళసూత్రాలు 1లక్షల విలువైనవి అలంకరించారు. ఈ సందర్భంగా మకాల వెంకట.అప్పారావుమాట్లాడుతూ ఎంతో మహిమగల అమ్మవారికి మొక్కుబడి గా వెండి కిరీటం మంగళసూత్రాలు అందించమని చెప్పారు. పి.శేషగిరి రావు రమాదేవి దంపతులు పాల్గొన్నారు. రాజులు తాళ్ళ వలస గ్రామంలో నుంచి మేళ తాళాలు తో కిరీటం పూరేగింపుతో అల్లియానికి చేరుకున్నారు.



# భారత్ రియల్ ఎస్టేట్‌కు మళ్లీ జోష్!

– భౌగోళిక ఉద్రిక్తతల ప్రభావం – దేశీయ మార్కెట్ల వైపు పెట్టుబడిదారుల మళ్లింపు – స్థిరత్వమే ప్రధాన ఆకర్షణ



**విశాఖసిటీ, మార్చి 17, మేజర్‌న్యూస్:** దుబాయ్ రియల్ ఎస్టేట్ మార్కెట్ నెమ్మదిగా పడిపోతున్న వేళ, భారతీయ పెట్టుబడిదారులు మళ్లీ దేశీయ మార్కెట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఒకప్పుడు హై-నెట్‌వర్త్ వ్యక్తులు, సెలబ్రిటీలకు హాట్‌స్పాట్‌గా నిలిచిన దుబాయ్, ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలతో ఆకర్షణ కోల్పోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో ఇరాన్--అమెరికా మధ్య ఉద్రిక్తతలు, అమెరికన్ సైనిక స్థావరాలపై దాడులు వంటి పరిణామాల ప్రభావంతో దుబాయ్ ఆస్తి సూచిక గత నెలలో సుమారు 33 శాతం వరకు క్షీణించింది. రోజువారీగా 3--4 శాతం వరకు పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో, పెట్టుబడిదారులు స్థిరత్వం, భద్రత కలిగిన మార్కెట్ల కోసం భారత్ వైపు మళ్లుతున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం వంటి నగరాలు పెట్టుబడులకు అనుకూల కేంద్రాలుగా అవతరిస్తున్నాయి. క్రెడై విశాఖ చాప్టర్ అధ్యక్షుడు ఎ. అశోక్ కుమార్ మాట్లాడుతూ, భారతీయ రియల్ ఎస్టేట్ బలమైన ప్రాథమికాలు, పారదర్శక పాలనతో పెట్టుబడిదారులకు భరోసా కల్పిస్తోందన్నారు. విదేశీ మార్కెట్ల అస్థిరతతో పోలిస్తే, దేశీయ మార్కెట్లు మరింత సురక్షితమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆర్థిక వ్యవస్థ స్థిరంగా కొనసాగుతుండటం, పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడటంతో భారత రియల్ ఎస్టేట్ రంగం దీర్ఘకాలిక వృద్ధికి సిద్ధంగా ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారత్ రియల్ ఎస్టేట్ కేవలం భద్రతనే కాదు... భవిష్యత్ వృద్ధికి కూడా గట్టి పునాది అని అశోక్ కుమార్ స్పష్టం చేశారు.

# ఎంజీఎం సెవెన్ హిల్స్ లో విజయవంతంగా లివర్ మార్పిడి శస్త్ర చికిత్స




**ఆరిలోవ, మార్చి 17, మేజర్‌న్యూస్:** నగరంలో ఉన్న ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ లో విజయనగరం జిల్లా మెరకముడిదం మండలం బుదరాయవలసకు చెందిన తొమ్మిదేళ్ల బాలికకు లివర్ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ. గత మూడు సంవత్సరాలుగా జాండిస్ సమస్య, ఎదుగుదల సరిగా లేకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్న బాలికకు వైజాగ్, హైదరాబాద్‌లోని అనేక ఆసుపత్రులను సంప్రదించినప్పటికీ సరైన చికిత్స లభించలేదు. చివరకు ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో డా. ఎన్. ఉషా రామకృష్ణ ను సంప్రదించగా, పరీక్షల అనంతరం ఆ బాలికకు "అబెర్నాథీ సిండ్రోమ్" అనే అత్యంత అరుదైన లివర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యాధిలో కాలేయం పూర్తిగా పనిచేయడం ఆగిపోతుందని దీనికి ఏకైక పరిష్కారం లివర్ ట్రాన్స్‌ప్లాంట్ మాత్రమేనని తల్లిదండ్రులకు తెలియజేశారు. తల్లి రమణ ధైర్యంగా ముందుకు వచ్చి లివర్ దానం చేయడానికి అంగీకరించింది. దీంతో అన్ని అవసరమైన పరీక్షలు పూర్తి చేసిన తరువాత, ఎంజీఎం ట్రాన్స్‌ప్లాంట్ బృందం అధిపతి డా. త్యాగరాజన్ నేతృత్వంలో డా. ఉషా రామకృష్ణ ఎన్, డా. శ్రీకాంత్ తుమ్మల, వైద్య బృందం కలిసి క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో తల్లి కాలేయంలోని ఎడమ భాగాన్ని బాలికకు ప్రతిస్థాపించారు. శస్త్రచికిత్స అనంతరం బాలికకు కొన్ని రోజుల పాటు ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అవసరమైంది. వైద్యుల కృషి, సరైన చికిత్సతో ఆ బాలికకు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడి, 11 రోజుల తరువాత పూర్తిగా కోలుకొని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యింది. ఆరోగ్యకరమైన దాత నుండి తీసుకున్న కాలేయాన్ని శస్త్రచికిత్స ద్వారా రోగికి ప్రతిస్థాపించడం ద్వారా కొత్త జీవితం అందించవచ్చునని వైద్యులు తెలిపారు.




# అక్రమ కేసులకు భయపడబోం



**శ్రీకాకుళం మార్చి 17 మేజర్‌న్యూస్** :వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఆందోళన బాట పట్టాయి. ఇందులో భాగంగా శ్రీకాకుళం అంబేద్కర్ జంక్షన్ వద్ద పార్టీ శ్రేణులు మంగళవారం నిరసన చేపట్టాయి. చంద్రబాబు ప్రభుత్వం తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తోందని, ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ నాయకత్వంలోని పార్టీ శ్రేణులు స్పష్టం చేశారు.తిరుపతిలో భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టగా నిన్న గ్రాండ్ రిడ్జ్ హోటల్ ఎదుట శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయడాన్ని కృష్ణదాస్ తీవ్రంగా ఖండించారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.శ్రీకాకుళం పట్టణంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. శాంతియుత నిరసనకారులపై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని కృష్ణదాస్ మండిపడ్డారు.నిరసనలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, టెక్కలి సమన్వయకర్త పేరాడ తిలక్, ఆమదాలవలస సమన్వయకర్త చింతాడ రవి కుమార్, ఇచ్ఛాపురం సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, యువ నాయకులు ధర్మాన రామ మనోహర్ నాయుడు, తమ్మినేని చిరంజీవి నాగ్ తో పాటు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల

# పౌష్టికాహారం మెనూ ప్రకారం అందజేయాలి

**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, మార్చి 17, మేజర్ న్యూస్**:విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం మెనూ ప్రకారం అందజేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే శిరీష మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.పాఠశాలలోని సౌకర్యాలను, విద్యా బోధనను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కాసేపు ముచ్చటించారు.మధ్యాహ్నం భోజన సమయంలో పాఠశాలకు వెళ్లిన ఎమ్మెల్యే విద్యార్థులతో పాటే నేలపై కూర్చొని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తిని రుచి చూశారు.ఆహారం నాణ్యతగా ఉందని రుచి చూసిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తోందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం మెనూ ప్రకారం,సక్రమంగా అందుతుందా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని నిర్వాహకులను



ఆదేశించారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,స్థానిక కూటమి నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్యే కూటమి లక్ష్యం

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, మార్చి 17, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట పట్టణం , వంశధార కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అందుతున్న విద్యా బోధనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంచి చదువుతో పాటు మంచి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులతో ముచ్చటించి వాళ్ల ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అవసరమైన చర్యలు ఉపాధ్యాయులు చేపట్టాలని సూచించారు. పాఠశాల మౌలిక వసతులు కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి స్వయంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు విద్యార్థులు మంచిగా చదువుకోవాలని సూచించారు. స్థానిక వార్డు సభ్యులు సంతోషి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చిక్కుముడి విప్పిన కేంద్ర మంత్రి..

**- మూలపేట పోర్ట్ కు లైన్ క్లియర్ - 385.24 ఎకరాల భూమి బదలాయింపు ఉత్తర్వులు విడుదల. - సమస్య ఒడ్డుకు చేరడంతో మరింత వేగంగా పోర్ట్ నిర్మాణం. - ఇటు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖతో, అటు ఎపి మేరిటైం బోర్డు ను సమన్వయం చేసిన రామ్మోహన్ నాయుడు.- ఉగాది ముందు శుభవార్త తెచ్చిన శ్రీకాకుళం ఎంపి**



**శ్రీకాకుళంమార్చి 17 మేజర్‌న్యూస్** : మూలపేట పోర్టు నిర్మాణ క్రమంలో కీలక సమస్యగా మారిన 385 ఎకరాల సాల్ట్ ల్యాండ్స్ సమస్య కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవతో పరిష్కారం అయింది. ఇందుకు సంబంధించి భారత ప్రభుత్వ వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని పరిశ్రమల ప్రోత్సాహం మరియు అంతర్గత వాణిజ్య విభాగం నుండి మంగళవారం నాడు అధికారిక ఉత్తర్వులు రావడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి దిశను మార్చే కీలకమైన ప్రాజెక్ట్ మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణాన్ని కీలకంగా తీసుకున్న కూటమి సర్కారు.. తాము అధికారంలోకి వచ్చింది మొదలు పనుల్లో వేగాన్ని పెంచింది. సమస్యలను సరిచేస్తూ.. నిత్యం సమీక్షలు చేస్తూ.. నిర్మాణంలో తుదిదశకు చేరుకుంది. ప్రస్తుతం అనుసంధాన రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పన పనులు జోరుగా సాగుతున్నాయి. అయితే ఇదే తరుణంలో పోర్ట్ నిర్మాణంలో వీరికి ప్రధాన సమస్యగా మారింది నౌపాడ పరిధిలోని ఉప్పు భూముల సమస్య.. మొత్తంగా 385.24 ఎకరాల సాల్ట్ భూములు కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖా పరిధిలోని అంతర్గత వాణిజ్య విభాగం, సాల్ట్ విభాగం పరిధిలో నౌపాడ సాల్ట్ ఫ్యాక్టరీ ఆధీనంలో ఉన్నాయి. వీటిని పోర్ట్ నిర్మాణం కోసం అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వానికి, ఎపి మేరిటైం బోర్డు కు మధ్య చర్చలు నడుస్తూనే ఉన్నాయి. మూలపేట పోర్ట్ నుండి టెక్కలిని, జాతీయ రహదారిని అనుసంధానించేందుకు ఈ 385.24 ఎకరాలు కీలకంగా మారాయి. వీటి మీదుగానే వంద ఎకరాల పరిధిలో 330 అడుగుల విశాల రహదారులు, భవిష్యత్ ఎగుమతి, దిగుమతులకు సరిపడ మౌలిక వసతులను నిర్మించాలి. వీటితో పాటు సుమారు 280 ఎకరాలు ప్రధాన పోర్ట్ విస్తరణ కోసం అవసరం కానుంది. అయితే ఈ భూముల అప్పగింతపై ఏకాభిప్రాయం రాకపోవడంతో పోర్ట్ నిర్మాణంకు ప్రధాన అడ్డంకిగా మారింది. ఈ సమస్య పరిష్కారం పై దృష్టి సారించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.. అవకాశం దొరికిన ప్రతీసారి కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖతో, డైరక్టర్ ఆఫ్ పోర్ట్స్, పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ సి.ఈ.ఓ, మేరిటైం బోర్డ్, శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం ఇలా వరుసగా భేటీలు, సమీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు ఈ భూములను నౌపాడ సాల్ట్ ఫ్యాక్టరి నుండి ఎపి మేరిటైం బోర్డ్ కు 99 ఏళ్ల లీజు ప్రాతిపదికన అప్పజేప్పుతున్నట్టు అధికారిక ఉత్తర్వులు రావడంతో శుభవార్తను రామ్మోహన్ నాయుడు జిల్లా వాసులకు తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా, ఉత్తరాంధ్ర అభివృద్ధి దిశను మార్చనున్న మూలపేట పోర్ట్ విషయంలో తాజా సమస్య పరిష్కారంతో కీలక అడ్డంకి తొలగిందని ఆనందం వ్యక్తం చేశారు. అన్ని అడ్డంకులు తొలగుతూ ఉండటంతో మరికొద్ది నెలల్లోనే మూలపేట పోర్ట్ అందుబాటులోకి వస్తుంది అనే ధీమాను రామ్మోహన్ నాయుడు వ్యక్తం చేశారు. ఈ అధునాతన గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ లో మొత్తంగా మూడు కార్గో బెర్తులు, ఒక కోల్ బెర్త్, ఇతర అధునాతన సదుపాయాలు ఉండనున్నాయి. ఎగుమతి, దిగుమతుల విషయంలో ఆంధ్రప్రదేశ్ లోనే భవిష్యత్ లో కీలకంగా మారనుంది మూలపేట పోర్టు. కూటమి సర్కారు భాధ్యత తీసుకున్న తరువాత స్థానిక మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుల చొరవతో శరవేగంగా నిర్మాణ పనులు పూర్తి అవుతుండటం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## పాలకొండ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో పొట్లి గ్రామంలో అరవై లక్షల యాభై వేల రూపాయల వ్యయంతో చేపడుతున్న రహదారి పనులను నియోజకవర్గ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ సందర్శించారు. సాయిబాబా గుడి నుండి అవుట్ స్కట్స్ స్మశాన వాటిక వరకు నిర్మిస్తున్న ఈ రహదారి పనులను కూటమి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం అత్యంత నిబద్ధతతో పని చేస్తోందని స్పష్టం చేశారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పనిచేసే ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తోందని పేర్కొన్నారు. వీరిద్దరూ అధికారంలో ఉండటం మన నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఆయన కొనియాడారు.



# పశు సంపదతోనే రైతులు అభివృద్ధి

### – ప్రతి రైతుకూ అండగా ప్రభుత్వం – గిరిజన కుటుంబాల అభివృద్దే ప్రధాన లక్ష్యం

### – రైతన్నా మీకోసంలో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడి

**పాచిపెంట,మార్చి 17, మేజర్ న్యూస్ :** పశు సంపద వృద్ధి తోనే గిరిజన రైతు కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని,రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి రైతుకూ అండగా నిలుస్తోందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం నాడు పాచిపెంట మండలం కర్రివలస పంచాయతీ అమ్మ వలస గ్రామంలో 109 మందికి పశువుల యూనిట్లు కొనుగోలు నిమిత్తం రైతులకు చెక్కులు అందించారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. అలాగే గిరిజన కుటుంబాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, పశు సంపద వృద్ధితో గ్రామీణ ఉపాధి,ఆదాయం పెంపొందుతుందని తెలిపారు. కర్రివలస పంచాయతీ పరిధిలోని అమ్మవలస గ్రామంలో రైతన్నా మీకోసం – మెగా పాడి పశువుల పంపిణీ కార్యక్రమం ఐటీడిఎ, వ్యవసాయ – పశు సంవర్ధక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గానికి 650 నాటుకోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు అయ్యాయని, ఒక్కో మండలానికి (పాచిపెంట, సాలూరు, మెంటాడ) దాదాపు 200 యూనిట్ల వరకు వచ్చాయని తెలిపారు. గిరిజనులు ఆర్థికంగా ఎదగడానికి, పిల్లలను బాగా చదివించుకోవడానికి ఈ పథకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గిరిజన పిల్లలు హాస్టళ్లలో ఉండి చదువుకోవడానికి పునాది వేసింది నందమూరి తారక రామారావు అని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులే టీచర్లుగా ఉండాలని నిర్ణయం తీసుకోవడం వల్ల నేడు అనేక మంది స్థానికులు ఉద్యోగాల్లో ఉన్నారని గుర్తు చేశారు. మహిళల కోసం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ (ఏడాదికి మూడు) గురించి ప్రస్తావించారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు 20,000 రూపాయల ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. ఇంటింటికీ పింఛన్ల పంపిణీ సాఫీగా జరుగుతోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా 4000 నుండి 15,000 రూపాయల వరకు వివిధ రకాల పింఛన్లు అందుతున్నాయని వివరించారు. మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం అమలులో ఉందని, ఇది వారి ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని చెప్పారు. రేపటి నుండి దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని ప్రకటించారు. దివ్యాంగులు తమ సర్టిఫికెట్ లేదా కార్డు చూపిస్తే ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. మొత్తంగా, ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం, మహిళల భద్రత మరియు రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఐటీడిఎ – ట్రైకార్ ద్వారా గిరిజనులకు పాడి పశువులను నేడు పంపిణీ చేసుకుంటున్నామన్నారు.సుమారు రూ.5.86 కోట్ల వ్యయంతో మొత్తం 451 యూనిట్లు గల 902 పశువులను పంపిణీ చేసుకున్నట్లు చెప్పారు. ఒక్కో యూనిట్ ధర రూ.65,000/–లు కాగా, అందులో 75శాతం సబ్సిడీని ప్రభుత్వమే అందజేస్తుందని, మిగిలిన 25శాతం మాత్రమే లబ్ధిదారుడి వాటా అని గుర్తుచేసారు. పశువుల కొనుగోలు ధర రూ.58--60 వేల మధ్య ఉండగా, ప్రతి పశువుకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఇందులో అత్యధికంగా మక్కువ 127, పాచిపెంట 109, సాలూరు 68 యూనిట్లు ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో పశువు రోజుకు 8--12 లీటర్ల పాల దిగుబడి రాగా, దీంతో అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు.

గిరిజన కుటుంబాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పశు సంపదపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 202 దూడలను ప్రదర్శించడం జరిగిందని అన్నారు. 50శాతం సబ్సిడీతో పశువులకు ఆహారం పంపిణీ చేయగా, దీంతో 11,931 మంది పాడి రైతులు లబ్ధిపొందినట్లు చెప్పారు. ఇప్పటివరకు మొత్తం 596.55 మెట్రిక్ టన్నుల పశు ఆహారం పంపిణీ చేసినట్లు మంత్రి వివరించారు. జిల్లాలో టీకా కార్యక్రమం ప్రారంభం అయిందని, 2.38 లక్షల డోసులు అందుబాటులో ఉన్నాయన్నారు. మొబైల్ వెటర్నరీ క్లినిక్ ద్వారా గ్రామాల వద్దే వైద్య సేవలు అందిస్తారని, పాడి రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వేసవిలో పశుసంరక్షణపై సూచనలు



చేస్తూ నీరు, నీడ, పోషకాహారం కీలకమన్నారు. పశుసంపద అభివృద్ధితో గ్రామీణ ఉపాధి, ఆదాయం పెంపు లక్ష్యం కావాలని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం గోకుల షెడ్, క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు, జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం పోస్టర్లు, బ్యానర్లను మంత్రి కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. పాల క్యాన్లను, పీఎండిఎస్ నవధాన్యాల బస్తాలను, 451 పాడి పశువుల కొనుగోలు కొరకు రూ. 5,86,30,000/–ల చెక్కును మంత్రి పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రైతుల నుంచి అందే వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా మరియు రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి రైతుకూ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి, కలెక్టర్ కలిసి రైతుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. పాడి రైతులకు చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా. ఎస్. మన్మథరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, ఏపీఓ పి.మురళీధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఐటిడిఏ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన నిబంధనల ప్రకారమే క్వారీ నిర్వహణ జరగాలి

### – జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి





**సీతానగరం, మార్చి 17 (మేజర్ న్యూస్) :** మండలంలోని నిడగల్లు గ్రామ పరిధిలో రెండు ప్రతిపాదిత క్వారీల నిర్వహణపై మంగళవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలను ఆయన స్వయంగా స్వీకరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్వారీ నిర్వహణలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని, కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మరియు నిర్వాహకులను ఆదేశించారు. క్వారీ వల్ల చుట్టుపక్కల పొలాలకు, గాలికి ఎటువంటి నష్టం కలగకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. గ్రామస్థులు లేవనెత్తిన అంశాలను రికార్డు చేశామని, వాటిని నివేదిక రూపంలో ప్రభుత్వానికి మరియు పర్యావరణ కమిటీకి పంపిస్తామని జె.సి తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు వ్యవసాయానికి ముప్పు

### – రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీ కోసం – జిల్లా వ్యవసాయశాఖ అధికారి జి.సత్యవతి

**పాచిపెంట, మార్చి 17 (మేజర్ న్యూస్) :** రసాయన ఎరువులు వాడకం ద్వారా వ్యవసాయానికి ముప్పు వాటిల్లుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి సత్యవతి పేర్కొన్నారు. మంగళవారం నాడు పాచిపెంట మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి మరియు మండల వ్యవసాయ అధికారి వారు కర్రి వలస రైతు సేవ కేంద్ర పరిధిలో అమ్మ వలస గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా వ్యవసాయ అధికారి జి.సత్యవతి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని కోరారు. అలాగే ముఖ్యంగా గిరిజన రైతులు చిరుధాన్యాలు(రాగి, కొర్ర, సామ, గంటెలు) సాగును పెంచాలని కోరారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయాన్ని పండించి, భూమి యొక్క సారాన్ని పెంచి, అధిక దిగుబడులు మరియు ఆరోగ్యాన్ని పెంచుకోవాలని



సూచించారు. అలాగే రైతులకు ఏపీ ఎయిమ్స్ యాప్ లో రైతు రిజిస్ట్రేషన్లు గురించి వివరించడం జరిగింది. ఆ యాప్ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పండా అనురాధ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# కొండగుంపాంలో 'రైతన్న మీకోసం'




**నెల్లిమర్ల, మార్చి 17 (మేజర్ న్యూస్) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని కొండగుంపాం గ్రామంలో 'రైతన్న మీకోసం' అవగాహన సదస్సును నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. కోటేశ్వరరావు రైతులకు విలువైన సూచనలు, సలహాలు అందించారు. రైతులు పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, ఆధునిక సాంకేతికతను జోడించి సాగు చేయాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే మార్గాలను వివరించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. విత్తనాల ఎంపిక నుండి పంట మార్కెటింగ్ వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ?మండల వ్యవసాయ అధికారి పి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, రైతులకు ఏ సమయంలోనైనా సాంకేతిక సహాయం అందించడానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామంలోని రైతులందరూ సమన్వయంతో ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ నిఖిల సాయి, విఆర్ ఓ సూర్యకుమారి, నాయకులు పతివాడ శంకరరావు, నడిపేన రాము, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై కేంద్రం కక్ష సాధింపు

**నెల్లిమర్ల, మార్చి 17, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పడుతున్నాయని, తక్షణమే 'వికసిత భారత్ గ్రామీణ రోజ్ గార్ అజీవికా మిషన్' ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం కొండగుంపాం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. రామారావు మాట్లాడుతూ, 2005లో వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కార్మికులకు 'పని పొందే హక్కు'ను కల్పించిందని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని బలహీనపరిచి, దాని స్థానంలో కొత్త పథకాన్ని తీసుకురావడం వల్ల కార్మికులు తమ చట్టబద్ధమైన హక్కును కోల్పోయి, కేవలం ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పథకం వల్ల కేంద్రం పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకుండా, రాష్ట్ర ప్రభుత్వాలపై 40% నిధుల భారం



వేయడం వల్ల పథకం అమలు కుంటుపడే ప్రమాదం ఉందన్నారు. ఈ-కేవైసీ వంటి కఠినమైన సాంకేతిక నిబంధనల వల్ల అమాయక కార్మికులు పనికి దూరమవుతారని చెప్పారు. కొత్త నిబంధనల వల్ల పని దినాలు తగ్గి, కార్మికుల సంఖ్యను భారీగా తగ్గించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. తక్షణమే పాత చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# కటకాపల్లిలో రైతన్నా మీకోసం



**కొత్తవలస, మార్చి 17 (మేజర్ న్యూస్) :** మండలంలోని కాటకాపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద మంగళవారం వ్యవసాయ సహాయ సంచాలకులు, కొత్తవలస బి.భానులత అధ్యక్షతన రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం ప్రతి రైతుని సచివాలయ సిబ్బంది పలకరించి ప్రభుత్వం చెప్తున్న ఐదు సూత్రాలు గురించి తెలుపుతారు అని, అలాగే స్మార్ట్ ఫోన్ కలిగిన ప్రతి రైతు వ్యవసాయ శాఖ అందిస్తున్న ఏపీ ఎయిమ్స్ 2.0 అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొని, రైతు సంబంధిత వివరాలు సులభంగా తెలుసుకోవడానికి వీలు ఉంటుంది అని, అదే అప్లికేషన్ లో మీకు దగ్గర్లో అందుబాటులో ఉన్న యంత్రాలను కూడా అద్దెకు తీసుకునే వెసులుబాటు ఉంటుంది తెలుపుతూ , అలాగే మండల వ్యవసాయ అధికారి కే వి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ కచ్చితంగా ప్రతి ఒక్క రైతు చేయించుకోవాలి అని ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామం వ్యవసాయ/ ఉద్యాన సహాయ అధికారి చేస్తున్నారని, అన్ని సేవలు వినియోగించుకోవాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సిహెచ్. మల్లునాయుడు గారు,కొత్తవలస పార్టీ నాయకులు ఉమేష్, కోళ్ల శ్రీను, దాసరి సంక్షేమ ఛైర్మన్ రత్నాజీ, కాటకాపల్లి ఒరిస్సా నాయుడు, గోరపల్లి రాము, నక్క రాజు చిన రాము, ఎల్లపు సూరిబాబు, బాదిరెడ్డి రమణ, మిడతన కాశీ విశ్వనాథం,కోరుపోలు అప్పారావు, మరియు మండల కూటమి నాయకులు మరియు సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బాషా ప్రయుక్త రాష్ట్రల ఏర్పాటు విశేష కృషి చేసిన పొట్టి శ్రీరాములు : జిల్లా విద్యా శాఖాధికారి మాణిక్యం నాయుడు

**విజయనగరం టౌన్ మార్చి 17, మేజర్ న్యూస్ :** బాషా ప్రయుక్త రాష్ట్రల ఏర్పాటుకు విశేష కృషి చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని జిల్లా విద్యా శాఖాధికారి మాణిక్యం నాయుడు అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహారాజా సంస్కృత ఉన్నత పాఠశాల వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ జిల్లాలో 58 పాఠశాలలలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన విషయం విద్యార్థులకు తెలియజేస్తూ, ఇటువంటి వారిని ప్రతిరోజూ స్మరిస్తూ ఉండేందుకు విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. మండల విద్యా శాఖాధికారి ఆనందమూర్తి మాట్లాడుతూ తెలుగు వారికి ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేకంగా వుండాలని 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు విడిచిన మహనీయుడని అన్నారు. మండల విద్యా శాఖ 2వ అధికారిణి పి. సత్యవతి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగనిరతని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత మాట్లాడుతూ పాఠశాలలో విగ్రహం ఏర్పాటు చేసిన సమితి సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి నాగరాజు, ముఖ్య సలహాదారు రవ్వా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బత్తుల కామేష్, కోశాధికారి ఆరిశెట్టి సందీప్, ఉపాధ్యక్షులు డిమ్స్ రాజు, కో ఛైర్మన్ సముద్రాల నాగరాజు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 'మెరినో బిస్కట్స్' కంపెనీ వారు బిస్కట్స్, మంచినీళ్లు బాటిల్స్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసారు.



# అర్హులైన ప్రతిరైతుకు అన్నదాత సుఖీభవ



**నెల్లిమర్ల, మార్చి 17, మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందించినట్లు టిడిపి సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, ఎఎంసి ఛైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు చెప్పారు. 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని తంగుడుబిల్లి, చిన బురాడపేట గ్రామాల్లో నాయకులు పర్యటించారు. 'అన్నదాత సుఖీభవ' పథకం లబ్ధిని ప్రజలకు వివరించడమే లక్ష్యంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజలతో మమేకమయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కోసం తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలను, సాగుకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చందక చిన్నం నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లం శ్రీనివాసరావు, తుమ్మలపేట పిఎసిఎస్ డైరెక్టర్ లోగిష శ్రీనువాసరావు పాల్గొన్నారు.

# వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలో ప్రపంచ టి.బి.వ్యాధి వారోత్సవ అవగాహన




**కొత్తవలస, మార్చి 17 (మేజర్ న్యూస్) :** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల దేవాడ, మసివానిపాలెం ఉపాధిహామీ వేతన దారులకి వైద్యాధికారి డా" సింహాద్రినాయుడు ఆదేశాలు మేరకు కొత్తవలస టీబీ యూనిట్ లో క్షయ వ్యాధి పై అవేర్నెస్ కల్పించినట్లు నోడల్ పర్సన్ ఈశ్వరరావు తెలిపారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, కఫం తో పాటు రక్తం పడటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే టీబీగా అనుమానించవచునని తెలిపారు. 2026 థీమ్‌తో "మనం క్షయ వ్యాధిని అంతం చేయగలం. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, ఆవిష్కరణ, నిబద్ధత కలిగిన సంఘాలు ద్వారా శక్తి తో "నివారించ వచ్చునని తెలిపారు. 2030 కల్లా టిబిని అంతమొందించి టిబి రహిత భారతదేశంగా ఉండాలని ప్రభుత్వ ధ్యేయం అని హెల్త్ అసిస్టెంట్ సత్యారావు ఆరోగ్య విద్య అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఎస్. ఈశ్వరరావు, ఏ. ఎన్. ఎమ్. దేవీ, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఆశ వర్కర్ వరలక్ష్మి, మేట్స్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## దుర్గాదేవి ఆలయంలో దొంగలు పడ్డారు బంగారశీ అపహరణ



**గుర్ల, మార్చి 17 (మేజర్ న్యూస్) :** మండలంలో పున్నపురెడ్డిపేట గ్రామంలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో సోమవారం రాత్రి దొంగలు పడ్డారు. ఆలయ ధర్మకర్త రామారావు పోలీసులకు సమాచారం అందించారు. ప్రతిరోజు తెల్లవారుజామున అమ్మవారు పూజ కోసం తలుపులు తీయగా తాళాలు విరగొట్టి ఉన్నాయి. అక్కడ అరతులం బంగారం కొంతమేర వెండి వస్తువులు అపహరణకు గురయ్యావని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై నారాయణ రావు తమ సిబ్బందితో ఆలయానికి వచ్చి పరిశీలించారు. సమీపంలో ఉన్న వారిని విచారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వ్యవసాయ కుటుంబంలో విద్యా కుసుమం

- చెల్లాపురం విద్యార్థినికి డబుల్ ధమాకా
- ఒకేసారి సైనిక స్కూల్, నవోదయకు ఎంపిక
- ఆనందంలో చిన్నారి తల్లిదండ్రులు



మెరకముడిదాం మార్చి17 మేజర్ న్యూస్ : వ్యవసాయ కుటుంబానికి చెందిన ఓ చిన్నారి అత్యున్నత ప్రతిభతో ఒకేసారి రెండు పోటీపరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి శెభాష్ అనిపించుకుంది. చెల్లాపురం గ్రామానికి చెందిన అల్లి. వరహాల నాయుడు, పైడిపల్లి దంపతుల కుమార్తె అల్లి హేమ హన్విత ఇటీవల జవహర్ నవోదయ ప్రవేశపరీక్షలో 92 ర్యాంకు సాధించడం తో పాటు, ప్రతిష్టాత్మకమైన కోరుకొండ సైనిక్ స్కూలు ప్రవేశానికి కూడా పరీక్షలు రాసింది. రెండింటిలో ఏదో ఒక దాంట్లో తప్పక అర్హత సాధిస్తానని ఆత్మవిశ్వాసంతో ఉంది. తాజాగా, వెలువడిన రెండు ప్రవేశ పరీక్షల ఫలితాల్లో రెంటిలోనూ ఉత్తీర్ణత సాధించడంతో చిన్నారి హన్వితతో పాటు తల్లిదండ్రులు వరహాలు నాయుడు, పైడితల్లి ఆనందానికి అవధులు లేవు. చిన్నారి హన్విత చదువులో చురుగ్గా ఉండేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. హన్విత ప్రతిభను ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. ఎందులో చేరేది తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సలహా మేరకు ముందుకు వెళ్తానని విజేత హన్విత మేజర్ న్యూస్ సూర్యకు తెలిపింది.

## దళిత సమస్యల పరిష్కారం కోసం అధికారులకు వినతి పత్రం

- మీసేన-మీ సేవ సంస్థ అధ్యక్షుడు గండి చిరంజీవి



తెర్లాం మార్చి 16 (మేజర్ న్యూస్) : దళిత సమస్యలు పరిష్కారం చేయాలని వారిచ్చిన అర్జీలను పరిశీలించాలని మీసేన- మీసేవ సంస్థ అధ్యక్షుడు గండి చిరంజీవి సోమవారం స్థానిక ఎం.పి.డి. ఓ. రేగి రాంబాబు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నెల 10 న రాష్ట్ర ఎస్.సి. కమీషన్ సభ్యులు రావాడ సీతారాం నేమలాం వచ్చిన సందర్భంగా ఆయన దృష్టికి పలు గ్రామాల దళితులు పలు రకాల అర్జీలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు.అందుకు ఆయన స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్య లు పరిష్కరించాలని అర్జీలను రిఫర్ చేశారు. అందులో భాగంగా ఆ అర్జీలను చిరంజీవి సోమవారం స్థానిక ఎం.పి.డి. ఓ రేగి రాంబాబు కు వినతి పత్రం రూపంలో అందించారు. ఆయా అర్జీలను కలక్టర్ వారి దృష్టికి తీసుకు వెళ్లి పరిస్కారానికి కృషి చేస్తానని ఎం.పి.డి. ఓ హామీ ఇచ్చినట్లు గండి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.

## అందరి సహకారంతో నగరం అభివృద్ధి : నగర మేయర్ విజయలక్ష్మి



విజయనగరం కార్పొరేషన్ (మేజర్ న్యూస్) : అందరి సహ కారంతో నగరాన్ని అభివృద్ధి చేశామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి చెప్పారు. రాజకీయాలకు అతీతంగా నగర పాలన అందించామన్నారు. మంగళవారంతో పాలకవర్గం పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, పరిపాలన గురించి వివరించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సూచనలతో నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని తెలిపారు. నగర అభివృద్ధికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి, కార్పొరేటర్లకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. మేయర్ గా ప్రజా సేవ చేసేందుకు అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్రజా సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా నగరంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేశ్వరరావు (రాజేశ్) మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా గడిచిన ఐదేళ్లలో నగరాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. మేయర్, డిప్యూటీ మేయర్ , పాలకవర్గ సభ్యులను కమిషనర్ బి బాలస్వామి సత్కరించారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాడంగిలో ఎస్‌డీజీల స్థానికీకరణపై ప్రజాప్రతినిధులకు శిక్షణ






బాడంగి, మార్చి 17 (మేజర్ న్యూస్) : బాడంగి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మంగళవారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ స్థానికీకరణపై మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, వార్డ్ సభ్యులకు విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.రామకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బాడంగి జెడ్పీటీసీ సభ్యులు పెద్దింటి రామారావు వైస్ ఎంపీపీ-1 పాలవలస గౌరు వ్యవసాయ అధికారి (ఏఓ) జి.సూర్యప్రకాష్, డిప్యూటీ ఎంపీడీఓతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రారంభంలో జెడ్పీటీసీ సభ్యులు మరియు వైస్ ఎంపీపీ-1 జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షణలో భాగంగా ఎస్‌డీజీ గోల్-17 (భాగస్వామ్యాలు) యొక్క ప్రాధాన్యతను ఎంపీడీవో ఎస్ రామకృష్ణ సవివరంగా వివరించారు. ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు పరస్పర భాగస్వామ్యంతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన తొమ్మిది ప్రధాన థీమ్స్ ఆధారంగా గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే విధానాన్ని ఎంపీడీవో వివరిస్తూ అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి వేగవంతం కావాలంటే ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఎంపీటీసీ సభ్యులు, వార్డ్ సభ్యులు తమ గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అవసరమైన అవగాహనను పెంపొందించుకున్నారు.

## అభివృద్ధి లేని 'నగరం': తీరని పన్నుల భారం..!

### నేటి నుంచి నెల్లిమర్ల నగరపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలన



నెల్లిమర్ల, మార్చి 17 (మేజర్ న్యూస్) : నెల్లిమర్ల నగర పంచాయతీ పేరుకే 'నగరం' కానీ, సౌకర్యాల్లో మాత్రం నేటికీ వెనుకబడిన గ్రామంగానే మిగిలిపోయింది. రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయాలు సామాన్యుల పాలిట శాపంగా మారాయనడానికి నెల్లిమర్ల ఒక నిదర్శనం. నేటితో పాలకవర్గ పదవీ కాలం ముగిసి, మళ్లీ ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళుతుంది.

**రాజకీయ నిర్ణయం.. ఉపాధికి విఘాతం** : 2013లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామాలను కలిపి నగర పంచాయతీగా ఏర్పాటు చేశారు. ఎటువంటి మౌలిక వసతులు అభివృద్ధి చేయకుండానే హోదా మార్చడం వల్ల ప్రజలకు ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా జరిగింది.

**ఉపాధి హామీ పథకం దూరం** : నగర పంచాయతీగా మారడంతో గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దయింది. దీనివల్ల రెండు గ్రామాల్లోని వేలాది మంది పేద కూలీలు తమ ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డారు.

**పన్నుల భారం** : గ్రామ పంచాయతీలో ఉన్నప్పుడు తక్కువగా ఉన్న ఆస్తి పన్నులు, నీటి పన్నులు పట్టణ హోదా రాగానే మున్సిపల్ చట్టాల ప్రకారం భారీగా పెరిగాయి. కానీ ఆ స్థాయిలో సౌకర్యాలు మాత్రం అందలేదు.

**న్యాయ పోరాటం - జరజాపుపేట ఆవేదన** : తమ గ్రామాన్ని పంచాయతీగానే ఉంచాలని, పట్టణ హోదా వద్దని జరజాపుపేట ప్రజలు మొదటి నుంచి పోరాడుతూనే ఉన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సుదీర్ఘ కాలం పాటు ఎన్నికలు జరగలేదు. దీంతో నిధుల కేటాయింపులో తీవ్ర జాప్యం జరిగి, మౌలిక వసతులు పూర్తిగా కుంటుపడ్డాయి. ఏళ్ల తరబడి ప్రత్యేక అధికారుల పాలనలోనే నెల్లిమర్ల నగర పంచాయతీ కాలం గడిపింది.

**పాలకవర్గ వైఫల్యం** : 2021 మార్చిలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నికలు జరిగి పాలకవర్గం కొలువుదీరింది. ఐదేళ్ల విరామం తర్వాత ప్రజాప్రతినిధులు వచ్చారు కాబట్టి మార్పు ఉంటుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది.

**అస్తవ్యస్తమైన డ్రైనేజీలు** : పట్టణంలో మురుగు నీరు పారే దారి లేక రోడ్లపైనే ప్రవహిస్తోంది. వర్షాకాలంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. అంతర్గత రహదారులు గుంతలమయంగా మారాయి. మరమ్మతులకు నోచుకోక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో చీకటి రాజ్యమేలుతోంది. నిర్వహణ సరిగ్గా లేక చాలా వీధి దీపాలు వెలగడం లేదు. వైసీపీ హయాంలో కూడా చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు జరగలేదని ఆరోపణలు ఉన్నాయి. పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది. చెత్త సేకరణ పద్ధతులు సరిగ్గా లేకపోవడంతో పట్టణమంతా దుర్వాసనతో నిండిపోతోంది.

**మళ్లీ అధికారుల పాలనలోకి..** : ఈనెల 17తో ఎన్నికైన పాలకవర్గం పదవీ కాలం ముగిసింది. నేటి నుంచి తిరిగి ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చింది. ప్రజాప్రతినిధులు ఉన్నప్పుడే పనులు జరగలేదని, ఇక అధికారుల పాలనలో సామాన్యుల సమస్యలను ఎవరు పట్టించుకుంటారనే ఆందోళన స్థానికుల్లో వ్యక్తమవుతోంది. నెల్లిమర్ల నగర పంచాయతీకి కేవలం పేరు మారితే సరిపోదు, ప్రజల జీవన ప్రమాణాలు మారాలి. మళ్లీ మొదలైన అధికారుల పాలనలోనైనా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయో లేదో వేచి చూడాలి.

## శ్రీశ్రీశ్రీ నూకాలమ్మవారి 68వ వార్షిక జాతర మహోత్సవంలో సిరమ్మ



విజయనగరం టౌన్ మార్చి 17 మేజర్ న్యూస్ : విజయనగరం లోని పాత పశువుల మార్కెట్ దగ్గర మంగళ వీధిలో కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ వారి 68వ వార్షిక జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ మంగళవారం ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ అమ్మవారి జాతరలో పాల్గొన్న సిరమ్మ కి నూకాలమ్మ వారి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు స్థానిక ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ నూకాళామ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం పండితుల ఆశీర్వాదం పొందారు. తదనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రసాదంను తాను స్వయంగా భక్తులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని ఆమె కోరారు. ఉత్సవ కమిటీలు ఇటువంటి కార్యక్రమాలు చేయడంవలన ప్రజల్లో భక్తి భావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో 25 వ డివిజన్ కార్పొరేటర్ యడ్ల రాజేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్య కర్తలు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



బాడంగి, మార్చి 17, మేజర్ న్యూస్ : మండలంలోని పింద్రంగివలస గ్రామంలో మంగళవారం బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్, బాడంగి ఎస్సై జె. తారకేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గ్రామ ప్రజలతో కలిసి విస్తృత అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు సేవించి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు అదేవిధంగా ప్రజలు ఆస్తి నేరాల నివారణ, గొలుసు లాకెట్ల దొంగతనాలు (స్నాచింగ్స్) నివారణపై ముఖ్య సూచనలు అందించారు. అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, పరిచయం లేని వారిని ఇళ్లలోకి అనుమతించవద్దని పోలీసులు హెచ్చరించారు. అలాగే రోడ్డు భద్రతపై ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ధరించడం వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, నిల్వ వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఇక ఆన్‌లైన్ మోసాలు, సైబర్ క్రైమ్, ఏటీఎం కార్డు మోసాలపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. తెలియని ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లను నమ్మి వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. బ్యాంకు వివరాలు, ఓటీపీ నంబర్లు ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. మోసపూరిత చర్యలు, మభ్యపెట్టే కేసులు (చీటింగ్) పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ ఎప్పటికప్పుడు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని పోలీస్ వారు తెలిపారు.

## చిన్నారి అశ్విని కంటి ఆపరేషన్‌కి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** రామభద్రపురం మండలం, మిర్తివలస గ్రామానికి చెందిన చిన్నారి అశ్వినికి పాఠశాలలో అనుకోని ఘటనలో కంటికి పెన్సిల్ గుచ్చుకుని ఒక కన్ను దెబ్బతినడం జరిగింది.. చిన్నారి కంటికి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా, గ్రామ పెద్దలు ఈ విషయాన్ని శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) దృష్టికి తీసుకు వెళ్లారు.. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బేబీనాయన చిన్నారి అశ్విని కంటి ఆపరేషన్ కోసం కొంత ఆర్థిక సహాయాన్ని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ, రామభద్రపురం మండలం టీడీపీ అధ్యక్షులు కరణం భాస్కరరావు, కోట శ్రీరామ్, మజ్జి లక్ష్మ నాయుడు ద్వారా అందించడం జరిగింది.

# నవోదయలో ప్రతిభ కనబరచిన మజ్జి అవిఘ్న



**మెరకముడిదాం మార్చి17 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు చదువుల్లో తీసిపోరని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రగతికి పట్టు కొమ్మలు అని నిరూపించింది మజ్జి. అవిఘ్న .ప్రభుత్వ పాఠశాలలో చదువి నవోదయ ఉత్తీర్ణత పరీక్షలో ఉత్తమ రాంకు సాధించిన మజ్జి. అవిఘ్న తండ్రి. మజ్జి హేమ సుందర్ మాస్టారు.. ఈయన బాదాం గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా, పనిచేస్తూ తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించారు. ఈ విద్యార్థిని నవోదయ ప్రవేశ పరీక్షలో అద్భుతమైన ప్రతిభ కనబరచి మంచి మార్కులతో ప్రతిష్టాత్మకమైన ర్యాంక్ సాధించింది. బాణాం ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ, ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచి, క్రమశిక్షణతో, పట్టుదలతో తన కుమార్తెను ప్రోత్సహించిన హేమ సుందర్ మాస్టారు ను పలువురు అభినందిస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న కొందరు ఉపాధ్యాయులు ఈ రోజులలో తమ పిల్లలను మంచి చదువులు చదివించాలని తాపత్రయంతో ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపి అందులో చదివించి మంచి ర్యాంకులు సాధించాలని తపన పడుతున్న ఈ రోజుల్లో హేమ సుందర మాస్టారు తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలల లో చేర్పించి ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల మిన్న అని చాటిచెప్పి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అవిఘ్న సాధించిన ఈ విజయం కేవలం వారి కుటుంబానికే కాదు, గ్రామానికి కూడా గౌరవాన్ని తీసుకొచ్చింది. ఈ విజయంతో ఇంకా చాలా మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు హేమ సుందర్ మాస్టారు ప్రేరణగా నిలిచారని మాస్టారుకు ప్రశంసలు అందుతున్నాయి. మజ్జి.అవిఘ్న భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించి, తన తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకు రావలసిందిగా గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వాటర్ ప్లాంట్ యాజమాన్యం, సిబ్బందికి అవగాహన కార్యక్రమం



**బొబ్బిలి, మార్చి 17 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా రోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో, విజయనగరం జిల్లా బొబ్బిలి లో టోకు మరియు చిల్లర వ్యాపారులకు విజయనగరం ఆహార భద్రత నియంత్రణాధి కారిణి ఈశ్వరి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఫ్ఎస్ఎస్ ఎఐ చట్టం, మరియు ఆహార పదార్థాల కల్తీ (రంగులు మరియు ఇతర ఆర్గానిక్ పదార్థాలు) ల గురించి వివరించారు. మరియు అయోడిన్ లోపిస్తే వచ్చే వ్యాధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహార భద్రత అధికారి పి.వెంకట రమణ మాట్లాడుతూ బెల్లం తయారీ లో కృత్రిమ రంగులు వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. అనంతరం వర్తక వ్యాపారులతో స్వచ్ఛందంగా కల్తీ పదార్థాలు అమ్మకం నిషేధిస్తామని ఆహార భద్రత నియంత్రణాధికారిణి ప్రతిజ్ఞ చేయించారు.

## ఎస్.కోట నియోజకవర్గం సమస్యల పరిష్కారంకై సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపు కోట మార్చి 17 (మేజర్ న్యూస్) :** నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మంగళవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. తన భర్త, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరామ్ ప్రసాద్ తో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన ఆమె, నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించడమే లక్ష్యంగా 'జల జీవన్ మిషన్' పథకం క్రింద ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆమె కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, మౌలిక వసతుల కల్పనకు నిధుల మంజూరులో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విన్నపాలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చి నట్లు ఎమ్మెల్యే తెలిపారు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.అని లలిత కుమారి చరవాణి ద్వారా విలేకర్ల కి తెలిపారు

## ఆస్తి పన్ను చెల్లింపులో వడ్డీ రాయితీ వినియోగించుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ అప్పలరాజు విజ్ఞప్తి



**విజయనగరం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగరంలో ఆస్తి పన్ను చెల్లింపునకు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏక మొత్తంలో పన్ను చెల్లించినవారికి 50 శాతం వడ్డీ రాయితీని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నగర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. వడ్డీ రాయితీపై విస్తృతంగా ప్రచారం చేయాలని రెవెన్యూ ఇన్ స్పెక్టర్లను, స్వర్ణ వార్డు సచివాలయాల కార్యదర్శులను ఆయన ఆదేశించారు. ఈనెల 31వ తేదీలోగా బకాయిగా ఉన్న పన్నును ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించినవారికి మాత్రమే 50 శాతం వడ్డీ రాయితీ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. ఇంటి పన్నులు, ఖాళీ స్థలలాల పన్నులు వెంటనే చెల్లించి వడ్డీ రాయితీ సౌకర్యాన్ని పొందాలని అప్పలరాజు కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలోను, సచివాలయాలలోనూ, ఆన్లైన్ ద్వారా కూడా పన్ను చెల్లించుకోవచ్చునని ఆయన చెప్పారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు కృషి: పట్టణ సిఐ నారాయణ రావు

**బొబ్బిలి, మార్చి 17: మేజర్ న్యూస్ :** విద్యార్థులు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వలన దుష్ప్రచారాల పై అవగాహన కలిగి ఉండాలని బొబ్బిలి పట్టణ సిఐ కె నారాయణరావు తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి లో ఉన్న ఏపి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. బొబ్బిలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. నారాయణరావు ఏపి రెసిడెన్షియల్ స్కూల్‌లో 200 మంది పైగా విద్యార్థులకు మత్తు పానీయాలు, గంజాయి వంటి మాదక ద్రవ్యాల హానికర ప్రభావాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఆరోగ్య సమస్యలు, చదువులో జోష్యం కోల్పోవడం, చట్టపరమైన శిక్షలు వంటి చెడు పరిణామాలను వివరించి, వీటిని నివారించే మార్గాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదక నిషేధ భావన పెరిగిందని స్కూల్ నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. అని బొబ్బిలి పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. నారాయణరావు, గారు తెలియపరచారు.



# పాపంవలసలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమం

## పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి





**సీతానగరం, మార్చి 17 (మేజర్ న్యూస్) :** మండలంలోని పాపంవలస గ్రామంలో నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను, క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి రైతుకూ అందాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా పెట్టుబడి తగ్గించుకుని, అధిక దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు. గ్రామాల్లో పర్యటించడం ద్వారా రైతుల సమస్యలను తెలుసుకొని, వాటిని త్వరగా పరిష్కరించే వీలుంటుందని అన్నారు. రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలోని పంట పొలాలను పరిశీలించి, సాగునీటి సౌకర్యాలు మరియు ఎరువుల లభ్యతపై వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపటి నుండి తోటపల్లిలో వసంత నవరాత్రి మహోత్సవాలు

### – ఈవో బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి – వసంత నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు

### – తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు.. ఈవో బండ్లమూడి శ్రీనివాస్





**గరుగుబిల్లి, మార్చి 17 (మేజర్ న్యూస్) :** తోటపల్లి శ్రీకోదండరామ స్వామి ఆలయంలో గురువారం నుంచి వసంత నవరాత్రి మహోత్స వాలు ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయ డం జరుగుతోందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడించారు. ఈమేరకు వసంత నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన వివరాలను ఈవో బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 19వ తేదీ గురువారం ఉదయం శ్రీరామ సుప్రభాత సేవ, ఆరాధన, మంగళా శాసనములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉదయం 8 గంట లకు విశ్వక్సేన పూజ,పుణ్యాహవా చనం, రుత్విక్ వరుణ, రక్షాబంధనం, మృత్యుంగ్రహణం, అంకురారో పణం, జపహోమతర్పణం,పుష్పాం జలి, తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

శ్రీరామలక్ష్మీ మంత్ర జపములు మరియు శ్రీమద్రా మాయణ పారాయములు తొమ్మిది రోజులపాటు నిర్వహించడం జరుగు తుందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ తెలిపారు. వసంత నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఈనెల 27వ తేదీన ఉదయం 9 గంటలకు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులు పురాణ పురుషోత్త ముడు వేదాంత వేద్యుడు, దేవాది దేవుడైన శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవమును ఆలయ అర్చకులచే ఘనంగా నిర్వహించనున్నామన్నారు. ఈమేరకు గురువారం నుంచి తొమ్మిది రోజులు పాటు నిర్వహించనున్న వసంత నవరాత్రి మహోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని దేవ స్థానం ఈవో బండ్లమూడి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# రైతును రాజులా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం

### – కురుపాం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి – పిట్టలమెట్టలో రైతన్నా.. మీకోసం కార్యక్రమం





**గరుగుబిల్లి, మార్చి 17 (మేజర్ న్యూస్) :** రైతును రాజులా నిలబెట్ట డమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అదే విధముగా రైతన్న క్షేమము సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేయడం జరుగు తోందని కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. మండలంలోని సంతోషపురం పంచాయతీ పరిధిలోని పిట్టల మెట్ట గ్రామంలో నిర్వహించిన రైతన్నా... మీ కోసం కార్య క్రమంలో కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితోపాటు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు, అరకు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఎం తేజోవతి, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర టీడీపీ నాయకులు మర్రాపు పురుషోత్తం నాయుడు,మరడాన తవిటి నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపు రెడ్డి సత్యనారాయణ(సత్తిబాబు) మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరడాన నారాయణస్వామి, కోట భరత్ కుమార్, ఎంపీటీసీ ప్రతినిధి యామల శ్రీనివాసరావు, మంత్రబుడ్డి జగ్గునాయుడు తది తరులు రైతు కుటుంబాలను సందర్శించి పంచ సూత్రాలు గురించి వివరించారు. అనంతరం ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడు తూ రైతన్న సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కూటమి ప్రభుత్వం "రైత న్నా మీకోసం" వంటి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎంపీపీ ఉరిటి రామారావు మాట్లాడుతూ ప్రభు త్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో రైతులు నూతన సాగు విధానాలను అవలంబించి వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చుకోవాలని సూచిం చారు. సాంప్రదాయ పంటలతో పాటు ఆధునిక సాగు పద్ధతులను అలవాటు చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. అరుకు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఎం తేజోవతి మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ. 6 వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ. 14 వేలును కలిపి మొత్తం రూ. 20 వేలును మూడు విడత లుగా రైతులకు అందించామని చెప్పారు. ప్రతి రైతును భాగస్వా మ్యం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా అన్నదాత సుఖీభవ మూడవ విడత ప్రయోజనాలను కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో సంతోషపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపి నాయుడు, నల్ల తిరుపతి నాయుడు,మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న, అగ్రికల్చర్ అసిస్టెంట్ గోవిందు ప్రవల్లిక పలువురు రైతులు పాల్గొన్నారు.

## కాశపేట గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం



**సీతానగరం మార్చి 17 (మేజర్ న్యూస్) :** మండలంలో కాశపేట గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ రైతు శిక్షణ కేంద్రం శారద మరియు ఏఓ సృజన పాల్గొన్నారు శారద మాట్లాడుతూ రైతులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ మరియు ప్రధాన మంత్రి మోదీ 2000 రూపాయలు మూడు విడతలు లో పెట్టు బడి సాయం ఇప్పటికే రైతులకు అందించారు. అలాగే రైతులు రాబోయే ఖరీఫ్ కాలంలో యూరియాకి బదులుగా నానో యూరియా అలవాటు చేసుకోవాలని సూచించారు . రైతులు నూతన వరి వంగడాలు అయిన ఎంటియు 1318 1262 రకాలు 50% రాయితీపై అందచేస్తున్నామని రైతులు పిఎండిఎస్ లో భాగంగా పచ్చి రొట్ట ఎరువులు నవధాన్యాలతో సాగు చేయాలని సూచించారు మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండలం లో రెండు డ్రోన్ లను సబ్సిడీ పై రెండు ప్రైవేట్ గా అందుబాటులో ఉన్నాయని రైతులు డ్రోన్ పిచికారి సులభం గా చేసుకోవచ్చు అని ఎకరాకు 400/- తీసుకుంటారని కావాల్సిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు ని సంప్రదించాలని సూచించారు రాబోయే ఖరీఫ్ లో రైతులు చిరు ధాన్యాలు సాగు చేయడం వలన అధిక ఆదాయం వస్తుందని రైతులు ఈ వాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎక్స్ జేడీపీటీసీ కొత్తవలస ఆనకట్ట చైర్మన్ ఎక్స్ సర్పంచ్ రైతులు పాల్గొన్నారు.

## రేపు తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాది వేడుకలు

### – ఈవో బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి

### – సుధాకుమార్ శర్మచే పంచాంగ శ్రవణం కార్యక్రమం

### – శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు : ఈవో శ్రీనివాస్



**గరుగుబిల్లి, మార్చి 17 (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయంలో గురు వారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని దేవస్థానం కార్య నిర్వాహన అధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడించారు. ఈమేరకు గురువారం ఉగాది పర్వదినము సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక ఉపన్యా సకులు, ప్రధమశ్రేణి తెలుగు పండితులు పొందూరు సుధా కుమార్ శర్మచే పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు పంచాంగ శ్రవణం కార్యక్రమం ప్రారంభ మవు తుందని ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈమేరకు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు సందర్భంగా నిర్వహిస్తున్న పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉగాది పచ్చడిని స్వీకరించాలని కోరారు.

## ఎల్.కోటగ్రామంలో పలు పూజా కార్యక్రమాలు



**లక్క వరపు కోట మార్చి 17 (మేజర్ న్యూస్)** మండలం లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ లో గల వీర భద్ర స్వామి ఆలయం లో అలాగే గ్రామ దేవత పట్టాలమ్మ తల్లి ఆలయం లో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను గ్రామస్థులు మంగళవారం నిర్వహించడం జరిగింది ప్రతి నెల వచ్చే మాస శివ రాత్రి సందర్బంగా వీర భద్ర స్వామి ఆలయం మహా శివునికి ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది అలాగే సంగం వీధిలో గల గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మ తల్లి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా జరిగిన అభిషేకం కుంకుమ పూజలు యొక్క ప్రాముఖ్యత వాటి వలన వచ్చే శుభ ఫలితాలను భక్తులకు శ్రీ హరి శర్మ వివరించారు. ఏ పూజ చేసినా భగవంతుని యందు నమ్మకం భక్తి కలిగిన హృదయం తో చేస్తే మన పూజలు ప్రార్ధనలు కచ్చితంగా భగవంతుడు చూస్తాడు వింటాడు అని. ఎన్ని నైవేద్యం గా పెట్టినా ఎన్ని చేసినా భగవంతుడు కేవలం కోరుకునేది కేవలం నిర్మల మనసు తో కూడిన భక్తి ని మాత్రమే చూస్తాడు అని అయన తెలిపారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల్ రామకృష్ణ




**రామభద్రపురం మార్చి 17 (మేజర్ న్యూస్) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని కొండగుంపాం గ్రామంలో 'రైతన్న మీకోసం' అవగాహన సదస్సును నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. కోటేశ్వరరావు రైతులకు విలువైన సూచనలు, సలహాలు అందించారు. రైతులు పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, ఆధునిక సాంకేతికతను జోడించి సాగు చేయాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే మార్గాలను వివరించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. విత్తనాల ఎంపిక నుండి పంట మార్కెటింగ్ వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి పి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, రైతులకు ఏ సమయంలోనైనా సాంకేతిక సహాయం అందించడానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామంలోని రైతులందరూ సమన్వయంతో ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ నిఖిల సాయి, విఆర్ ఓ సూర్యకుమారి, నాయకులు పతివాడ శంకరరావు, నడిపేన రాము, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని రామభద్రపురంగ్రామంలో 'రైతన్న మీకోసం' అవగాహన కార్యక్రమాలో . తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ మాట్లాడుతూ . మండల వ్యవసాయ అధికారి అమర. శివ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు విలువైన సూచనలు, సలహాలు అందించారు. రైతులు పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, ఆధునిక సాంకేతికతను జోడించి సాగు చేయాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే మార్గాలను వివరించారు.

క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. విత్తనాల ఎంపిక నుండి పంట మార్కెటింగ్ వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి అమరశివ మాట్లాడుతూ, రైతులకు ఏ సమయంలోనైనా సాంకేతిక సహాయం అందించడానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామంలోని రైతులందరూ సమన్వయంతో ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి వెల్లడి

- పిట్టలమెట్టలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోబాల సంబరం
- ఎంపీపీ రామారావు, అక్కేన మధు,పురుషోత్తంనాయుడు, తవిటినాయుడు, అంబటి రాంబాబు
- టిడిపి కన్వీనర్ మరడాన నారాయణస్వామి, ద్వారపురెడ్డి సత్తిబాబు







**గరుగుబిల్లి, మార్చి 17 (మేజర్ న్యూస్) :** పాడి రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేయ డం జరుగుతుందని... అదేవిధంగా పాడి పరిశ్రమతోనే ఆర్థిక పుష్టి అని కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. మండల పరిధిలోని పిట్టలమెట్ట గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మన్యం గోబాల సంబరం (లేగదూడల ప్రదర్శన) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పాల్గొని లేగదూడల ప్రదర్శనను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా ఇటువంటి కార్యక్రమాలను చేపట్ట డం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పశుసంవర్ధక శాఖ నుంచి లభించే ఆర్థిక వనరులను పెంపొందించు కునే విధంగా రైతు లకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. పశు వులకు ప్రభుత్వం రాయితీతో పశు బీమా పథకం అమలు చేయడం తోపాటు, పాడి రైతులకు సబ్సిడీపై పశువుల దాణా అందజేస్తున్నామని చెప్పారు. ప్రతి పాడి రైతు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లేగ దూడల పాడి రైతులకు బహుమతులు అందజేశారు. పశు బీమా నష్టపరిహారం చెక్కులను రైతులకు అందజేసి, సబ్సిడీ దాణాను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ఎం.తేజోవతి, ఎంపీపీ ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర టిడిపి నాయకులు పురుషో త్తంనాయుడు, మరడాన తవిటి నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు), మండల టిడిపి కన్వీనర్ మరడన నారాయణస్వామి, ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తి బాబు), ముదిలిబాబు విజయాంకుశం, కోట సుమన్, దాసరి రామారావు నాయుడు,ఎంపిటిసి ప్రతినిధి యామల శ్రీనివాసరావు, మంత్ర బుడ్డి జగ్గునాయుడు, తాడంగి రామారావు, రాగాల అప్పలకొండ, సింహాచలం, శంకర్రావు, పశుసం వర్ధక శాఖ ఏడి డాక్టర్ బి శ్రీనివాస రావు, డాక్టర్ ఎంవి జగదీష్, డాక్టర్ అలజంగి స్రవంతి, డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

### చిన అంకలం గ్రామం వైసిపి నాయకులతో

## మమేకమైన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

**సీతానగరం, మార్చి 17 (మేజర్ న్యూస్) :** మండలం, చిన అంకలం గ్రామ వైసిపి పార్టీ కేడర్ తో కాఫీ తాగుతూ వారితో మమేకమై పార్టీ బలోపేతంపై సమాలోచనలు చేస్తూ, గ్రామంలో పార్టీ స్థితిగతులను, గ్రామ పరిస్థితులను, కార్యకర్తల బాగోగులను తెలుసుకొని, వారికి తాను ఉంటాను అనే భరోసాను ఇస్తూ, పార్టీ అండగా నిలుస్తుంది అనే ధైర్యాన్ని ఇస్తూ కేడర్ ను ప్రోత్సహించిన పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు . మంగళవారం స్థానిక చినఅంకలం గ్రామం వైసీపీ శ్రేణులతో ఆయన ప్రత్యేక సమావేశమై ఇటీవల శతశాతం పార్టీ కమిటీలను పూర్తిచేసుకుని పార్టీ బలోపేతం లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ క్యాడర్ను అభినందిస్తూ వారిని మరింత ప్రోత్సహిస్తూ పార్టీ భవిష్యత్ కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేలా పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చే సంకల్పంతో ఆయన పార్టీ దిగువ శ్రేణి నాయకులను కలుపుకొని, వారందరినీ సమన్వయ పరచుకొని, పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలను గుర్తిస్తూ వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు తప్పకుండా పార్టీ ఇస్తుందనే భరోసాను కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు . నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని ఇప్పటికే కూటమి ప్రభుత్వ పాలన తేలిపోయిందని ప్రజలు వారిపై విశ్వాసం కోల్పోయారని గతంలో వైసిపి పాలనకు నేటి కూటమి పాలనకు పోల్చుకుంటూ చంద్రబాబు నాయుడు పాలనలో తామంతా నిండా మునిగిపోయామని, తీవ్రంగా నష్టపోయామని ప్రజలు అంతా భావిస్తూ వారిలో పశ్చాత్తాపం మొదలైందని, ప్రతి ఇంట నాటే వైసిపి పాలను గుర్తు చేసుకుంటూ మళ్లీ జగనన్న పాలన కావాలని మనసారా కోరుకుంటున్నారని, వచ్చే 2029 ఎన్నికల్లో వైసీపీ



గెలుపు ఖాయం కావున పార్టీ కేడర్ అందరూ కూడా సమన్వయంతో ముందుకు సాగాలని జగనన్న 2.0 ప్రభుత్వంలో ప్రతి కార్యకర్తకు అండగా నిలిచే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది కాబట్టి పార్టీ శ్రేణులు అందరూ కూడా ప్రజలకు దగ్గరగా పార్టీని మరింత చేరువ చేస్తూ ముందుకు సాగాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండల పార్టీ ఇంచార్జ్ అధ్యక్షులు బలగా శ్రీరాములు నాయుడు, జడ్పిటిసి సభ్యులు మామిడి బాబ్జీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్, పార్టీ కమిటీ పెద్దలు, వివిధ అనుబంధం విభాగాల సభ్యులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ లేకుండా గ్రామసభ ఎలా నిర్వహిస్తారు




**రామభద్రపురం, మార్చి 17 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో మంగళవారం పర్వంన్ లేకుండా గ్రామసభ ఎలా నిర్వహిస్తాడన సర్వం నడిమింటి లక్ష్మీ ప్రశ్నంచారు. మండలంలో త్వరలో జరగమన్న ఉపాధిహామీ పథకం ఆడిల్కు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. అయితే నిర్పంచ్ కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గ్రామసభనిర్వహించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై గ్రామసభ నిర్వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్. ఉపాధివాస పథకం అధికారప్రాజెక్టు డ్రాక్టర్..సాధించ. తగు.చర్యలు తీసుకోవాలని.లోనియడిల. పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్థానిక శ్రీజన్ పాఠశాలలో స్పోర్ట్స్ డే నిర్వహణ : పాఠశాల కరెస్పాండంట్ యు శ్రీనివాస్



**పార్వతీపురం, మార్చి 17 (మేజర్ న్యూస్) :** స్థానిక శ్రీజన్ పాఠశాలలో మంగళవారం ఘనంగా స్పోర్ట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీరావు అతిధి గా పట్టణ సర్కిల్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ డా.బి.వెంకట రావు డైరెక్టర్ మరియు డీన్ అయిన యు.శ్రీను హాజరయ్యారు.

కార్యక్రమముని ముందుగా శాంతి కపోతాలను ఎగురవేసి ప్రారంభించడం జరిగింది. ఆటలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిది మరియు అతిథులు ప్రశంశాపత్రాలను, బహుమతులను అందజేశారు. తదుపరి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ప్రదర్శించిన “మన్యం నృత్యం”, మార్చ్ పాస్ట్”, కరాటే, పిరమిడ్లు, కోలాటం, యోగా మొదలైనవి చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# హద్దులు మీరొద్దు.. బాధలు పడొద్దు!



**అరకులోయ, మార్చి 17, మేజర్‌న్యూస్:** పాత్రికేయులు హద్దులు మీరి ప్రవర్తించి ఆ తరువాత జరిగే పరిమాణాలతో బాధపడితే ప్రయోజనం లేదని ఏపీయూడబ్ల్యూజే అరకులోయ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆర్.రవి పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ సమావేశ మందిరంలో అరకులోయ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించింది. ఈ సందర్భంగా విలేకరులను ఉద్దేశించి ఆర్.రవి మాట్లాడుతూ పాత్రికేయులు హద్దులు మీరి ప్రవర్తిస్తుండడం పట్ల సమాజంలో విలేకరులకు గౌరవ,మర్యాదలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన పాత్రికేయులు గిరి దాటి ప్రవర్తిస్తుండడం వల్ల సమాచార సేకరణలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని ఆర్. రవి వాపోయారు. ఈసమావేశానికి అధ్యక్షత వహించిన ఏపీయూడబ్ల్యూజే అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్బీ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నైతిక విలువలు పాటించాల్సిన పాత్రికేయులు నియమ, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తుండడం సిగ్గుచేటన్నారు.ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండడం వల్ల సభ్య సమాజంలో విలేకరులు విలువలు కోల్పోయే పరిస్థితి ఆయన నొక్కి చెప్పారు.ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా పిలవబడే పత్రిక,మీడియా విలేకరులు క్రమశిక్షణతో మెలగి, సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన వారంతా దారి తప్పి ప్రవర్తిస్తుండడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సమాజంలో పాత్రికేయుల పాత్ర, విలువలు గురించి ప్రతి సమావేశంలో సమగ్రంగా, సమైఖ్యంగా వివరిస్తున్నప్పటికీ ప్రయోజనం ఉండడం లేదని ఆయన వాపోయారు. ఒకప్పటి మీడియాకి నేటి మీడియాకి చాలా వ్యత్యాసం ఉందని ఆయన వివరించారు. ప్రజలకి పాత్రికేయులపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలని ఆయన కోరారు.అక్కడక్కడ కొంతమంది విలేకరుల వలన పాత్రికేయ రంగానికి చెడ్డపేరు వస్తుందని,అటువంటివారు తక్షణమే తమ ప్రవర్తనను మార్చుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇకనుంచి అయిన ప్రతి విలేకరి సమస్యలను లోతుగా గుర్తించి వాటి పరిష్కారానికి క్రమశిక్షణతో తమ వంతుగా కృషి చేయాలని ఎల్.బి. వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయులు,ప్రెస్ క్లబ్ కార్యనిర్వాహకులు డేవిడ్ రాజు,అనిల్,కాపుగంటి. హరిబాబు,కొల్లా.రమేష్ బాబు,ఎస్.సోమేశ్వరరావు, దిడ్ల.రమేష్,కొండబాబు, సుంకరి.ఆనందరావు, కొండపల్లి.ఈశ్వరరావు, రమణ,భూపతినేని రాజు సభను ఉద్దేశించి మాట్లాడుతూ కొంతమంది విలేకరుల వ్యవహార శైలిని తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ప్రెస్ క్లబ్ సభ్యులు పైడిరాజు, కిషోర్ కుమార్, గంగు నాయుడు,జగదీష్,చంటి ( జగదీష్ ),మోహనరావు, ధనుంజయ్, లక్ష్మణ్, రాజు, రామ్ చందర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన క్రీడాకారులకు జననేత ఆర్థిక సాయం




**అరకులోయ, మార్చి 17, మేజర్‌న్యూస్:** గిరిజన క్రీడాకారులకు జనసేన పార్టీ నాయకుడు కొర్రా. మధుసూదనరావు మంగళవారం ఆర్థిక సాయం చేశారు.గిరిజన యువతను క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు తన వంతుగా జనసేన నేత ఆర్థిక సాయం అందించి అండదండగా ఉంటానని ప్రకటించారు.మండలంలోని సుంకరమెట్ట గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ను లాంచనంగా ప్రారంభించిన జనసేన నాయకుడు ఐదు వేల రూపాయలు క్రీడాకారులకు ఇస్తున్నట్టు ప్రకటించారు.ఈ వాలీబాల్ పోటీలో మొదట జరిగిన మ్యాచ్లో గెలుపొందిన టీంకు ప్రోత్సాహంగా వెయ్యి రూపాయలు బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా జనసేన నేత కొర్రా. మధుసూదనరావు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి,మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమైన వ్యక్తులుగా గుర్తింపబడుతారని ఆయన పేర్కొన్నారు.గిరిజన ప్రాంతంలో కొణిదెల.పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గల జనసేన పార్టీ పటిష్టతకు యువత సహకరించాలని మధుసూదనరావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గిరిజన ఉపాధ్యాయుడు బురిడి. ఆనంద్, సుంకరమెట్ట పంచాయతీ గిరిజన పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం



**- కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ షర్మిలరెడ్డి**

**అరకులోయ, మార్చి 17, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల రెడ్డి అన్నారు.మండలంలోని మాడగడ గిరిజన గ్రామాన్ని ఆమె మంగళవారం సందర్శించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా ఏజెన్సీలో పర్యటించిన ఆమె మాడగడ బహిరంగ సభలో ప్రసంగించారు.రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని ఆమె చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ ధ్వజమెత్తారు.నరేంద్ర మోడీ,నారా చంద్రబాబు నాయుడు పాలనలపై ఆమె మండిపడ్డారు.భవిష్యత్తుపై భయాందోళన చెందుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి నరేంద్ర మోడీకి వంగి వంగి దండాలు పెట్టి బతుకుతున్నాడని ఆమె విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు జీవనధారమైన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆమె ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లు ఈ పథకం సమర్థవంతంగా అమలైందని ఆమె తెలిపారు.అయితే కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చాక పథకాన్ని బ్రష్టు పట్టించారన్నారు.ఉపాధి హామీ ప్రకారం శ్రమజీవులకు 100 రోజులపాటు పని కల్పించాలని,పని అడిగిన 15 రోజుల్లో పని ఇవ్వాలని చేసిన పనికి వెంటనే వేతనాలు చెల్లించాలని, కానీ బీజేపీ ప్రభుత్వం ఉపాధికి ఊపిరి తీశారని వైఎస్.షర్మిలరెడ్డి ఆరోపించారు. అంతకుముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్.షర్మిలరెడ్డికు గిరిజన మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.గిరిజన మహిళతో కలిసి షర్మిలరెడ్డి సాంప్రదాయ బద్ధంగా దింసా నృత్యం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పాచిపెంట. శాంతకుమారి,అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శతక. బుల్లిబాబు,పార్టీ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి. గంగాధర స్వామి,గిరిజన కాంగ్రెస్ నాయకులు బాక. బాబురావు,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ కుటుంబానికి నిత్యవసర సరుకులు వితరణ



**డుంబ్రిగుడ, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని పిట్టగూడా గ్రామానికి చెందిన టి మహేష్ 2012 డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా సెలెక్ట్ అయ్యారు. 2021లో అనారోగ్యంతో ఆయన అకాల మరణం చెందారు. దీంతో వారి కుటుంబం రోడ్డున పడడంతో మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి 2012 డిఎస్సి ఉపాధ్యాయులు నిత్యవసర సరుకులు, బట్టలు, పుస్తకాలతో పాటు కొంత నగదును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా 2012 డిఎస్సి ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2012 డిఎస్సి ఉపాధ్యాయులు సిపిఎస్ ఉద్యోగి కావడంతో వారి కుటుంబానికి కారుణ్య నియామకం చేయకపోవడంతో వారి కుటుంబం రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి వారి కుటుంబన్నీ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2012 డిఎస్సి ఉపాధ్యాయులు టీ కోటేశ్వరరావు,భూలక్ష్మి, శ్రావణ్ కుమార్, దుక్కు, గేన్ను రాజ్ కుమార్ మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**డుంబ్రిగుడ, మార్చి 17, మేజర్‌న్యూస్:** విద్యుత్ షాకుకు గురై మృతి చెందిన కీల్లో బలరాం కుటుంబానికి ప్రభుత్వం రూ10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ చేశారు. మండలంలోని గుంట గన్నెల పంచాయతీ పిత్తగుడ గ్రామానికి చెందిన కీల్లో బలరాం సోమవారం మధ్యాహ్నం సుమారు నాలుగు గంటల సమయంలో సొంతంగా వేసుకున్న మిరియాలు తోటల్లో మిరియాలు తీస్తున్నా సమయంలో ప్రమాదవశాత్తు ఇనుప నిచ్చెన విద్యుత్ తీగపై తగలడం వల్ల అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు,ఒక్క కుమార్తె ఉన్నారన్నారు. ఇంట్లో ఉన్న పెద్దదిక్కు కోల్పోవడం వల్ల దిక్కుతోచని స్థితిలో ఉన్నారనీ,తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యుత్ ఘాతుకానికి మరణించిన కుటుంబానికి ఆదుకో వలన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దనేశ్వరవు.పరశురాం, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కాలనీలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్



**డుంబ్రిగుడ, మార్చి 17, మేజర్‌న్యూస్:** పోతంగి పంచాయతీ పనసపుట్టు మోడల్ కాలనీలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై సురేష్ ఆధ్వర్యాన కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని . నిర్వహించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ వజ్రప్రహార్లో భాగంగా ప్రతి ఇంటిని క్షుణంగా ఏపీఎస్పీ సిబ్బందితో తనిఖీలు చేశారు. రికార్డులు లేని మూడు బైకులను స్వాధీన పరుచుకోవడం జరిగిందని చెప్పారు. గంజాయి పండించడం, రవాణా వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు. పాత నేరస్తులు గంజాయి నేరాలకు పాల్పడితే అటువంటి వారిపై పీడీయాక్ట్లు అమలు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు అనంతరం గంజాయి, డ్రగ్స్, సారాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించి, డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు.

## "ఒకరు వద్దు - ముగ్గురు ముద్దు నినాదం" ఎంతో నష్టదాయకం

**- రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళా సంఘాల నేతలు**



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** "ఒకరు వద్దు - ముగ్గురు ముద్దు" అనే పిల్లలు కనడంపై ప్రభుత్వ నినాదం ఎంతో నష్టదాయకమని, అది అమలు జరిగితే జనాభా పెరిగి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తుందని మహిళా సంఘాల నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నినాదం ప్రగతిశీలమైనదేనా అంటూ మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పౌర గ్రంథాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో మహిళా నేతలు మాట్లాడుతూ యువతకు ఇప్పటికే ఉద్యోగాలు లేవని "ముగ్గురు పిల్లలు కనండి, రూ.25,000 ఇస్తాం" అని చెప్పి, ఆ పిల్లల్ని పోషించడానికి ఉద్యోగాలు, వృత్తి నైపుణ్యాలతో ఆదాయ వనరులు సమకూర్చలేక పోతున్న తరుణంలో ఈ పథకంతో జనాభా పెరుగుదలతో పాటు కొత్త యువతను ఉద్యోగ రహితులుగా, రుణాల్లో కూరుకుపోయే తరంగా చేయడమేనన్నారు. ఫలితంగా వారంతా పేదరికంలోకి నెట్టివేయబడి, చెడు వ్యసనాలకు బానిసలగా మారి వారి జీవితాలను దుర్భిక్షం చేసుకునే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వ విధానం ద్వారా సామాజిక పరివర్తన చేయాలనుకోవడం అసాధ్యం అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర జనాభా 5.37 కోట్లు దాటిందని దీంతో మెజారిటీ ప్రజలు ఉన్నత విద్య, కుటుంబ ఖర్చులు, జాబ్ ఇన్సెక్యూరిటీ లాంటి పలు సమస్యలను ఇప్పటికే ఎదుర్కొంటున్నారని తెలిపారు. పిల్లలను కనడం కోసం కేవలం నగదు ప్రోత్సాహకాలు ఇచ్చి మూల సమస్యలు పరిష్కరించకపోతే, ఇది తాత్కాలిక మందుగా మాత్రమే పనిచేస్తుందని అభిప్రాయపడ్డారు. డబ్బు ఇచ్చి మార్చడం సాధ్యం కాదని నేటికి పసి పిల్లలకు, వృద్ధుల సంరక్షణకు సరిపడ వనరులు లేవన్నారు. కొందరు ఇది "హిందూ జనాభా పెంచే పాలసీ" అని, మరికొందరు "దక్షిణ రాష్ట్రాలు డీలిమిటేషన్లో సీట్లు కోల్పోకుండా చేసే రాజకీయ తంత్రం" అని ఆరోపిస్తున్నారని గుర్తు చేశారు. జనాభా పెంచాలనుకుంటే ముందుగా ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలతో పాటు యువతకు అవసరమైన విద్య, ఉద్యోగ భద్రత, ఉపాధి, ఆరోగ్య భద్రత, వృత్తి నైపుణ్యాలు ఆర్థిక భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు పిల్లల పౌష్టికాహారం, డే కేర్ సెంటర్స్, మహిళల సాధికారత, వనరుల నిర్వహణ, తదితర వాటితో కలిపి సమగ్ర విధానం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ పథకం అమలు ద్వారా ఎదురయ్యే ఈ కష్టాలను ఎలా అధిగమించాలి అనే దాని మీద సమగ్ర జరిపి, మెజారిటీ ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వ నిర్ణయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహిళా సంఘాల ఐక్యవేదిక నేతలు పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎం లక్ష్మి, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఏ విమల, సి ఎం ఎస్ రాష్ట్ర నాయకురాలు లలిత, ఐద్వా నాయకులు మాధవి, సత్యవతి, పి ఓ డబ్ల్యు వెంకటలక్ష్మి, బాలనాగమ్మ, బేగం, పరమేశ్వరి, వనజాక్షి, వివిధ మహిళా సంఘాల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరదేశీమాంబ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా వైకాపా అధ్యక్షుడు

**మునగపాక, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పరదేశిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వైకాపా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ప్రసాద్ మిత్రమండలి వారి ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ చలివేంద్రాన్ని భక్తులకు పంపిణీ చేశారు, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశిబాబు, సర్పంచ్ దిమ్మల అప్పారావు, సరగడం గణేష్ మాస్టారు, వైసీపీ నాయకులు బీసెట్టి ఈశ్వరరావు, కర్రి జోగేష్,పెంటకోట శ్రీను,తదితరులు పాల్గొన్నారు



# బాణసంచా అక్రమ నిల్వపై గణబాబు ఆగ్రహం

**: బాధితులకు పరామర్శ**



**గోపాలపట్నం, మార్చ్ 17, మేజర్‌న్యూస్:** 89వ వార్డు ఆదర్శ నగర్‌లో సోమవారం రాత్రి జరిగిన భారీ పేలుడు ఘటనపై ప్రభుత్వ విప్ మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఆయన ప్రమాద స్థలాన్ని పరిశీలించి, బాధితులను పరామర్శించారు. ఘటన వివరాలు ప్రాథమిక సమాచారం ప్రకారం, జనావాసాల మధ్య ఒక భవనంలోని పై అంతస్తులో నిబంధనలకు విరుద్ధంగా బాణసంచాను అద్దెకు తీసుకున్న గదిలో నిల్వ ఉంచడం వలన ఈ ప్రమాదం సంభవించింది. పేలుడు ధాటికి సదరు భవనం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా, చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు కూడా నష్టం వాటిల్లింది. ఎమ్మెల్యే గణబాబు ముఖ్య వ్యాఖ్యలు అక్రమ నిల్వలపై కఠిన చర్యలు: గతంలో పోలీసులు నిల్వలను తొలగించినప్పటికీ, రహస్యంగా వేరొక చోట బాణసంచా దాచి ఉంచడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అప్రమత్తత సమాజంలో ఇలాంటి ప్రమాదకరమైన నిల్వల గురించి పొరుగువారు లేదా స్థానికులు వెంటనే పోలీసులకు లేదా అధికారులకు సమాచారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. సత్వర సహాయం ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని, ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు ప్రభుత్వం తరపున తగిన సహాయం అదేవిధంగా సత్వరం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలు నియోజకవర్గ వ్యాప్తంగా ఇలాంటి ప్రమాదకర నిల్వలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, జోనల్ కమిషనర్ హేమావతి , సి ఐ సన్యాసి నాయుడు, క్లూస్ టీమ్, ఇతర పోలీస్, ఫైర్ మరియు రెవెన్యూ సిబ్బంది, కార్పొరేటర్ దాడి రమేష్, బొడ్డేటి విజయ్, స్థానిక నాయకులు, అధికారులు మరియు వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంగీతం మానసిక ప్రశాంతతను అందిస్తుంది

**- విద్యార్థులే విశ్వవిద్యాలయానికి అంబాసిడర్లు - సహనం, క్రమశిక్షణతో విజయం సాధ్యమవుతుంది - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేందిర ప్రసాద్**



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 17, మేజర్‌న్యూస్:** సంగీతం మానసిక ప్రశాంతతను అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్ హరేందిర ప్రసాద్ అన్నారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏయూ సంగీత, నృత్య విభాగం ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని నిర్వహించిన శతాబ్ది కళా ఉత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సాధించే ప్రగతి, ప్రవర్తన విశ్వవిద్యాలయంపై ప్రభావం చూపుతుందన్నారు. వర్సిటీ విద్యార్థులు ఏయూకు అంబాసిడర్లుగా నిలవాలన్నారు. ప్రతీ వ్యక్తి జీవితంలో సంగీతం, నృత్యం అంతర్భాగం కావాలన్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఏయూ అభివృద్ధికి కృషి చేసిన వారిని గుర్తు చేసుకోవాలన్నారు. ఎందరో మహనీయుల కృషి ఫలితంగా నేడు ఏయూ ఇంతటి అభివృద్ధిని సాధిస్తోందన్నారు. ఏయూ మరో వెయ్యేళ్ళ తన సేవలు అందించడానికి అవసరమైన బలమైన పునాదులు మనం నేడు వేయాలన్నారు. విశిష్ట అతిథి శతాధిక వృద్ధులు, సంగీతకారులు పద్మశ్రీ అన్న వరపు రామస్వామి. మాట్లాడుతూ గురువులను, తల్లిదండ్రులను ఎన్నడూ మరువరాదన్నారు. నేడు తనకు జరిగిన సన్మానం సంగీతానికి జరిగిన సన్మానంగా తాను భావిస్తానన్నారు. తన ప్రగతికి కేవలం తన గురువే కారణమన్నారు. మానవ ఆరోగ్యానికి సంగీతం ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఇది తనకు మరువలేని సన్మానంగా నిలుస్తుందన్నారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన ఏయూ విద్యార్థులతో ప్రత్యేక ప్రదర్శనలు అందించే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయానికి శతాబ్ది శోభను సంతరిప చేస్తోందన్నారు. ఈ సందర్భంగా కళారంగంలో ఎంతో విశేష కృషి చేసిన వారిని సత్కరించుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. అనంతరం విశ్వవిద్యాలయం తరపున అన్నవరపు రామస్వామి గారిని సత్కరించి జ్ఞాపిక, సన్మాన పత్రం బహూకరించారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య సరస్వతీ విద్యార్థి, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీతలు ఏ.బి బాల కొండల రావు, మండ సుధారాణి తదితరులు ప్రసంగించారు. అనంతరం విశ్వవిద్యాలయం తరపున మండపాక శారద, హరిరామమూర్తి, జి. శారద సుబ్రహ్మణ్యం, వై. హనుమంత రావు, ఏ. బాల కొండల రావు, మండ సుధారాణిలను సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమంలో ఏయూ ప్రిన్సిపాల్స్, డీన్లు, ఆచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సంగీత, నృత్య విభాగం విద్యార్థుల శాస్త్రీయ నృత్యాలు, గానం అందరి మనసులను రంజింపచేసాయి.

# హెచ్‌పివి వ్యాక్సిన్‌తో సర్వైకల్ క్యాన్సర్ నివారణ సాధ్యం

**: డా. అనిత త్రిపాఠి**




**ఆరిలోవ, మార్చి 17, మేజర్‌న్యూస్:** సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించేందుకు హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గమని, ఈ వ్యాక్సిన్‌ను 9--14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు రెండు డోసులు, 15--45 సంవత్సరాల వయస్సు గల మహిళలకు మూడు డోసులుగా తీసుకోవాలని మెడికవర్ ఉమెన్ & చైల్డ్ హాస్పిటల్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డా. అనిత త్రిపాఠి అన్నారు. మహిళల ఆరోగ్యాన్ని రక్షించేందుకు హెచ్ పి వి వ్యాక్సిన్ డ్రైవ్ ఫిబ్రవరి 28న రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ప్రారంభమైందని,ఈ కార్యక్రమాన్ని భారత ప్రధాన మంత్రి , కేంద్ర ఆరోగ్య మంత్రి ప్రారంభించారన్నారు. 14 సంవత్సరాల బాలికలకు క్వాడ్రివాలెంట్ హెచ్ పి వి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించడం ఈ కార్యక్రమం లక్ష్యమని, దేశవ్యాప్తంగా 90 రోజుల్లో 1.15 కోట్ల వ్యాక్సిన్లు ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల ద్వారా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ కార్యక్రమం ప్రారంభమై 1645 కేంద్రాల్లో సుమారు 3.45 లక్షల వ్యాక్సిన్లు పంపిణీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) లైంగిక సంబంధాల ద్వారా వ్యాపించే వైరస్. ప్రజనన వయస్సులో ఉన్న వారిలో 80 శాతం కంటే ఎక్కువ మందికి జీవితంలో ఏదో ఒక సమయంలో ఈ వైరస్ సోకే అవకాశం ఉంటుందని చాలా సందర్భాల్లో ఇది స్వయంగా తగ్గిపోతుందని కానీ కొన్ని రకాల వైరస్‌లు కణాలను ప్రీ-క్యాన్సర్ దశకు మార్చి తరువాత సర్వైకల్ క్యాన్సర్‌కు దారి తీస్తుందని తెలిపారు.

## మంగమారిపేటలో రిసార్ట్ లను తొలగించాలి

**- అధికారులకు ఫిర్యాదు చేసిన స్థానికులు**



**భీమిలి, మార్చి 17, మేజర్‌న్యూస్:** భీమిలి ప్రాంతంలో ఉన్నటువంటి మంగామారిపేట రిసార్ట్ లో మార్చి 15వ తేదీ రాత్రి స్థానికులను కొంతమంది యువకులు మద్యం మత్తులో కొట్టిన ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. విశాఖపట్నం రామాటాకీస్ ప్రాంతానికి చెందినటువంటి కొంతమంది యువకులు వీకెండ్ పేరుతో మంగమారిపేట లో ఉన్నటువంటి ఓ రిసార్ట్ లో పార్టీ చేసుకున్నారు. విచ్చలవిడిగా మద్యం సేవించి, పెద్దపెద్ద సౌండ్లు పెడుతూ స్థానికులకు ఇబ్బంది కలిగిస్తున్నారని ప్రశ్నించిన కొంతమంది స్థానికులపై అసభ్యకర పదజాలాన్ని వాడుతూ, కొంతమంది స్థానికులను కొట్టడం కూడా జరిగిందని, ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తున్న ఈ రిసార్ట్ ను తొలగించాలని స్థానికులు మంగళవారం జీవీఎంసీ అధికారులకు, స్థానిక పోలీసులకు,స్థానిక తహసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. మంగమారిపేట గ్రామంలో రామాద్రి నుండి నరసింహ నగర్ జంక్షన్ వరకు ఉన్న గెస్ట్ హౌస్ లను, రిసార్ట్ లను తొలగించాలని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. మంగమారిపేట గ్రామానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, కావున మా ప్రాంతంలో ఉన్న ఈ రిసార్ట్ లను,గెస్ట్ హౌస్ లను సీజ్ చేయాలని అధికారులను వేడుకున్నారు. ఈ ఘటనపై పదిమంది యువకులపై కేసు నమోదు చేసినట్లు భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమలరావు తెలిపారు. భీమిలి ప్రాంతంలో ఉన్నటువంటి గెస్ట్ హౌస్లలో, రిసార్ట్ లలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా ఉపేక్షించేది లేదని సిఐ హెచ్చరించారు. అటువంటి గెస్ట్ హౌస్, రిసార్ట్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇప్పటికే చాలాసార్లు భీమిలి ప్రాంతంలో ఉన్నటువంటి హోటల్స్, గెస్ట్ హౌస్, రిసార్ట్ లకు హెచ్చరికలు జారీ చేశామని, మరొకసారి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, అటువంటి నిర్వహణపై తగు చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యేలు కొణతాల బండారు



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 17, మేజర్‌న్యూస్:** ముస్లిముల పవిత్ర రంజాన్ మాసం శుభ సందర్భంగా అనకాపల్లి గవరపాలెం కర్రి వారి కళ్యాణ్ మండపంలో మంగళవారం ప్రభుత్వం ఏర్పాటుచేసిన రంజాన్ వేడుకల్లో భాగంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , మాడుగుల నియోజవర్గ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ల సురేంద్ర పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ ముస్లిం సోదరులు కి రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదనీ అన్నారు.ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు అందరూ చదువులో రాణించాలని, తద్వారా ఆర్థికంగా బలపడతారని సూచించారు. అలాగే పిల్లలకి ఉర్దూ స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ ఒకటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిపారు చేశామని, అలాగే ఎంపీ రాష్ట్ర నిధులతో జిల్లా హెడ్ క్వార్టర్ గా తాళికాన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు..

# ఆస్తి పన్ను చెల్లించి 50 శాతం వడ్డీ పై రాయితీని పొందండి

**- ఈ సదవకాశాన్ని ఆస్తిపన్నుదారులు మార్చి 31 లోగా వినియోగించుకోండి - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులకు/ ఆస్తిపన్ను చెల్లింపుదారులకు ముఖ్య విజ్ఞప్తి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్తిపన్ను చెల్లింపు పై 50 శాతం వడ్డీ మాఫీ చేస్తూ జి.ఓ.యం.యస్. నెం. 58 ఎం.ఏ. ఉ యు.డి. డిపార్టుమెంటు, ఈ నెల 16న ఉత్తర్వులు జారీ చేసిందని,ఈ సదవకాశాన్ని ఆస్తిపన్నుదారులు మార్చి 31 లోగా వినియోగించుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి, జి.వి.యం.సి. కి చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అనగా 2025-26 సంవత్సరంనకు చెల్లించవలసిన పన్నులు ఈ నెల 31లోగా ఏక మొత్తముగా ఒకే సారి చెల్లించిన యెడల వాటిపై విధించబడిన వడ్డీనందు 50 శాతం మినహాయింపును పొందవచ్చునన్నారు. కావున, విశాఖ నగర పరిధిలోని గృహ యజమానులు/ ఆస్తిపన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశం వినియోగించుకొని జి.వి.యం.సి.కి చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు వెంటనే చెల్లించి, 50 శాతం వడ్డీ రాయితీని పొందవలసినదిగా కోరడమైనదని జీవీఎంసీ కమిషనర్ తెలియజేశారు. ఈ సదావకాశం ఈ నెలాఖరు లోగా మాత్రమేనని తెలియజేశారు. నగర ప్రజలు సౌకర్యార్థం, ప్రతీ వార్డు సచివాలయ పరిధిలోని ప్రతీ గృహ ఇంటి యజమానిని వారి గృహము వద్దనే వార్డు సచివాలయ కార్యదర్శి వచ్చినప్పుడు / సంప్రదించినప్పుడు వారి యొక్క ఆస్తిపన్ను బకాయిలను డెబిట్ / క్రెడిట్ కార్డ్ లేదా యు.పి.ఐ. ద్వారా గాని చెల్లింపులు జరుపవచ్చునన్నారు. మరియు ఈ దిగువ బ్యాంకులు మరియు జి.వి.యం.సి ప్రధాన కార్యాలయం అలాగే అన్ని జోనల్ కార్యాలయాల్లో సౌకర్యం కేంద్రముల వద్ద ఆస్తిపన్ను చెల్లింపుదారులు తమ పన్ను బకాయిలను పని వేళల్లో చెల్లించవచ్చునని తెలిపారు. ఐడిబిఐ-సిరిపురం బ్యాంక్ బ్రాంచ్ ఐ.సి.ఐ.సి.ఐ.-ద్వారకానగర్ బ్రాంచ్ పంజాబ్ నేషనల్ బ్యాంకు-మధురవాడ బ్రాంచ్ యాక్సిస్ బ్యాంకు-రామ్ నగర్ బ్రాంచ్ పనివేళలో అలాగే జి.వి.యంసి. ప్రధాన కార్యాలయము,అన్ని జోనల్ కార్యాలయములలో గల సౌకర్యం కేంద్రములు. ఆదివారం ,సాధారణ సెలవు దినములలో కూడా ఉదయం గం.8.00 లనుండి సాయంత్రం గం.8.00 ల వరకు వరకు పనిచేయబడునన్నారు. కావున నగరములోని గృహ / ఇంటి యజమానులు జి.వి.యం.సి.కి చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్ను చెల్లింపు దారులు ఈ సదావకాశమును వినియోగించుకొని ఈ నెల 31 లోగా చెల్లించి వడ్డీ రాయితీని పొంది నగర అభివృద్ధిలో కార్పొరేషన్ కు చేయూతనందించ వలసినదిగా జీవీఎంసీ కమిషనర్ తెలియజేశారు.

# అట్టహాసంగా గంటా దంపతుల పెళ్లి సందడి



**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు - శారదల 40 వ పెళ్లి రోజు ఆనందోత్సాహాల మధ్య భోగాపురం సన్ రే రిసార్ట్స్ లో మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు రాష్ట్రాల నుంచి అనేకమంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నాలుగు దశాబ్దాల ప్రేమకు ప్రతీకగా వీరి 40 వ పెళ్లి రోజును కుమారుడు రవితేజ, కోడలు శరణి.. కుమార్తె పూజిత, అల్లుడు ప్రశాంత్ లు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా వివాహ క్రతువును దగ్గరుండి నడిపించారు. 40 ఏళ్ల క్రితం ఇదేరోజున గంటా శ్రీనివాసరావు, శారదలు ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. సోమవారం పసుపు దంచడంతో పెళ్లి సందడి మొదలు కాగా, బంధువులు, స్నేహితుల నడుమ.. ప్రముఖ సినీ గాయకుడు ధనుంజయ్ నేతృత్వంలో సంగీత్.. తర్వాత మెహందీ జరిగింది. మంగళవారం హిందూ సంప్రదాయం ప్రకారం వివాహ మహోత్సవాన్ని జరిపించారు. ఉదయం 11.11 గంటల ముహూర్తానికి తాళి కట్టిన అనంతరం దండలను మార్చుకున్నారు. గంటా వియ్యంకులైన మున్సిపల్ మంత్రి పి. నారాయణ, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులుతో పాటు డిప్యూటీ స్పీకర్ కె.రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, సుజనా చౌదరి, ప్రత్తిపాటి పుల్లారావు, కొండ్రు మురళీ మోహన్, విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ మాధవ్, పాతూరి నాగభూషణం, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, ఉడా మాజీ చైర్మన్ ఎస్.ఎ. రెహ్మాన్, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, సినీ నటులు శ్రీకాంత్, అశోక్ కుమార్, ప్రకృతి అధినేత అంజిబాబు తదితరులు హాజరయ్యారు.

# పెందుర్తిలో గంజాయి స్మగ్లింగ్ పై ఉక్కుపాదం

**- రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు**

**- రెండు కేజీల గంజాయి స్వాధీనం,యువకుడు అరెస్ట్**



**పెందుర్తి, మార్చి 17, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకుంటూ పోలీసులు విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించారు. ప్రక్క సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు దొగ్గవానిపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో దాడి చేపట్టి ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాలతో ఎస్సై ఎన్.వి. భాస్కరరావు తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి యత్నించగా, వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వ్యక్తి ఆకేష్ వెంకటేష్ (20), బెంగళూరు నివాసి అని పోలీసులు గుర్తించారు. విచారణలో అతను అరకు ప్రాంతం నుంచి గంజాయి కొనుగోలు చేసి బెంగళూరులో విక్రయించేందుకు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. 2 కిలోల గంజాయి మధ్యవర్తుల సమక్షంలో అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా రెండు ప్యాకెట్లలో సుమారు 2 కిలోల గంజాయి లభించింది. అదేవిధంగా ఒక మొబైల్ ఫోన్, గంజాయి రవాణాకు ఉపయోగించిన నీలం రంగు బ్యాగ్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి చేశారు గంజాయి రవాణా, నిల్వ లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారాన్ని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.

# మల్కాపురంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**- క్షుణ్ణంగా పోలీసుల తనిఖీలు - అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం**

**మల్కాపురం, మార్చి 17, మేజర్‌న్యూస్:** నగరంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా మల్కాపురం పోలీసులు విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. నగర పోలీస్ కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఆదేశాల తో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసు సిబ్బంది మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి ఇంటిని నిశితంగా పరిశీలించి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా వేసారు. అలాగే వాహనాలను ఆపి పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సరైన ధృవపత్రాలు లేని 6 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పద కదలికలపై కఠిన చర్యలు పోలీసులు అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ప్రశ్నించి వారి వివరాలను నమోదు చేశారు. నేరాలకు పాల్పడే అవకాశమున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు పోలీసుల హెచ్చరిక వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా అన్ని ధృవపత్రాలను వెంట ఉంచుకోవాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. శాంతి భద్రతలే లక్ష్యం ఇలాంటి ఆపరేషన్లు తరచుగా నిర్వహిస్తూ నేరాలను అరికట్టడమే లక్ష్యమని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద సమాచారాన్ని వెంటనే తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.





# భీమిలి లో గ్యాస్ కష్టాలు..!!

**- భీమిలి లో పండగ ఫుల్.. గ్యాస్ నిల్.. - గ్యాస్ లేక భీమిలి లో పండగ కష్టాలు - కాలీ సిలెండర్ లతో కిలోమీటర్లు బారులు తీరిన భీమిలి వాసులు - కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

**భీమిలి, మార్చి 17, మేజర్‌న్యూస్:** భీమిలి లో జరుగుతున్నటువంటి శ్రీ నూకాలమ్మ అమ్మవారి మహోత్సవం ను భారీ ఎత్తుగా జరుపుకుంటున్న స్థానిక ప్రజలకు ఇంట్లో గ్యాస్ లేక పండగ కల తప్పింది. ఇంట్లో గ్యాస్ లేకపోవడంతో పండగ జరుపుకోవాలని ఉత్సాహం లేకుండా పోయింది. మరొకవైపు భీమిలి ప్రాంతంలో ఎంతో విశిష్టత కలిగినటువంటి శ్రీ నూకాలమ్మ అమ్మవారి మహోత్సవం ను భారీ ఎత్తున ప్రజలు నిర్వహించుకుంటారని తెలిసినప్పటికీ కూటమి ప్రభుత్వం కనీస ముందస్తు చర్యలు తీసుకోలేదని స్థానికులు వాపోతున్నారు. గత కొద్ది రోజులుగా గ్యాస్ బుక్ చేసుకుంటే ఓటిపి రావడం లేదని, ఆన్లైన్లో కస్టమర్ కేర్ కి ఫిర్యాదు చేద్దామంటే లైన్ కలవడం లేదని, ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో గ్యాస్ ఏజెన్సీల చుట్టూ భీమిలి ప్రజలు తిరిగే పరిస్థితి నెలకొంది. మంగళవారం నుండి శ్రీ నూకాలమ్మ అమ్మవారి మహోత్సవం ప్రారంభం అయినప్పటికీ ఇంట్లో గ్యాస్ లేకపోవటం వలన చాలా కుటుంబాలలో పండగ వాతావరణం వెల వెల బోయింది. మంగళవారం భీమిలి ప్రజలంతా పండగ జరుపుకోకుండా, గ్యాస్ ఏజెన్సీ చుట్టూ కాళీ సిలిండర్లతో కిలోమీటర్లు మేర బారులు తీరారు. సామాన్యులకి ఇవ్వడానికి గ్యాస్ నిల్వలు



లేవని చెబుతున్నారని, అదే బయట బ్లాక్ లో అయితే విచ్చలవిడిగా గ్యాస్ దొరుకుతుందని స్థానిక ప్రజానీకం గ్యాస్ ఏజెన్సీ లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా పోలీసుల బందోబస్తు మధ్య భీమిలి లో గ్యాస్ సిలిండర్ లు విడిపించుకునే పరిస్థితి నెలకొంది. భీమిలి లో గ్యాస్ కొరతతో తీవ్ర ఇబ్బంది పడే పరిస్థితి నెలకొన్నప్పటికీ, అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీలు అధికారులకు, రాజకీయ నాయకులకు, బడా బాబులకు కావలసిన దానికన్నా ఎక్కువ సిలిండర్ లు విచ్చలవిడిగా ఇస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ కనీసం పండగ సజావుగా జరుపుకునేందుకైనా భీమిలి లో గ్యాస్ కొడితే లేకుండా చేయాలని స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావును, సంబంధిత అధికారులను భీమిలి ప్రజలు వేడుకుంటున్నారు.

# ఆకస్మిక టికెట్ తనిఖీల డ్రైవ్..

**- టికెట్ కలెక్టర్లు విస్తృత తనిఖీలు - 312 మంది టికెట్ లేని ప్రయాణికులు గుర్తింపు - రూ.2.42 లక్షల జరిమానా విధింపు**

**విశాఖ సిటీ, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం రోడ్ వరకు ప్రయాణిస్తున్న నాగోన్ ఎక్స్ ప్రెస్ రైలు నెం.. 15629లో నిర్వహించిన ఆకస్మిక టికెట్ తనిఖీ డ్రైవ్‌లో వాల్టేర్ డివిజన్ టికెట్ తనిఖీ సిబ్బంది విశేష విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్‌లో ప్రత్యేకంగా ఒక నిమిషం ఆపివేసి, సిబ్బంది సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో టికెట్ లేకుండా లేదా అనియమితంగా ప్రయాణిస్తున్న 312 మంది ప్రయాణికులను గుర్తించి, మొత్తం ?2,42,000/- జరిమానా వసూలు చేశారు. మొత్తం రెండు గంటల వ్యవధిలోనే ఈ ఆపరేషన్‌ను సమర్థవంతంగా పూర్తి చేయడం సిబ్బంది కృషి,



అప్రమత్తతకు నిదర్శనంగా నిలిచింది. ప్రయాణికుల రద్దీ నియంత్రణతో పాటు టికెట్ లేకుండా ప్రయాణాన్ని అరికట్టడంలో ఈ చర్యలు కీలక పాత్ర పోషించాయి. ఈ సందర్భంగా టికెట్ తనిఖీ బృందం చురుకుదనం, నిబద్ధతను వాల్టేర్ డివిజన్ అధికారులు సిబ్బంది ను అభినందించారు.

# వెల్లంకి నేషనల్ హైవే అండర్ పాత్ పనులు పూర్తి

**ఆనందపురం, మార్చ్ 17, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం, ఆనందపురం మండలం వెల్లంకి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఎదురవుతున్న ప్రమాదాలకు ఎట్టకేలకు చెక్ పడింది. స్థానిక ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అండర్ పాత్ పనులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక చొరవతో వేగవంతమై, విజయవంతంగా పూర్తయ్యాయి. గంటా శ్రీనివాస రావు ఆదేశాల మేరకు గత నెలలో తెలుగుదేశం పార్టీ నియోజవకర్గం నాయకులు చిక్కాల విజయబాబు సమక్షం లో పరిశీలించగా సమస్య పరిష్కారం చేయాలని స్థానిక నాయకులకు, అధికారులకు సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ అండర్ పాత్ పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల వెల్లంకి గ్రామ ప్రజలు హైవే దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ప్రజల భద్రత దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వారి పర్యవేక్షణలో పనులు పూర్తయి, నేడు ఈ అండర్ పాత్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఇది హైవే రోడ్డు దాటాలి అంటే చాలా ప్రమాదాలు చోటు చేసుకొనే అవకాశం ఉండేది ,ఉగాది సందర్భముగా సాధు మఠం మరియు శ్రీ పైడితలమ్మ తీర్థం పండుగ ఉండడం వలన కొన్ని వేల మంది ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ అండర్ పాత్ పనులు పూర్తి చేశారు.అలానే గ్రామానికి సంబంధం ఉన్న స్మశానం మరియు రైతుల భూములు వెళ్ళడానికి మరియు తగరపువలస వైపు వెళ్ళాలన్న ఈ అండర్ పాత్ చాలా ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా ఆనందపురం మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాకర వెంకట రమణ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా గంటా శ్రీనివాస్ రావు మరియు విజయ బాబు తీసుకున్న నిర్ణయం వల్ల నేడు వెల్లంకి గ్రామస్తులకు పెద్ద ఊరట లభించింది. హైవే దాటే క్రమంలో జరిగే ప్రమాదాలకు ఈ అండర్ పాత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభించిందిఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణ రావు తాటిచెట్టి శ్రీను, తాటిశెట్టి చిన్నారావు ,సామాజికవేత్త కాకర సురేష్ కుమార్, స్థానిక టిడిపి నాయకులు మరియు గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.



# గంజాయి స్వాధీనం



**పెందుర్తి, మార్చి 17, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నదనే నమ్మదగిన సమాచారం మేరకు, పెందుర్తి ఇన్స్పెక్టర్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ గారి సూచనలతో, పెందుర్తి పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ ఎన్.వి. భాస్కర రావు గారు తమ సిబ్బందితో కలిసి విశాఖపట్నం సిటీ, పెందుర్తి పరిధిలోని దొగ్గవానిపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక అనుమానితుడు కనిపించగా, పోలీసులు కనిపించగానే అతను పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వ్యక్తి పేరు ఆకేష్ వెంకటేష్ (20 సంవత్సరాలు), బెంగళూరు నివాసి అని తెలిసింది. విచారణలో అతను అరకు ప్రాంతం నుండి గంజాయి కొనుగోలు చేసి, బెంగళూరుకు తీసుకెళ్లి అమ్మాలని యోచించినట్లు ఒప్పుకున్నాడు. మధ్యవర్తుల సమక్షంలో అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను పరిశీలించగా, అందులో రెండు ప్యాకెట్లలో గంజాయి ఉన్నట్లు గుర్తించేరు. సుమారు 2 కిలోలు గంజాయి ఉన్నట్లు గుర్తించేరు. వాటితో పాటు అతని నుండి మొబైల్ ఫోన్ మరియు గంజాయి రవాణాకు ఉపయోగించిన నీలం రంగు బ్యాగ్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుడిని అదుపులోకి తీసుకొని, చట్టపరమైన చర్యలు చేపట్టేరు. ఈ సందర్బంగా పోలీస్ శాఖ వారు గంజాయి రవాణా, కలిగి ఉండడం లేదా వినియోగం గురించి ఎవరికైనా సమాచారం తెలిసిన యెడల పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేసినారు. సమాచారాన్ని అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము అని తెలిపినారు.

# గాజువాకలో మున్సిపల్ మంత్రి నారాయణ పర్యటన

**– గాజువాక గార్బేజ్ సమస్యకు పరిష్కారం చేపడతామన్న మంత్రి నారాయణ – మంత్రికి గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ అభివృద్ధికి చేపడుతున్న వివరాలను తెలిపిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ – గాజువాకలో 4.75 ఎకరాల్లో అన్ని సదుపాయాలతో అల్లూరి సీతారామరాజు పార్కును ప్రారంభించిన మంత్రి**

**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** గాజువాక గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ సమస్యకు పరిష్కార మార్గం చేపడతామని, పరిసరాల నివాసితులు ఆందోళన చెందనవసరం లేదని, అలాగే ప్రజల ఆహ్లాదం కోసం గాజువాక హెచ్బి కాలనీలో 4.75 ఎకరాల్లో ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామ రాజు పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, టిడిపి ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, పలువురు కార్పొరేటర్లు, అధికారులు తో కలిసి గాజువాక జోన్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను పరిశీలించిన అనంతరం గాజువాక 76వ వార్డు హెచ్.బి. కాలనీలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు గాజువాకలో గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో వెదజల్లుతున్న దుర్వాసన వలన ఇక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టి కి తీసుకువచ్చి పరిష్కార మార్గం చూపాలన్నారన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి స్పందిస్తూ డంపింగ్ యార్డ్ అవసరం లేకుండా ఎప్పటి చెత్త అప్పుడే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు తరలించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆధునీకరణకు ప్రణాళిక యుతంగా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కు సూచించామని తెలిపారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇక్కడ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్థానికులతో మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం 76వ వార్డు హెచ్ బి కాలనీ వద్ద అన్ని అంగులతో నిర్మించిన అల్లూరి సీతారామరాజు పార్కును ప్రారంభించి,అందులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేశారు . పార్క్ అంతటా అందరితో కలియతిరిగి అన్ని సదుపాయాలు వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పేరు మీద 4.75 ఎకరాలలో సుమారు రూ. 10 కోట్ల వ్యయంతో ఎంతో సుందరంగా అన్ని సదుపాయాలతో తీర్చిదిద్దిన పార్కును నేడు ప్రారంభించామని తెలిపారు. ఈ పార్కులో గ్యాలరీ తో కూడిన అంఫీ థియేటర్, స్కేటింగ్ రింగ్, క్రికెట్ నెట్, క్యాఫిటేరియా, మరుగుదొడ్లు, పార్కు డ్రైనేజీ వ్యవస్థ, సెక్యూరిటీ క్యాబిన్, అల్లూరి సీతారామరాజు విగ్రహంతో నీటి ఫౌంటెన్, ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం, పార్కు చుట్టూ వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆట పరికరాలు, పచ్చదనం, ఫ్లోరింగ్ , ఆధునికరమైన అన్ని హంగులతో కూడిన జిమ్ పరికరాలు, కాంపౌండ్ వాల్ మొదలైన సౌకర్యాలతో అద్భుతంగా పార్కును నిర్మించారని మంత్రి తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని, గత ప్రభుత్వం మున్సిపల్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ప్రజలు చెల్లించిన పన్నులను ఇతర అవసరాలకు మళ్ళించిందని, ఇంకా 1700 కోట్ల రూపాయలు మున్సిపాలిటీలకు రావలసి ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీల నిధులు అక్కడే ఖర్చు చేసేలా గ్రీన్ ఛానల్ తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు 14 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచామని, రాబోయే రెండేళ్లలో మున్సిపాలిటీలలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. అంతేకాకుండా 5000 కోట్లతో పలు నగరాలలో పక్కా డ్రైన్లను నిర్మించామని, 2026- 27 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం నుండి వచ్చే మరో నాలుగు వేల కోట్లతో తాగునీరు, కాలువలు, రోడ్లు ,విద్యుత్తు ఏర్పాటు చేస్తామని, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు పై రైట్స్ సంస్థతో కేంద్రం సర్వే చేయిస్తుందని, నివేదిక వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ప్రాజెక్టును చేపడతామని మంత్రి తెలిపారు.కైలాసగిరి తరహాలో గాజువాక ప్రాంతంలో దయాళ్ నగర్ కొండ అభివృద్ధికి చేపడతామని,సమతా నగర్లో కళా ప్రాగణం అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ గాజువాక అభివృద్ధికి అవసరమయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్న రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కి ధన్యవాదాలు తెలియజేస్తూ, 5 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ .10 కోట్ల వ్యయంతో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పార్కును 76వ వార్డులో ఏర్పాటు చేసి ప్రారంభించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ముఖ్యంగా 20 నెలల్లో గాజువాక ప్రాంత అభివృద్ధికి 250 కోట్లు ఖర్చు పెట్టామని, గత ప్రభుత్వంలో 5 సంవత్సరాలలో కేవలం 90 కోట్ల మాత్రమే ఖర్చు పెట్టిందని శాసనసభ్యులు తెలిపారు. చాలాకాలంగా ఇక్కడ ప్రజలు డంపింగ్ యార్డ్ తరలించాలని దాని వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారని, డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసి ప్రజల అందరి మన్ననలు పొందగలుగుతామని శాసనసభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రంలో మోదీ ప్రభుత్వం సహకారముతో ఎంతో అభివృద్ధి చేయగలుగుతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలలలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని , కొంత సమయము ఇస్తే ఈ ప్రాంతానికి ఎంతో విలువ వచ్చే విధంగా రోడ్లు, కాలువలు లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ వచ్చినప్పటినుండి ప్రతి అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన మంజూరు చేస్తున్నారని తెలిపారు. అనంతరం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



మాట్లాడుతూ గాజువాక ప్రాంతం అభివృద్ధికి జీవీఎంసీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని, గాజువాక ప్రాంతంలో ఎప్పటినుంచో సమస్యగా ఉన్న గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు, అన్ని అంగులతో, సదుపాయాలతో, మౌలిక వసతులతో అందరినీ ఆకట్టుకునేలా గాజువాక హెచ్.బి.కాలనీలో అందమైన అల్లూరి సీతారామరాజు థీమ్ పార్క్ ను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ రెండు మూడు నెలల్లో గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ సమస్యకు పరిష్కార మార్గం చూపి ఆధునికరంతో అభివృద్ధి చేయమని, రోడ్లు, డ్రైయిన్లు, స్ట్రీట్ లైట్లు, అభివృద్ధి పరచాలని, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ మంత్రివర్యులు ఆదేశించారన్నారు. ఒక ప్రత్యేకమైన ప్రణాళికతో జోనల్ స్థాయిలో ప్రణాళికలను రూపొందించి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు జీవీఎంసీ యంత్రాంగం సిద్ధంగా ఉందని కమిషన తెలిపారు. అనంతరం వీఎంఆర్డిఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఎమ్మార్డీఏ హాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, స్పోర్ట్స్ విలేజ్, పెదకంట్యాడలో కళ్యాణ మండపం, కళా ప్రాంగణాలు ఏర్పాటుచేసి విశాఖ నగర అభివృద్ధి దిశగా గాజువాక ప్రాంత అభివృద్ధికి వీఎమ్ఆర్డీఏ కృషి చేస్తుందన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, 76 వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు లు గాజువాక ప్రాంత ప్రజలకు ఈ అతిపెద్ద పార్కు ఎంతో ఉపయోగపడుతుందని, 76వ వార్డు అభివృద్ధికి ఇప్పటికే 30 కోట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంజూరు చేశారని, గాడ్ బ్లెస్ ట్రాన్స్ఫర్ స్టేషన్ సమస్యను కూడా పరిష్కరించి పరిసరాల అన్ని వాసితులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని మంత్రిని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు,రౌతు శ్రీనివాసరావు, పులి లక్ష్మీబాయి, స్టాలిన్, రాజాన రామారావు, మొల్లి ముత్యాలు, బొండా జగన్నాథం, ముమ్మన దేవుడు, లేళ్ళ కోటేశ్వరరావు, బొడ్డు నరసింహ పాత్రుడు, జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య, ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణరాజు ,పర్యవేక్షక ఇంజనీర్ లు రాయల్ బాబు, ఏడుకొండలు , బిజెపి ,జనసేన, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత వర్గాల ప్రజలకు మంచి మనస్సుతో చేయూత ఇవ్వాలి

**– అధికారులకు సూచించిన ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం**

**విశాఖపట్నం, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సుమారు 500 మంది వరకు ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను విన్నవించారు. వినతులను పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులకు వెంటనే పంపిస్తూ త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలే ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా హౌస్ సైట్లు, పట్టాలు, అసైన్డ్ భూములను ఇతరులు ఆక్రమించారంటూ బాధితులు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. భూముల ఆక్రమణలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భీమిలి, గాజువాక మండలాల్లో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నందున ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిడిగట్టు, కొత్తవలస, భీమిలి ప్రాంతాల్లో ఎస్సీలు నివసించే ప్రాంతాలకు ముందుగా లేఅవుట్లు వేసి అడ్డుకున్న ఘటనలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వీఎంఆర్డీఏ పరిధిలో దుకాణాలను నిష్పత్తి ప్రాతిపదికన ఎస్సీ లబ్దిదారులకు కేటాయింపు చేయాలని సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ఆలస్యం చేయకుండా చెల్లించాలని ఆదేశించారు. ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలు, దళిత కాంట్రాక్టర్లకు జీవీఎంసీ, వీఎంఆర్డీఏ పనుల్లో కోటా ఇవ్వడంపై కూడా



ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా చేపట్టే ఇంజనీరింగ్ పనుల్లో ఎస్సీ వర్గాలకు చెందిన గుత్తేదారులకు తగిన అవకాశాలు కల్పించాలని తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాల పట్ల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించి, మంచి మనస్సుతో చేయూత అందించాలని కోరారు. అనంతరం కృష్ణాపురం పాఠశాలను సందర్శించిన ఆయన, ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో విశాఖపట్టణం ఆర్డీవో సుధాసాగర్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె. రామారావు, డీఎంహెచ్వో జగదీశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, బాధితులు పాల్గొన్నారు.

# యుద్ధం వద్దు.. శాంతి ముద్దు

**– దేవరాపల్లిలో విద్యార్థుల నిరసన**



**దేవరాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** యుద్ధం వద్దు.. శాంతి ముద్దు అనే నినాదంతో మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో మంగళవారం రాత్రి విద్యార్థులు ప్లే కార్డ్స్ చేతపట్టి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న మాట్లాడుతూ ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా నిత్యావసర ధరలు, చమురు ధరలు పెరిగిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం పేరుతో గ్యాస్ కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి టి దొర తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో జిల్లాలో శ్రీనివాస్ ప్రథమ స్థానం



**–జనసేన పార్టీలో చేరిన పది రోజుల్లో వెయ్యికి దాటిన సభ్యత్వం**

**కొత్తూరు మార్చి 17మేజర్ న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలానికి చెందిన బూర్లె శ్రీనివాసరావు జనసేన పార్టీలో చేరిన పదిరోజుల్లోనే సభ్యత్వ నమోదులో ఇప్పటివరకు వెయ్యికి పైగా నమోదు చేసి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. రెన్యూవల్ సభ్యత్వాలు కాకుండ వెయ్యికి పైగా కొత్తవారిని చేర్పించి శ్రీనివాసరావు ఈ ఘనత సాధించారు. నియోజకవర్గం ఇంచార్జి కోరికాన భవాని ఆధ్వర్యంలో క్రియా శీల సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ అభివృద్ధి కి చర్యలు చేపట్టిన నేపథ్యం లో శ్రీనివాసరావు సభ్యత్వ నమోదు లో అత్యంత ప్రతిభ కనబరిచ్చారు. అతి తక్కువ సమయం లో వెయ్యి సభ్యత్వాలు నమోదు లో నాయకత్వ లక్షణాలు కనపర్చారు. ప్రజలలో జనసేన పై ఎంతో ఆదరణ ఉందని అందువలన సభ్యత్వం లక్ష్యానికి మించి నమోదు జరిగిందని అన్నారు. తనకు ఇటువంటి అవకాశం కల్పించినందుకు సుడా చైర్మన్ కోరికాన రవికుమార్ , భావానీ దంపతులకు ధనవాద్దాలు తెలియచేశారు. పార్టీ అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# బుచ్చి పేట ప్రాథమిక పాఠశాల తనిఖీ..



**నరసన్నపేట మార్చి 17 మేజర్న్యూస్:**నరసన్నపేట మండలం బుచ్చి పేట ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు మంగళవారం సందర్శించారు. విద్యార్థుల జి ఎఫ్ ఎల్ ఎన్ రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. విద్యార్థులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులును ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పాఠశాల పరిసరాలతో పాటు వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులను ఒప్పించి వచ్చే విద్యా సంవత్సరంలో అధిక ప్రవేశాలు కల్పించేటట్లు చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు..

# చెత్త సేకరణకు నిత్యవసర సరుకుల అందజేత



**మెలియాపుట్టి. మార్చ్ 17. మేజర్న్యూస్:**మెళియాపుట్టి మండలంలోని పరశురాంపురం గ్రామంలో మంగళవారం స్వచ్ఛ రథం కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు తమ ఇళ్ల వద్ద ఉన్న ప్లాస్టిక్ ఇనుము పొడి చెత్తను స్వచ్ఛ రథం బండికి ఇచ్చారు. వాటి విలువకు బదులుగా కందిపప్పు, గోధుమపిండి, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, సబ్బులు, షాంపులు తదితర 17 రకాల నిత్యవసర వస్తువులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి. శివాజీ, జనసేన నాయకుడు ఎల్ కిరణ్, సవర శ్రీరాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ఆసరాగా కూటమి సర్కార్..



**– టిడిపి సమన్వయకర్త బగ్గు అర్చన**

**నరసన్నపేట, మార్చి 17, మేజర్న్యూస్ :** నరసన్నపేట మండలం చిక్కాల వలస, యారబాడు గ్రామాలలో మంగళవారం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సూర్యకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. చిక్కాలవలసలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొన్నారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాతకు రైతు భరోసా తో పాటు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మద్దతు ధర, వ్యవసాయ అధికారుల ద్వారా వ్యవసాయ ఉపయోగకరమైన అవసరమైన సలహాలు సూచనలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా నిర్వహించుకోవాలని సూచించారు. అన్నం పెట్టే రైతన్నకు ఆదుకునే దృక్పథంతో కూటమి సర్కార్ పనిచేస్తుందని అర్చన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బందితోపాటు రైతులు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాలలో సత్తా చాటిన కుందన కోచింగ్ సెంటర్-

**– జిల్లా ప్రథమ స్థానం సాధించిన చల్ల జతిన్..**



**నరసన్నపేట, మార్చి 17, మేజర్న్యూస్** :నరసన్నపేట పట్టణంలోని కుందన నవోదయ కోచింగ్ సెంటర్ విద్యార్థులు మంగళవారం విడుదలైన నవోదయ ఆరువ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో సత్తా చాటారు. జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకుతో పాటు ఏడుగురు విద్యార్థులు నవోదయకు ఎంపికైనట్లు కోచింగ్ సెంటర్ నిర్వాహకులు తోట వైకుంఠ రావు తెలియజేశారు. తమ దగ్గర శిక్షణ పొందిన జమ్ము గ్రామానికి చెందిన చల్ల జతిన్ 98.75 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం సాధించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థి జతిన్ ను తల్లిదండ్రులు శ్రీరాములు, పార్వతి అభినందించారు. కుందన కోచింగ్ సెంటర్ విద్యార్థులకు అత్యధిక మార్కులు రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. పలువురు తల్లిదండ్రులు విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు

# హోటల్స్ పై విజిలెన్స్ అధికారులు దాడులు



**కొత్తూరు మార్చి 17మేజర్న్యూస్ :** కొత్తూరు మండల కేంద్రం లో పలు హోటల్స్ పై విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వివి సతీష్ కుమార్ , యస్ ఐ బి రాము పౌరసరఫరాల డెప్యూటీ తహసీల్దార్ భీమారావు దాడులు నిర్వహించారు. హోటల్స్ లో వాణిజ్య సిలండర్లు బదులు దోమష్టిక్ సిలండర్లు వినియోగిస్తుండగా హోటల్ యజమానులను పట్టుకొన్నారు.మండల కేంద్రం లో గల మణి కామేశ్వరి మెస్, గణేష్ మెస్ , గృహప్రియ ,మన బిర్యాని తదితర సెంటర్ నుండి 16 దోమష్టిక్ సిలం డర్లు స్వాధీనం చేసుకొన్నారు. ఈ దాడుల్లో వి ఆర్ ఓ రాజగోపాల రావు సిబ్బంది పాల్గొన్నారు.

# మునగ ఉత్పత్తులతో నెలకు పది వేలు ఆదాయం



**మెలియాపుట్టి. మార్చి 17. మేజర్న్యూస్:**గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే నాబార్డ్ ప్రధాన లక్ష్యమని, మునగ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా మహిళలు నెలకు రూ.10 వేల వరకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి రమేష్ కృష్ణ అన్నారు మెలియాపుట్టి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నాబార్డ్ ఆధ్వర్యంలో, జిల్లా మహిళా సమాఖ్య అమలు చేసిన 15 రోజుల 'మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్' మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమములోఆయన పాల్గొని మాట్లాడుతూ....మునగలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయని, ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వివరించారు. ఈ శిక్షణ పొందిన మహిళలకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించడంతో పాటు, నాబార్డ్ ప్రాయోజిత ప్రదర్శనలు, రూరల్ మార్ట్స్ ద్వారా మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని 30 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు 15 రోజుల పాటు శిక్షణ పొందారు. మునగ పొడి, లడ్డూలు, ప్రోటీన్ మిక్స్, మునగ టీ, ఫేస్ ప్యాక్, మోరింగా మిల్లెట్ పకోడి వంటి వినూత్న ఉత్పత్తుల తయారీలో వీరికి ప్రాయోగిక పరిజ్ఞానం అందించారు. కార్యక్రమం అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు రమేష్ కృష్ణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీఎంలు ఈశ్వరరావు, త్రినాధమ్మ, మండల మహిళా సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం కాలాతీతమైన జీవన విధానం

**– ప్రపంచమంతా వసుదైక కుటుంబం – మానవుడు ఉన్నతి సాధించే మార్గమే సనాతన ధర్మం –ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ జార్జ్ విక్టర్ – ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత– డాక్టర్ సూర శ్రీనివాసరావు**



**శ్రీకాకుళం మార్చి 17 మేజర్న్యూస్:**సనాతన ధర్మం (హిందూ ధర్మం) అత్యంత ప్రాచీనమైన, కాలాతీతమైన జీవన విధానమని ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ జార్జ్ విక్టర్, ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో సనాతన ధర్మం భారతదేశ దర్శనీకత అనే అంశంపై మంగళవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది సత్యం, అహింస, కర్మ సిద్ధాంతం, వసుధైక కుటుంబకం (ప్రపంచమంతా ఒకే కుటుంబం) వంటి సార్వజనీన విలువలను సనాతన ధర్మం బోధిస్తుందన్నారు. వేదాలు, యోగా, ధ్యానం, ఆధ్యాత్మిక ఉన్నతిని ప్రోత్సహిస్తూ, ప్రకృతిని ఆరాధించడం, సర్వభూత దయ, మత సహనాన్ని ఇది ప్రత్యేకంగా చాటుతుందని వివరించారు. సనాతన ధర్మం అనేది కేవలం మతం కాదు, ఇది సత్యం, ధర్మం, ఆత్మనిగ్రహం వంటి సద్గుణాల ద్వారా మానవుడు ఉన్నతి సాధించే మార్గమని పేర్కొన్నారు. ఇది వేల సంవత్సరాల క్రితం నుండి కొనసాగుతున్న, కాలానికి అనుగుణంగా మారగల జీవన శైలి అనే స్పష్టం చేశారు. ప్రకృతిని, చెట్లను, నదులను దేవతలుగా భావించి పూజించడం (ప్రకృతి ఆరాధన) సనాతన ధర్మంలో ఉందని ఇది పర్యావరణ పరిరక్షణకు మార్గం చూపుతుందని చెప్పారు. సనాతన ధర్మంతో క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. విద్యార్థులు సనాతన ధర్మాన్ని పాటిస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాడుపడాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మం వ్యక్తిగత వికాసంతో పాటు సామాజిక శ్రేయస్సును, తరతరాలుగా వస్తున్న సనాతన ధర్మం మానవాళికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా నిలుస్తోందని విద్యార్థులకు వివరించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ వై పోలినాయుడు, ఫిలాసఫీ విభాగాధిపతి ప్రొఫెసర్ వెంకటరావు, అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, మార్చి 17, మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతన్న మీ కోసం" కార్యక్రమం ద్వారా వ్యవసాయాన్ని పండుగలా మార్చి,ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.మంగళవారం ఆమె పలాస నియోజకవర్గం,మందస మండలం,పొత్తంగి గ్రామంలో జరిగిన "రైతన్న మీ కోసం" వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంటింటికీ వెళ్లి రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం 'పంచసూత్రాల' ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రతి రైతు గడప వద్దకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుని,ప్రభుత్వ పథకాలను వారికి వివరించి, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పిస్తోంది అని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా రైతుల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన అంశాలను వివరించారు.జల భద్రత పై ప్రతి పొలానికి నీరు అందించడమే లక్ష్యంగా డ్రిప్ మరియు స్ప్రింక్లర్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతులను ప్రోత్సహిస్తున్నామని,ఎస్సీ,ఎస్టీ రైతులకు శత శాతం సబ్సిడీతో వీటిని అందిస్తున్నామని చెప్పారు.సాంకేతిక పరిజ్ఞానం విషయానికి వస్తే..వాతావరణ సమాచారం,పంటల ధరలు, పురుగుమందుల వాడకం వంటి వివరాలను రైతులు తమ ఫోన్‌లలోనే తెలుసుకునేలా యాప్‌లను అందుబాటులోకి తెచ్చామని, వ్యవసాయంలో డ్రోన్లు,ఆధునిక యంత్రాల వాడకాన్ని ప్రోత్సహిస్తున్నామని అన్నారు.ఆహార శుద్ధి విషయం లో..మనం పండించిన పంటను నేరుగా అమ్మితే ఒక ధర వస్తుంది,అదే దానిని శుద్ధి చేసి,ప్యాక్ చేసి అమ్మితే ఇంకా ఎక్కువ ధర వస్తుంది.ఉదాహరణకు టమాటాలను పండించి అమ్మడం కన్నా,వాటిని సాస్‌గా, పచ్చడిగా మార్చి అమ్మితే రెట్టింపు లాభం ఉంటుంది.దీనికోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి,చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి ప్రభుత్వం రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.అన్నదాత సుఖీభవ,పీఎం-కిసాన్,వంటి పథకాల ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నామని,పంటల బీమా, గిట్టుబాటు ధర కల్పించడం మరియు సేంద్రియ ఉత్పత్తుల కోసం రైతు బజార్లను బలోపేతం చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతుల ఆదాయాన్ని పెంచి, ఖర్చులను తగ్గించి,వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు జెడి త్రినాథ్ స్వామి,రాగోల్ రీసెర్చ్ సెంటర్ అజయ్ బాబు,ఏడి రామారావు,స్థానిక నాయకులు తోపాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికే రైతన్న మీకోసం



**మెలియాపుట్టి. మార్చి 17. మేజర్‌న్యూస్:**మెలియాపుట్టి మండలం నడసంద్ర గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోసమాల పిఎసిఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు పాల్గొన్నారు. ఆయన అధికారులతో కలిసి రైతులు ఇంటి వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతుల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారని అన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా రైతులకు 6 వేల రూపాయలు అందిస్తున్నారన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు వివరించారు. రైతులందరూ తమ పంటలకు ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులు పండించే పంటలకు మద్దతు ధర కల్పించిందన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి నూతన పద్ధతులతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమములో సలాన వెంకటరావు, మాజీ సర్పంచ్ సంతోష్ మల్లిక్, పారసెల్లి వెంకటరావు, వి. ఏ. ఏ, రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గొండుశంకర్

**శ్రీకాకుళం మార్చి 17 మేజర్‌న్యూస్** :నియోజకవర్గ పరిధిలోని బలగ హడ్కోకాలని మున్సిపల్ పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యేగొండుశంకర్ 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం' పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన పౌష్టికాహారం అందుతున్నదో లేదో తెలుసుకోవడం ఈ సందర్శన ప్రధాన ఉద్దేశంగా తెలిపారు.మధ్యాహ్న భోజన సమయానికి అనుగుణంగా పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే, విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత మరియు పరిమాణాన్ని స్వయంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ మార్గదర్శకాలు, పౌష్టికాహార ప్రమాణాలు సక్రమంగా అమలవుతున్నాయో లేదో పరిశీలించారు. అలాగే వంటశాల, నిల్వ గదులు మరియు భోజనం వడ్డించే ప్రదేశాలలో పరిశుభ్రతను సమీక్షించారు.సందర్శనలో భాగంగా పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతుల పరిస్థితి, విద్యార్థులకు అందుతున్న కిట్లు మరియు ఇతర సంక్షేమ పథకాల అమలుపై కూడా ఎమ్మెల్యే గారు దృష్టి సారించారు. విద్యార్థుల హాజరు శాతం మరియు విద్యా ప్రమాణాలపై సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యేగొండుశంకర్ , భోజనం రుచి, నాణ్యత, పరిమాణంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై పథకం అమలు తీరుపై చర్చించి, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇవి గమనించిన ఎమ్మెల్యే మంచి పద్ధతులు, లోపాలను నమోదు చేసిన ఎమ్మెల్యే , ముఖ్యమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు.



అలాగే వీఎణూ యాప్ మరియు ఫీడ్బ్యాక్ ఫారమ్ ద్వారా వివరాలను సమర్పించారు..విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు పాండ్రంగి శంకర్, ఏపీడబ్ల్యూఈడీసీ స్టేట్ డైరెక్టర్ పీఎంజే బాబు, ఎంఎస్ఎంఈ స్టేట్ డైరెక్టర్ ప్రధాన విజయరామ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్యోతిభాస్కర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులురెడ్డి గిరిజాశంకర్, టౌన్ మహిళా అధ్యక్షురాలు పిరియా మాధవి , టౌన్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు చిట్టి సాయికిరణ్ , డీఎల్టీసీ ఏడి రఘురాం, టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ సంతోష్, వార్డ్ ఇంఛార్జ్ జాక శ్యామ్ సుందర్ రావు, టౌన్ఐటిడీపీ జనరల్ సెక్రెటరీ మట్ట బాలమురళి, నర్సింగరావు ,పెండద , రమణమూర్తి , కూటమి నాయకులు పాల్గొన్నారు .

# ఉమ్మలాడ భాష్యం పాఠశాల వద్ద ఏఐఎస్ఎఫ్ నిరసన

## ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనపై ఆగ్రహం



**మునగపాక, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండలంలోని భాష్యం సీబీఎస్ఈ ఏసీ క్యాంపస్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ (AISF) ఆధ్వర్యంలో పాఠశాల ముందు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి బాబ్జి,జీ ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండానే ముందస్తు అడ్మిషన్లు చేపట్టడాన్ని నిరసనకారులు తీవ్రంగా ఖండించారు.,అనుమతులు లేని అడ్మిషన్లు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే, కనీస ప్రభుత్వ అనుమతులు లేకుండా భాష్యం యాజమాన్యం అడ్మిషన్లు నిర్వహించడం చట్టవిరుద్ధమని నాయకులు మండిపడ్డారు. అధికారుల ఉదాసీనత ఈ అక్రమాలు జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు 'నమ్మలక్ష' (నిమ్మకు నీరెత్తినట్లు) వైఖరిని ప్రదర్శించడం వెనుక అంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. అధికారుల మౌనం ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి ఊతమిస్తోందని విమర్శించారు.ఫీజుల దందా నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఫీజులు వసూలు చేస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని భాష్యం పాఠశాలపై విచారణ జరిపించాలి.అనుమతులు లేకుండా చేపట్టిన అడ్మిషన్లను తక్షణమే రద్దు చేయాలి.విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలను అరికట్టే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి నాయకులు కృష్ణ జిల్లా నాయకులు కారే మణికంఠ, సాయి చరణ్ మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం



**మునగపాక, మార్చి 17, మేజర్‌న్యూస్** :మండలం లో తిమ్మరాజుపేట గ్రామంలో అన్నదాత రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రచార కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే అందరం సంతోషంగా మరియు సుభిక్షంగా ఉంటామని, రైతు సంక్షేమాన్ని పట్టని ప్రభుత్వాలు చరిత్రలో ఎంతవరకు నిలవలేదని, గత వైసిపి ప్రభుత్వం రైతు సంక్షేమ అనే పక్కన పెట్టింది కాబట్టే ఆంధ్రప్రదేశ్లో రైతులు వైసీపీని పక్కన పెట్టారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేడు రైతు సంక్షేమానికి పెద్దపేట వేస్తూ, సాగు కి అవసరమైన అన్ని అవకాశాలు కల్పిస్తున్నారని, ఎన్నికలలో రైతులకు హామీ ఇచ్చిన విధంగా అన్నదాత సుఖీభవ నిధులు విడతలవారీగా అందించామని, ఇప్పటికే రెండు విడతల్లో సుమారు 6, 309 కోట్లు జమ చేశారని, ఇప్పుడు మూడో విడత నిధులను పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతి రైతు ఎకౌంటుకు 6000 వేశారని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు జీవితానికి నమ్మకంగా నిలిచిందని, వారికి వ్యవసాయంలో పెట్టుబడి సాయంగా నిలుస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ ,గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,కాండ్రేగుల శంకర్, మల్ల శేషు,మల్ల నర్సింగరావు, కర్రీ రామ నాగేశ్వరరావు , దాడి శివ, ఆడారి జగన్నాధ రావు , సూరిశెట్టి రాము, ఆడారి బాలాజీ, ఆడారి యోగేశ్వరరావు,ఆడారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వాసుపత్రి చెంత మురుగు చింత..

### - ముక్కు మూసుకొని వెళ్ళవలసిందే..



నరసన్నపేట, మార్చి 17, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని సామాజిక ఆసుపత్రి రోడ్డు మురుగు నీటి ప్రవాహముతో గత నెల రోజుల నుండి ఉండడం పట్ల రోగులు, వారి బంధువులు, ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి చెంత పరిస్థితిని చూసి పారిశుధ్యం పై పెదవి విరుస్తున్నారు. మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్న కనీసం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఇలాంటి పరిస్థితి ఉండడం పట్ల నిర్ఘాంత పోతున్నారు. మురుగునుండి వచ్చే దుర్గంధంతో స్థానికులు రోగులు, రోగుల బంధువులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రయాణికులు ముక్కు మూసుకొని వెళ్ళిపోతున్నారు. ఆసుపత్రి వైద్యులు గాని, గ్రామపంచాయతీ అధికారులు కానీ స్పందించకపోవడం పట్ల ఆశ్చర్యపోతున్నారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై సోమవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలోనూ వార్డు సభ్యులు బంకుపల్లి లోకనాథ శర్మ, రఘుపాత్రుని శ్రీధర్, నీలం రాజు, సిబ్బందిని ప్రశ్నించినట్లు సమాచారం. అయినా పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి మార్పు లేకపోవడం గమనార్హం. ఇటీవల గ్రామ పంచాయతీలో జరుగుతున్న పలు అక్రమ నిర్మాణాలు, రోడ్ల ఆక్రమణలు చెరువుల ఆక్రమణలపై సోమవారం వాడిగా వేడిగా సమావేశంలో చర్చించారు. అయినా ఎటువంటి మార్పు లేదని స్థానికులు అంటున్నారు. గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారం వైపు కొంతైనా ఆలోచన చేయాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాబ్ మేళా కు విశేష స్పందన

### -నిరుద్యోగ యువతకు ఆశాకిరణం
### -టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాల వేదిక- -ఎమ్మెల్యే గొండుశంకర్

శ్రీకాకుళం, మార్చి 17 ,మేజర్‌న్యూస్ :శ్రీకాకుళం నగరంలోని బలగ డీఎల్టీసీ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విశేష స్పందన లభించింది . ప్రముఖ టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఒక అద్భుత అవకాశంగా నిలిచింది. యువత పెద్ద ఎత్తున తరలివచ్చి రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, యువత భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉందని, వారికి సరైన దిశలో మార్గనిర్దేశం చేయడం సమాజ బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం విద్యార్హతలతో పాటు నైపుణ్యాలు (స్కిల్స్) కూడా ఎంతో ముఖ్యమని, ఉద్యోగ అవకాశాలను పొందడానికి యువత నిరంతరం తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం మరియు ప్రైవేట్ సంస్థలు కలిసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువత కూడా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. “ఉద్యోగం కోసం ఎదురు చూడటం కాకుండా, వచ్చిన ప్రతి అవకాశాన్ని పట్టుకోవాలి. చిన్న ఉద్యోగంతో ప్రారంభించి పెద్ద స్థాయికి ఎదగాలి” అని యువతకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు.ఈ జాబ్ మేళాలో టాటా సంస్థ ప్రతినిధులు పాల్గొని అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. పలు విభాగాలకు చెందిన ఉద్యోగాల కోసం ఎంపిక ప్రక్రియ చేపట్టారు. యువతలో ఉత్సాహం స్పష్టంగా కనిపించగా, తమకు ఒక మంచి




అవకాశం లభిస్తుందనే ఆశతో వారు పాల్గొన్నారుజిల్లా నలుమూలల నుంచి మాత్రమే కాకుండా సమీప ప్రాంతాల నుంచి కూడా యువత పెద్ద ఎత్తున ఈ జాబ్ మేళాకు తరలివచ్చారు. కొంతమంది అభ్యర్థులు ఇదే తమ జీవితాన్ని మార్చే అవకాశం కావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి జాబ్ మేళాలు తరచూ నిర్వహిస్తే మరింత మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అభిప్రాయపడ్డారు..ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు పాండ్రంగి శంకర్, ఏపీడబ్ల్యూఈడీసీ స్టేట్ డైరెక్టర్ పీఎంజే బాబు, ఎంఎస్ఎంఈ స్టేట్ డైరెక్టర్ ప్రధాన విజయరామ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్యోతిభాస్కర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులురెడ్డి గిరిజాశంకర్, టౌన్ మహిళా అధ్యక్షురాలు పిరియా మాధవి , టౌన్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు చిట్టి సాయికిరణ్ , డీఎల్టీసీ ఏడి రఘురాం, టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ సంతోష్, వార్డ్ ఇంఛార్జ్ జాక శ్యామ్ సుందర్ రావు, టౌన్టిడీపీ జనరల్ సెక్రెటరీ మట్ట బాలమురళి, కూటమి నాయకులు హాజరై యువతను ప్రోత్సహించారు.

# నవోదయ పాఠశాలకు జశ్విత ఎంపిక



మెలియాపుట్టి. మార్చి 17. మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండలం పెద్దపద్మపురం ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఆజారి జశ్విత నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారు. మంగళవారం నవోదయ విద్యాసంస్థ విడుదల చేసిన ఫలితాలలో బాలికల కోటాలో సీటు సాధించారు. ఈ విద్యార్థిని ఎంపిక పట్ల తల్లితండ్రులు,ఉపాధ్యాయులు , గ్రామస్తులు అభినందించారు.

జాతీయ అబాకస్‌లో మెరిసిన శ్రీభవాని విద్యార్థి

# మూడో స్థానంతో పాఠశాలకు కీర్తి



అచ్యుతాపురం, మార్చ్.17, మేజర్ న్యూస్:అచ్యుతాపురం, జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో శ్రీభవాని విద్యానికేతన్ (సీబీఎస్ఈ) పాఠశాలకు చెందిన విద్యార్థి చైతన్య తేజ ప్రతిభ చాటుతూ దేశవ్యాప్తంగా మూడో స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మంగళవారం ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల వ్యవస్థాపకులు కూండ్రపు మూర్తిప్రసాద్ విద్యార్థికి జ్ఞాపిక అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైతన్య తేజ సాధించిన విజయం పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన బోధనకు నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో గణితపట్ల ఆసక్తి పెంపొందించేలా ఆధునిక బోధన పద్ధతులు, అబాకస్ శిక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ అబాకస్ పోటీల్లో సీనియర్ లెవల్--3 విభాగంలో పాల్గొన్న చైతన్య తేజ, దేశవ్యాప్తంగా 300 మంది విద్యార్థుల మధ్య పోటీని ఎదుర్కొని మూడో స్థానం దక్కించుకోవడం విశేషం. చిన్న వయసులోనే అబాకస్ గణితంలో చూపిన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ఈ విజయానికి మార్గదర్శకురాలైన ఉపాధ్యాయిని సిహెచ్. శ్రీదేవిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. అలాగే కరస్పాండెంట్ సంతోష్ కుమార్, డైరెక్టర్ శ్రీలత విద్యార్థిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని శ్రీభవాని విద్యానికేతన్‌లో గణితం, తార్కిక ఆలోచన, మానసిక లెక్కలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. వచ్చే సంవత్సరంలో జరిగే జాతీయ అబాకస్ పోటీల్లో మరిన్ని విజయాలు సాధించేందుకు ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు.

# పిర్యాదు దారునికి తప్పుడు ఎండార్స్మెంట్ ఇచ్చిన తహశీల్దార్



దేవరాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్ : నాలుగు సర్వే నెంబర్లుకు పీజీఆర్ఎస్ లో పిర్యాదు చేస్తే ఒక సర్వే నెంబరుకే ఎండార్స్మెంట్ ఇచ్చి పిర్యాదు దారున్ని, ఉన్నతాధి కారులను దేవరాపల్లి తహసీల్దార్ తప్పు తోవ పట్టిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న ఆరోపించారు. తప్పుడు త్రోవ పట్టిస్తు భూకబ్జా దార్లును రక్షించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాల్సిన అధికారులు కంచె చేను మేసిన చందంగా మారారని విమర్శించారు. అధికారుల తీరు చూస్తే ప్రజలు సమస్యలు పట్ల ప్రభుత్వ భూములు రక్షించడంలోను ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో స్పష్టంగా అర్ధమౌతుందని అన్నారు. ఇటువంటి అధికారులు వలన ప్రభుత్వానికి పూర్తిగా చెడ్డ పేరు రావడంతో పాటు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్లు నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ పై పూర్తిగా ప్రజలకు నమ్మకం పోతుందని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని, తప్పుడు ఎండార్స్మెంట్ లు ఇచ్చి ఉన్నతాధికారులను పిర్యాదు దారున్ని తప్పుత్రోవ పట్టించిన తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# గంజాయితో వ్యక్తి అరెస్టు



దేవరాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్: పోలీసులకు ముందస్తు సమాచారం మేరకు గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దాడి నిర్వహించి రెండు కేజీల గంజాయితో పాటు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. శ్రీరాంపురం జంక్షన్ వద్ద మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా జైనవాడు వైపు నుంచి ఒక వ్యక్తి బ్యాగ్ తో వచ్చి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా ఆ వ్యక్తిని వెంబడించి పట్టుకున్నారు. రెండు కిలోల గంజాయితో పట్టుబడిన వ్యక్తి బి హేమంత్ కుమార్ (23)ను అరెస్ట్ చేసి చోడవరం కోర్టుకి హాజరు పరిచినట్లు స్థానిక ఎస్ఐ వి. సత్యనారాయణ తెలిపారు.ఈ వ్యక్తి ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి విజయవాడకు తరలిస్తున్నట్లు విచారణలోవెల్లడైందని ఎస్ఐ సత్యనారాయణ పేర్కొన్నారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకుతరలించామన్నారు.

# ప్రాదేశిక సభ్యులకు శిక్షణ కార్యక్రమం



**దేవరాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్ :** స్థానిక సంస్థల అభివృద్ధిపై మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, గ్రామ వార్డు సభ్యులకు (ఎల్ ఎస్ డి జి) థీమ్ 1 నుంచి 9 పై మండల స్థాయిలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోమంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, గ్రామ వార్డు సభ్యులు హాజరయ్యారు. రిసోర్స్ పర్సన్స్ వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించార.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మీ, జడ్పీటీసీ కర్రి సత్యం, డిప్యూటీ ఎంపీడీవో మంగవేణి, కార్యాలయం పరిపాలన అధికారి డి.వి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న జరిగే పోర్టు బహిరంగ సభను విజయవంతం చేయండి

**-టిడిపి వాళ్లకి ప్రత్యేక పోర్ట్ ప్యాకేజీ మిగిలిన వారిపై నిర్లక్ష్యం -పోర్టు పూర్తయ్యే వరకు ప్రజల తరపున పోరాటం**



**సంతబొమ్మాళి, మార్చ్ 17,మేజర్‌న్యూస్** :కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తున్న మూలపేట కోర్టు నిర్మాణం మొదటి దశ కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ తీర్పు నిరసనగా ఈనెల 30వ తేదీన నౌపడలో తలపట్టే బహిరంగ సభను విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కోరారు. మండలం నౌపడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఈ ప్రాంత శిరకాల స్వప్నమైన మూలపేట పోర్టును 75% పూర్తి చేసిన కూటమి ప్రభుత్వం మిగిలిన పనులు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి విగాథకులుగా కేంద్ర రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అచ్చం నాయుడు మిగిలిపోయారని ద్వియబట్టారు. మూలపేట పోటు పై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్న తీరుపై ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు అన్ని విభాగాల నాయకులు ఈ నెల 30వ తేదీన మూలపేట పోర్టు పరిసర ప్రాంతాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ప్రజల తరపున పోరాటం చేసే బాధ్యత తీసుకుంటారని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో మూలపేట పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ల్యాండ్ ఇక్విటేషన్ చేసి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ అనువైన ఆర్ అండ్ ఆర్ కాలనీ కి భూములను కేటాయించారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి 70 శాతం పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం కనీసం నిర్వాసిత కాలనీలో కనీసం వసతులను కల్పించకుండా నిర్లక్ష్యం వహించిందని అన్నారు. టిడిపి నాయకులకు యువకులకు ప్రత్యేక ప్యాకేజీని ఇచ్చి వైఎస్ఆర్ సానుభూతిపరులకు సామాన్య ప్రజలకు పరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. నిర్వాసితులకు రైతులు ఇచ్చిన భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేసే వరకు వారి తరుపున పోరాటం చేస్తామని దీనికోసం విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న భూమిని ప్రభుత్వం లాక్ ఉంటుందని ప్రచారం చేస్తున్నారని ఎందుకు లాక్ ఉంటుంది ఏ ప్రాజెక్టు వస్తుంది ల్యాండ్ ఎక్విటేషన్ ఎందుకు చేస్తున్నారన్నది అధికారులు కూడా బహిర్గతం చేయడం లేదని మండిపడ్డారు. పారిశ్రామిక అభివృద్ధికి మూలపేట పోర్టును పూర్తి చేసి ప్రజల ఆకాంక్షను నెరవేర్చేంతవరకు ప్రజల తరపున పోరాటం చేస్తామని అన్నారు. దీంతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు బి మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు పి రవికుమార్ రెడ్డి ఎం భీమారావు సత్తార్ సత్యం తదితరులున్నారు.

# స్మశాన వాటికలో శివుడు విగ్రహం నిర్మాణానికి విరాళాలు



**దేవరాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్** : మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో స్మశాన వాటికలో కడిమి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూతనంగా పరమశివుడి విగ్రహం నిర్మాణం జరుగుతుంది. ఈ విగ్రహ నిర్మాణానికి విరివిగా దాతలు స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాటికొండ అప్పారావు 5 వేలు . దాసరి కన్నారావు 5 వేలు విరాళం అందించారు. వారిని గ్రామ ప్రజల సమక్షంలో కడిమి నాగేశ్వరరావు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వియ్యపు అప్పారావు, గేదల జగ్గారావు , తుంపాల కిత్తం నాయుడు , అన్నం ప్రసాదు , పెదగాడి సత్యారావు, ముమ్మిన కాసు , విడుదల బాబురావు, కొప్పాక శారద , కొప్పాక కాసు, తాటికొండ గంగ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 578 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు



**కోటబొమ్మాళి, మార్చి 17, మేజర్‌న్యూస్:** మండలంలో గల పాకివలస, చిట్టేవలస, కురుడు, కస్తూరిపాడు, మహదేవుపురం, బావాజీపేట, ఎరకయ్యపేట, సరియాబొడ్డపాడు, వెంకన్నపేట, మామిడివానిపేల గ్రామాల్లోని 578 పశువులకు మంగళవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారాణ టీకాలు వేయటం జరిగిందని మండల పశు వైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, డాక్టర్ ప్రజ్ఞచైతన్య అన్నారు. ఈ వ్యాధి సోకిన ప్రభువులకు తీవ్రమైన జ్వరం వచ్చి 104-106 డిగ్రీలు ఉంటుందని, నోటి నుండి తీగల మాదిరి చొంగ కారడం, నోటిలో, కాలి గిట్టల మధ్య పుండ్లు ఏర్పడటం, తిండి మందగించి నీరసించడం, చిన్న ఎండకు రొప్పడం, చుడి పశువులు ఈసుకుపోవటం, ఎడ్లులో పని సామర్థ్యం తగ్గటం జరుగుతుందని, ఈ వ్యాధి సోకిన తరువాత వైద్యం ఆలస్యం చేస్తే పశువులు చనిపోయి రైతుకు తీవ్ర ఆర్ధిక నష్టం వాటిల్లుతుందని, కావున పశువులకు టీకాలు వేయించుకుని పశువుల ఆరోగ్య పరిరక్షణ చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు పి. రమణమూర్తి, ఎస్. రమణమూర్తి, సురేష్, సీహెచ్. బాస్కరావు, ఆర్. బాస్కరరావు, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డీ ధ్రువపత్రాలు మంజూరు చేయాలి



**కోటబొమ్మాళి, మార్చి 17, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కళింగకోమట్లులందరిని బీసీడీ కుల ధ్రువపత్రాలు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు కోరారు. మంగళవారం విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా బీసీడీ దృవపత్రాలు వచ్చేవిధంగా కృషిచేస్తానని మంత్రి తెలిపారు. అనంతరం దుసాలువతో ఘనంగా సన్మానించారు. వీరిలో శ్రీకాకుళం జిల్లా కలింగ కోమటి సంఘం అద్యక్షుడు సాన షణ్ముఖరావు తదితరులు ఉన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ కు జిల్లాస్థాయిలో సెకండ్



**జలుమూరు, మార్చి 17,మేజర్ న్యూస్** : జిల్లా విజ్ఞాన వారోత్సవాల్లో భాగముగా ఏపీ మోడల్ స్కూల్ కరవంజి విద్యార్థికి జిల్లా స్థాయిలో సెమినార్ కాంపిటీషన్లో గ్రా బెడ్ కు ద్వితీయ స్థానం, అదేవిధంగా మోడల్ ప్రైమరీ స్కూలు, జలుమూరుకు చెందిన విద్యార్థి మెండలోచన కు పోస్టర్ పెయింటింగ్ లో జిల్లాస్థాయిలో తృతీయ స్థానం, ఎంపీ యూపీ స్కూల్ రాయపాడు విద్యార్థిని జి జాహ్నవి ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్లో తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులకు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కే విజయ్ కుమారి చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. ఈ విధముగా పాఠశాలకు రావడం వలన ఆయా పాఠశాలల యాజమాన్యం, మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు

# పరదేశమ్మ అమ్మ వారిని దర్శించుకున్న కర్రి సాయికృష



మునగపాక మార్చి 17 మేజర్ న్యూస్ మండలం, మునగపాకలో వెలసి ఉన్న శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండుగ మహోత్సవాల సందర్భంగా, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు , కార్పొరేషన్ డైరెక్టర్ భీమరసెట్టి శ్రీనివాసరావు తో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.పూజల అనంతరం రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో , క్లస్టర్ ఇంచార్జ్ కాంగ్రేగుల శంకర్, మల్ల నరసింగరావు, మల్ల శేషు,ఆడారి జగన్నాథరావు, దాడి శివ , తదితర తంపరమూల సంఘ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హెచ్.జే దొరకి ఘన నివాళి



**కోటబొమ్మాళి, మార్చి 17, మేజర్‌న్యూస్:** జర్జంగి గ్రామానికి చెందిన మాజీ డీజేపీ హెచ్.జే దొర చిత్రపటానికి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు మండలంలోని స్థానిక ఎంపీపీ చాంబర్‌లో మంగళవారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొర మృతి తీరని లోటుయని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీజేపీగా పలు ఉద్యోగ బాద్యతలు బాద్యతరహితంగా చేశారని ,అలాగే సీఏఎసఎఫ్ డీజీగా సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌గా అఖిల భారతి స్థాయిలో తన సేవలను అందించారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మృతి చెందడం రెండు తెలుగురాష్ట్రాలకు తీరని లోటుయని ఆయన అన్నారు. నివాళులర్పించిన వారిలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అద్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు, నాయకులు అన్నెపు రామారావు, నూక సత్యరాజు, దుక్క రామక్రిష్ణ, పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతిస్వామి, గురువెళ్ళి సూర్యప్రకాష్, కోతి చిన్నారావు, పంకు రాము, మెట్ట సింహాచలం, బొడ్డేపల్లి వెంకటరమణ తదితరులు ఉన్నారు

## 'అన్నదాత సుఖీభవ'తో రైతుల్లో ఆనందం



### – టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పీలా తులసీరామ్

**అచ్యుతాపురం, మార్చి 17, మేజర్‌న్యూస్:**అన్నదాత సుఖీభవ పథకంతో రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తుందని టీడీపీ అచ్యుతాపురం మండల అధ్యక్షుడు పీలా తులసీరామ్ అన్నారు. మంగళవారం జగ్గన్నపేట గ్రామంలో తులసీరామ్ రైతులతో మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు రైతులకు అండగా ఉంటానని చంద్రబాబు మాటిచ్చారు. ఏడాదికి రూ.20 వేలు అన్నదాత సుఖీభవ కింద చెల్లిస్తానని చెప్పారు. ఇచ్చిన మాట నెరవేర్చి రైతులకు అండగా నిలిచి చంద్రబాబు రైతు బిడ్డ అనిపించుకున్నారని అని అన్నారు. రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని ఎల్లప్పుడూ రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆడారి సాంబశివరావు, మారిశెట్టి నాగేశ్వరరావు, ఆడారి వెంకట అప్పారావు, శేషు మల్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన విశ్వశాంతి విద్యార్థి..



**పోలాకి సెప్టెంబర్ 17 మేజర్‌న్యూస్:**పోలాకి మండల కేంద్రంలోని విశ్వశాంతి పాఠశాల విద్యార్థి నవోదయకు ఎంపికయ్యారు. పాసిన హనీషా 92.5 మార్కులు సాధించి వెన్నెల వలస నవోదయ పాఠశాలలో సీట్ సాధించినట్లు కరస్పాండెంట్ మెట్ట జనార్దన్ రావు తెలియజేశారు. విద్యార్థిని పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు మెట్ట ప్రశాంతి, ఊర్మిళలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రత్యేకంగా నవోదయ శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాలలో ప్రారంభించామని, ప్రారంభించిన మొదటి సంవత్సరమే తమ విద్యార్థి నవోదయకు ఎందుకు కావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి అనిషా తండ్రి రమణ యాదవ్,యాజమాన్య ప్రతినిధులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న చింతకాయల విజయ్ కుటుంబ సభ్యులు



**నర్సీపట్నం మార్చి 17 మేజర్‌న్యూస్**:నర్సీపట్నం: శ్రీ నూకాంబిక అమ్మవారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఆయన సతీమణి డాక్టర్ సువర్ణ , కుమార్తె నిహిత, కుమారుడు శివన్ పాత్రుడు అమ్మవారి ఆలయానికి విచ్చేయగా, ఆలయ కమిటీ సభ్యులు వారికి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిపించి, వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి శేషవస్త్రంతో వారిని ఆశీర్వదించారు.

# ప్రైవేటు బడులకు RTE చట్టం అమలుకు ఎంఈఓ ఆదేశాలు

**హిరమండలం, మార్చి 17, మేజర్‌న్యూస్:** హిరమండలం పరిధిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కె రాంబాబు తమ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల అడ్మిషన్లలో ఆర్టిఇ 12 (1)(సి) యాక్ట్ ను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు మరియు బడుగు బలహీన వర్గాలకు చెందిన తెలివైన పేద విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు చెల్లించి తమ చదివించలేక తల్లిదండ్రులు సతమతమవుతున్నారని, ఈ కారణంగా విద్యార్థుల ప్రతిభ ఆగిపోకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చిందని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల అడ్మిషన్లలో 25 శాతం సీట్లను పేద పిల్లలకు కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాల పరిధి నుండి ఒకటి నుండి మూడు కిలోమీటర్ల పరిధి వరకు ఉన్న విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్లు ఇవ్వాలని, రికగ్నిషన్ పాఠశాలలన్నీ ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను తిరిగి రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లోని తరగతి గదులు గాలి, వెలుతురు, పచ్చని ప్రశాంత వాతావరణం ఉండాలని ఆయన ఆదేశించారు ప్రతి పాఠశాలలను సురక్షిత మంచినీరు, బాల బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు



విధిగా ఉండాలని, స్కూల్ బస్సులు కండిషన్లో ఉండాలని, డ్రైవర్లు, క్లీనర్లను అర్హత కలిగిన వ్యక్తులను నియమించాలని, ప్రభుత్వం ఆదేశించిన నిబంధనలను పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది విధిగా పాటించాలని ఆయన ఆదేశించారు. తల్లికి వందనం స్కీము అర్హులైన ప్రతి విద్యార్థికి అందజేసేందుకు ప్రతి విద్యార్థి మరియు తల్లిదండ్రుల వివరాలు, ఫోన్ నెంబర్లు, అకౌంట్ నెంబర్లు స్పష్టంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని కార్మిల్ స్కూల్, బ్రిలియంట్ స్కూల్, సన్ స్కూల్, సాయినాథ్ స్కూల్, శాంతినికేతన్ పాఠశాల యాజమాన్యం మరియు వారి సిబ్బంది, సి ఆర్ ఎన్ టి లు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మరాజుపేట గ్రామంలో అన్నదాత రైతన్న మీకోసం

### – వారోత్సవాల ప్రచార కార్యక్రమం



**అచ్యుతాపురం, మార్చి 17 మేజర్‌న్యూస్:**ఎలమంచిలి నియోజవర్గం మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామంలో అన్నదాత రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ ప్రగడ నాగేశ్వరరావు గారు హాజరయ్యారు. సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు గారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే అందరం సంతోషంగా మరియు సుభిక్షంగా ఉంటామని, రైతు సంక్షేమాన్ని పట్టని ప్రభుత్వాలు చరిత్రలో ఎంతవరకు నిలవలేదని, గత వైసిపి ప్రభుత్వం రైతు సంక్షేమ అనే పక్కన పెట్టింది కాబట్టే ఆంధ్రప్రదేశ్లో రైతులు వైసీపీని పక్కన పెట్టారని, ఓటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేడు రైతు సంక్షేమానికి పెద్దపేట వేస్తూ, సాగు కి అవసరమైన అన్ని అవకాశాలు కల్పిస్తున్నారని, ఎన్నికలలో రైతులకు హామీ ఇచ్చిన విధంగా అన్నదాత సుఖీభవ నిధులు విడతలవారీగా అందిం చామని, ఇప్పటికే రెండు విడతల్లో సుమారు 6,309 కోట్లు జమ చేశారని, ఇప్పుడు మూడో వెళతా నిధులను పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతి రైతు ఎకౌంటుకు 6000 వేశారని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుజీవితానికి నమ్మకంగా నిలిచిందని, వారికి వ్యవసాయంలో పెట్టుబడి సాయంగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ గారు,గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు గారు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు గారు, ఉల్లింగల గోవింద, కాండ్రేగుల శంకర్, బొడ్డెడ వెంకట రమణ, సూరిశెట్టి రాము, మల్ల నర్సింగరావు, పేతకంశెట్టి రాజు నాయుడు, దాడి శ్రీనివాసావు, నాయుడు, దాడి శివ,సూరిశెట్టి అప్పల నాయుడు, మల్ల శేషు, దొడ్డి బుజ్జి, దొడ్డి సాంబ శివ, భేసెట్టి నాగేశ్వరావు, ఆడారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ అందించిన వేంపాటి తలుపులు మాస్టారు



**నర్సీపట్నం, మార్చ్ 17, మేజర్‌న్యూస్:** తన తండ్రి వేంపాటి చిన్న కొండయ్య జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ అందించినట్లు ప్రజా సకల్ప వేదిక అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజా సంకల్ప వేదిక హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షులు వేంపాటి తలుపులు కొయ్యూరు మండలం ఏపీ టీ డబ్ల్యూ ఏ ఎస్, కొమ్మిక పాఠశాలలో జరిగిన వార్షిక ఉత్సవంలో 34 మంది 10వ తరగతి పేద గిరిజన బాలికలకు గాను పరీక్షలకు సంబంధించిన స్టేషనరీని ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరె రంగసాయి రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహామూర్తి యొక్క సంకల్పం ద్వారా రూపుదిద్దుకున్న ప్రజా సంకల్ప వేదిక అల్లూరి సీతారామరాజు జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షులు వేంపాటి తలుపులు అందించారు.10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ విద్యార్థికి 2500/-, ద్వితీయ విద్యార్థికి 1500/- ,తృతీయ విద్యార్థికి 1000/- బహుమతులను ప్రజా సంకల్ప వేదిక ద్వారా అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు .ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు రంగసాయి రెడ్డి పిలుపుమేరకు ఆయన యొక్క సూచనలు సలహాలు ద్వారా అనేకమంది బడుగు బలహీన వర్గాలకు సంబంధించి ఎటువంటి రాజకీయ ప్రలోభాలకి తోవ లేకుండా న్యాయమైన సమస్యల పట్ల నిరుపేదల పక్షాన గళం విప్పి అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వాలకు ప్రజల యొక్క విజ్ఞప్తులను వారికి అందించి వారి ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది అని తలుపులు అన్నారు అని. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దర్శి సత్యనారాయణ, పంచాయతీ సర్పంచ్ సూరిబాబు , విద్యా కమిటీ చైర్మన్ ,కుంచె మురళి గ్రామ పెద్దలు నేతల దేవత , రాంబాబు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవ్వులు, సరదా సంభాషణల మధ్య ముగిసిన ఆఖరి మున్సిపల్ సమావేశం..





**– రాజకీయాలకు అతీతంగా నర్సీపట్నం అభివృద్ధికి కృషి చేద్దాం– నూతన వరవడికి శ్రీకారం చుట్టిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు**

**నర్సీపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఆఖరి రోజు అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో, నవ్వుల నడుమ ముగిసింది. రాజకీయాలకు అతీతంగా టిడిపి వైసిపి సభ్యులందరూ సరదాగా ముచ్చటించుకుంటూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. నర్సీపట్నం అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. ఆఖరి సమావేశం కావడంతో పాలకవర్గం సభ్యులందరినీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఘనంగా సత్కరించారు. నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, ఎంతటి వారైనా ఓడిపోక తప్పదని ఎన్టీఆర్ లాంటి మహోన్నత వ్యక్తి ఉదాహరణను గుర్తుచేశారు. గెలిచినప్పుడు గర్వం ప్రదర్శించకూడదని, చేసిన అభివృద్ధిపై ఎప్పుడూ అసంతృప్తి ఉంటేనే ప్రజలకు మరింత సేవ చేయగలమని ఆయన హితవు పలికారు. తాను రిటైర్ అయ్యేలోపు ప్రస్తుతం ఉన్న మూడేళ్ల పదవీకాలాన్ని నర్సీపట్నం అభివృద్ధి కోసమే వెచ్చిస్తానని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయంగా పోరాడుదామని, అభివృద్ధి విషయంలో మాత్రం అందరూ సహకరించాలని కోరారు.స్పీకర్ హోదాలో తాను ఏ ఒక్క పార్టీకి పరిమితం కాదని, అభివృద్ధి విషయంలో కౌన్సిలర్ల పట్ల ఎలాంటి వివక్ష చూపబోనని అయ్యన్నపాత్రుడు ఉద్ఘాటించారు. మున్సిపాలిటీలో ఏ వార్డు తనను గెలిపించింది, ఏ వార్డు ఓడించింది అనే భేదభావం లేకుండా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా సర్వే చేయించి అత్యవసరమైన రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ నిధుల నుంచి రూ.21 కోట్లు నర్సీపట్నానికి తీసుకొచ్చానని, వచ్చే నెలలో మరో పది కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు వెల్లడించారు.

అలాగే, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సహకారంతో విశాఖలోని పరిశ్రమల నుంచి వచ్చే సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల్లో 20 శాతం నర్సీపట్నం అభివృద్ధికి మళ్లించేలా చర్యలు తీసుకున్నానని వివరించారు. కౌన్సిలర్లు ఏ పార్టీ వారైనా పనుల కోసం తన వద్దకు వస్తే సహకరిస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నా, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా వంటి రాష్ట్రాల కంటే మిన్నగా ఏపీలో రూ.4 వేల పింఛను ఇస్తున్నామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీల చిత్తశుద్ధి వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఇదే క్రమంలో నర్సీపట్నాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. పెద్ద చెరువు వద్ద సుమారు 7 కోట్ల రూపాయలతో 108 అడుగుల భారీ శివలింగాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా రోజూ వేలాది మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అలాగే బలిగట్టం కొండపై ఉన్న పురాతన బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయం చోళ రాజుల కాలం నాటి ఆలయ జీర్ణోద్ధారణకు ఆర్కియాలజీ శాఖ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. నూకాలమ్మ పండుగ తన కుటుంబానికి మాత్రమే పరిమితం కాదని, ఊరందరిదని పేర్కొంటూ కౌన్సిలర్లందరినీ పండుగలో పాల్గొనాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పురపాలక సంఘం ఉద్యోగులు. మున్సిపల్ కమిషనర్ సురేంద్ర. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. కె గఫూర్. తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సర్పంచ్లు, ఎంపిటిసిలకు సన్మాన కార్యక్రమం

**– ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**



**నర్సీపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:**అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నాతవరంలో మంగళవారం మండలంలోని మహిళా సర్పంచ్ లు, ఎంపిటిసిలకు సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర సర్పంచ్లు, ఎంపీటీసీలను సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో సూర్యచంద్ర మాట్లాడుతూ మహిళలకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల పేరిట ఇప్పటికే తల్లికి వందనం, స్త్రీశక్తి ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అందిస్తుందని చెప్పారు. మహిళా సాధికారిత, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, ఎంపీపీ సాగిన లక్షణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, సింగంపల్లి సన్యాసిదేముడు, అంకంరెడ్డి నానిబాబు, మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతలు విజయ్ కుమార్, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక జనంతో కంపెనీలకు కార్మికులను తరలిస్తున్న రెండు వాహనాలు సీజ్



**అచ్చుతాపురం మార్చ్ 17మేజర్‌న్యూస్:**అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కంపెనీలకు వెళుతున్న లేబర్ ను గూడ్స్ వెహికల్ లో తరలిస్తూన్నా 2 వాహనాలను సీజ్ చేసి అనకాపల్లి ఏం వి ఐ కి వాహనాలపై జరిమాను విదించడం నిమిత్తం పంపడమైనది అని అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపారు

# గత ప్రభుత్వంలో నిరాదరణ..

**– కూటమి పాలనలో రూ.35 కోట్లతో శరవేగంగా పురపాలక సంఘం అభివృద్ధి: 26వ వార్డు కౌన్సిలర్ పద్మావతి**



**నర్సీపట్నం, మార్చి 17, మేజర్‌న్యూస్:**నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ ప్రస్తుత పాలకవర్గ చివరి సమావేశం రాజకీయాలకు అతీతంగా, అత్యంత ఉత్సాహభరితమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో ముగిసింది. కౌన్సిల్ సభ్యులంతా పార్టీల పట్టింపులు పక్కనపెట్టి, తమ ఐదేళ్ల అనుభవాలను సరదాగా పంచుకుంటూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మీడియాతో మాట్లాడుతూ పలు కీలక విషయాలు వెల్లడించారు.గత ఐదేళ్లుగా తనపై నమ్మకంతో మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించిన వార్డు ప్రజలకు, అలాగే నిరంతరం ప్రోత్సహించిన పాత్రికేయులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మూడు సంవత్సరాల నాలుగు నెలల పాటు వార్డులో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని, కనీసం ప్రజలకు ముఖం చూపించుకోలేని పరిస్థితి ఎదుర్కొన్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచిన వెంటనే ప్రజలు ప్రధానంగా కోరిన ఏరియా ఆసుపత్రి వెనుక డ్రైన్, విద్యుత్ స్తంభాలు, ఒక చిన్న రోడ్డు నిర్మాణాలను అప్పట్లో పూర్తి చేయలేకపోయానన్నారు. అయితే స్పీకర్ అయ్యన్నపాత్రుడి సలహా మేరకు తన సొంత నిధులతో రెండు విద్యుత్ స్తంభాలు వేయించడంతో పాటు, వర్షపు నీరు ఇళ్లలోకి రాకుండా ఒక రోడ్డును నిర్మించినట్లు పద్మావతి స్పష్టం చేశారు.సుమారు 28 లక్షల రూపాయల అంచనాతో ఉన్న డ్రైన్ నిర్మాణాన్ని మాత్రం సొంత నిధులతో చేపట్టలేకపోయానని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యన్నపాత్రుడి చొరవతో 28 వార్డులకు పార్టీలతో సంబంధం లేకుండా సమన్యాయం చేస్తూ వీఎంఆర్డీఏ నుంచి 4 కోట్ల 11 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారని ఆమె వివరించారు. ఆ నిధులతోనే తన 26వ వార్డులో పెండింగ్ లో ఉన్న డ్రైన్ నిర్మాణాన్ని సైతం పూర్తి చేసినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సీపట్నం టౌన్ పరిధిలో 1070 పాత వీధిలైట్లను బాగుచేయించడంతో పాటు, కొత్తగా మరో 700 లైట్లను ఏర్పాటు చేశామని కౌన్సిలర్ పేర్కొన్నారు.నర్సీపట్నంలో ఇప్పటివరకు సుమారు 35 కోట్ల 45 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, ఈ నెలలో మరో 3 కోట్ల రూపాయల పనులకు ప్రతిపాదనలు పంపామని, అలాగే తాజాగా మరో 10 కోట్ల రూపాయలు అనౌన్స్ చేశారని ఆమె తెలిపారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు పార్టీలకతీతంగా మున్సిపాలిటీలోని ప్రతి వార్డును అభివృద్ధి చేస్తున్నారని ఆమె కొనియాడారు. పదవులు ఉన్నా లేకున్నా అందరూ ప్రజాసేవ చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, స్పీకర్ అయ్యన్నపాత్రుడికి చింతకాయల పద్మావతి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవం



**విమాడుగుల మార్చి 17, మేజర్‌న్యూస్** మండలం లో ఎం గదబూరు గ్రామంలో శ్రీ శ్రీ వీరాంజనేయ తీర్థ మహోత్సవం అతి వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అభిషేకా ల తో నైవేద్యాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు జిల్లా స్థాయి ఎడ్ల పందాలు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు కమిటీ పెద్దలు ఆదినారాయణ బంగారమ్మ నారాయణమ్మ బంగారు రాజు. ఏ శ్రీను భీమరాజు లక్ష్మణరావు శ్రీకాంత్ శివ జెమినీ. దేవుడు. ఆనంద్ కొండలరావు తదితర కమిటీ నెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర

– భక్తుల సౌకర్యార్థం పటిష్ట బందోబస్తు.



**అనకాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన అనకాపల్లి నూకాంబిక అమ్మవారి 'కొత్త అమావాస్య' జాతర నెల రోజుల పాటు జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఆయన మంగళవారం ఆలయ పరిసరాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండలు ఎక్కువగా ఉన్నాయి. భక్తులు క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చినప్పుడు వడదెబ్బకు గురికాకుండా నీడ (షెడ్లు), చల్లని మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తులో ఉన్న పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు తోపులాటలు జరగకుండా చూడాలి. ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల సున్నితంగా వ్యవహరిస్తూ వారికి తగిన సహకారం అందించాలి. జాతర నెల రోజుల పాటు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను మళ్లించడం జరిగిందని, పార్కింగ్ స్థలాల వద్ద సిబ్బంది నిరంతరం నిఘా ఉంచాలన్నారు. జనసందోహంలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటివి జరగకుండా సాదా సీదా దుస్తుల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. భారీ విద్యుత్ దీపాలంకరణ, స్టేజ్ ప్రోగ్రాముల వద్ద ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అగ్నిమాపక యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని సూచించారు. "వేలాదిగా తరలివచ్చే భక్తులు పోలీసు వారికి సహకరించాలని, ఎండ తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే దగ్గరలోని పోలీసు సిబ్బందిని సంప్రదించాలన్నారు. ?ఈ సమీక్షలో సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, ఇన్స్పెక్టర్లు ప్రేమ్ కుమార్, వెంకట నారాయణ, ఎస్సై సంతోష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాపై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం

- తగరపువలస జాతీయ రహదారిపై కారులో 10 కేజీల గంజాయి సీజ్



**భీమిలీ, మార్చి 17, మేజర్‌న్యూస్:** నగరంలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్న నేపథ్యంలో, తగరపు వలస జాతీయ రహదారిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో 10 కిలోల గంజాయి పట్టుబడింది. అరుకు ప్రాంతం నుండి నగరానికి గంజాయి తరలిస్తున్నారనే ప్రక్క సమాచారం మేరకు అప్రమత్తమైన టాస్క్‌ఫోర్స్ బృందం, అనుమానాస్పదంగా వెళ్తున్న కారును అడ్డుకొని తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీలలో కారులో దాచిన 10 కిలోల గంజాయి బయటపడింది. పోలీసులు కారు సహా గంజాయిని స్వాధీనం చేసుకొని, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని భీమిలి పోలీస్ స్టేషన్‌కు అప్పగించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. నగరంలో గంజాయి అక్రమ రవాణాపై ఎలాంటి ఉపేక్ష ఉండదని నగర పోలీస్ కమిషనర్ ఇప్పటికే స్పష్టం చేయడంతో, టాస్క్‌ఫోర్స్ బృందాలకు కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో నగర పరిధిలో గంజాయి రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.

## నూకాంబికకు విశాఖ సంపత్ వినాయక ఆలయం నుంచి సారె



**అనకాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో విశాఖపట్నం సంపత్ వినాయక దేవస్థానం ఆద్వర్యంలో మంగళవారం శ్రీ నూకాంబిక అమ్మవారికి మహిళలు పసుపు, కుంకాలు, వివిధ రకాల పిండి వంటలు తయారుచేసి ఊరేగింపుగా ఆలయాలు చేరుకొని అమ్మవారికి సారె సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకులు టి ఆర్ చోళన్, ఆలయ సహాయ కమిషనర్ డివివి ప్రసాదరావులను దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్ ఘనంగా సత్కరించారు. ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు,యర్రవరపు సంతోషి కుమారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ పూర్తి

### డుమా ఫైనాన్స్ మేనేజర్ రవీంద్ర



**రావికమతం, మార్చి 17, మేజర్‌న్యూస్:** ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా పూర్తి చేసిన పనులుకు సంబంధించి 12 మండలాల్లో సోషల్ ఆడిట్ పూర్తయిందని డుమా ఫైనాన్స్ మేనేజర్ ఎస్ రవీంద్ర తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సోషల్ ఆడిట్ ప్రజా వేదికలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఏడాది 2 లక్షల 28వేల 659 కుటుంబాలు కు 1,74,561 పని దినాలు కల్పించమన్నారు. మార్చి నెలాఖరు నాటకం ఒక కోటి 5 లక్షల పని దినాలు కల్పించాలని లక్ష్యంగా తీసుకున్నామని చెప్పారు. 2023 24 సంవత్సరాల కు సంబంధించి నిర్వహించిన సోషల్ ఆడిట్లో 240 పనుల్లో అవకతవకలు చోటుచేసుకుని 27,40,196 రూపాయలు దుర్వినియోగం అయ్యాయని గుర్తించమన్నారు. వీటిలో 19,44,043 రూపాయలు రికవరీ చేశామని తెలిపారు. అంతకుముందు రావికమత మండలంలో ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తిచేసిన 1187 పనులు కు సంబంధించి సోషల్ ఆడిట్ నివేదికను వెల్లడించారు. 2014 –19 మధ్యకాలంలో ఉపాధి పథకంలో 39 రైతులు నుంచి గోకులం షెడ్లు నిర్మాణానికి ఒక్కొక్క షెడ్ కు 18500 లు చొప్పున దుర్గా కన్స్ట్రక్షన్స్ వసూలు చేసి ఇంతవరకు పత్తా లేదని గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని డుమ పి డి దృష్టికి తీసుకెళ్తామని ఫైనాన్స్ మేనేజర్ రవీంద్ర తెలిపారు. మరుపాక ఉపాధి హామీ వేతన దారులకు హాజరు వేయడానికి ఫీల్డ్ సిబ్బంది లంచం డిమాండ్ చేస్తున్నారని పందురి సత్తిబాబు ప్రజా వేదిక దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని కూడా పిడి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించాల్సిన సోషల్ ఆడిట్ గ్రామ సభ ను ఆర్డర్ సిబ్బంది ఏకపక్షంగా నిర్వహిస్తున్నారని కవ్వగుంట సూపర్ సర్పంచ్ దాసరి వరహాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్, ఉపాధి పథకం న్యాయ నిర్ణయ అధికారి. బి వేణుగోపాల్, విజిలెన్స్ అధికారిని లలితా శ్రీ, ఏపిడి మణికుమార్, ఏపీవోలు చిన్నారావు, కాశీ లు పాల్గొన్నారు.

## కొత్త అమావాస్య కారణంగా సాయంత్రం దర్శనాలు నిలిపివేత



**అనకాపల్లి, మార్చి 17, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో బుధవారం కొత్త అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు కారణంగా సాయంత్రం 4.00 నుండి అమ్మవారి దర్శనాలు నిలిపివేయడం జరుగుతుందని దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ యాళ్ళశ్రీధర్ తెలిపారు. మరల ఉగాది పర్వదినం గురువారం ఉదయం 6 గంటలు నుండి అమ్మవారి పునఃదర్శనం ఉంటాయని కావున భక్తులందరూ సహకరించవలసినదిగా కోరారు.

## లేగ దూడలప్రదర్శన కార్యక్రమం



**వి మాడుగుల, మార్చి 17, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం ఎల్ పొన్నవోలు పంచాయతీ దిబ్బారు గ్రామంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఏ ఈవో సజ్జ శ్రీనివాసరావు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చిట్టినాయుడు కింతలి పశు వైద్యశాల అధికారి శివకుమార్ క్లస్టర్ ఇంచార్జ్ వడ్డీ రాజ్ కుమార్ ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఏ ఈవో సజ్జ శ్రీనివాసరావు మాట్లాడుతూ లేగ దోడలు పుట్టిన దగ్గర నుండి ఎదకొచ్చేవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం ఆయన మాట్లాడారు అదే విధంగా లేగ దూడలు అందంగా శుభ్రంగా ఆరోగ్యంగా ఉన్న దోడలకు ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ లు అందజేశారు ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు మట్ట శివ గజాల శ్రీను వి చంద్రరావు వి మణికంఠ కన్నం నాయుడు మోదీ నాయుడు వెటర్నరీ అసిస్టెంట్ వి నాని బాబు గోపాలమిత్ర బి కన్నయ్య దొర గ్రామ పెద్దలు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు యన్నంశెట్టి సత్య రావు గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గండి పడాల రమేష్ కన్వీనర్ కె శ్రీనివాసరావు పాల సంఘ అధ్యక్షులు ఆర్ సోమరాజు ఈ కార్యక్రమంలో పంచాయతీ నలుమూలల నుండి రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టాస్కోర్స్ దాడుల్లో 9 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

- రూ. 45,200 స్వాధీనం



**మద్దిలపాలెం, మార్చి 17, మేజర్‌న్యూస్:** గరంలో జూద కార్యకలాపాలపై టాస్కోర్స్ గట్టి నిఘా పెట్టింది. గుట్టు గా పేకాట స్థావరాలపై ప్రక్క సమాచారం తో దాడులు చేస్తుంది. తాజాగా మంగళవారం ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణా కాలేజ్ రోడ్డులో పేకాట ఆడుతూన్నారనే సమాచారం రావడంతో టాస్కోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులు చేపట్టారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 45,200 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎంవీపీ పోలీసులకు అప్పగించారు. దీని పై కేసు నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. నగరంలో జూదం వంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించేది లేదని సీఐ భాస్కర్ హెచ్చరించారు.